ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
1-4-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 61 పేజీలు: 12 వెల: 6.50

అన్ని వర్గాల్లో ప్రధాని మోడీకి పెరుగుతున్న ఆదరణ
ఒక పార్టీ, ఒకే వ్యక్తి ప్రభుత్వం దేశానికి ప్రమాదం

9లో

# కొత్త ఓటర్లకు త్వరలో 'కార్డు'లు



ఆదివారం న్యూఢిల్లీలోని అద్వానీ నివాసానికి వెళ్లి భారతరత్న పురస్కారం అందిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో ప్రధాని మోడీ ఉన్నారు

## బిజెపి దిగ్గజం అద్వానీకి భారతరత్న ప్రదానం

### స్వయంగా అద్వానీ నివాసానికివెళ్లి అందించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, మార్చి 31:** భారత మాజీ ఉపప్రధాని బిజెపి సీనియర్‌నాయకుడు లాల్‌కృష్ణ అద్వానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారత రత్నను ప్రధానంచేసారు. అద్వానీ అనారోగ్యం కారణంగా రాష్ట్రపతి స్వయంగా ఢిల్లీలోని ఆయన నివాసానికి వెళ్లి పురస్కారాన్ని అందచేసారు. రాష్ట్రపతితోపాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్, ప్రధాని >>2

### ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కలిగించాలి
### ఇప్పటిదాకా రూ.164 కోట్లు స్వాధీనం
### కొత్తప్రాజెక్టులు, శంకుస్థాపనలపై నిషేధం
### కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సిఇఒ ముఖేష్ కుమార్ మీనా




**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు క్షేత్రస్థాయి నుంచి అవగాహన కల్పించాలని ఏపీ ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో 18నుండిన ప్రతి యువతీ,యువకుడు ఓట రుగా నమోదు చేయించుకోవాలన్నారు.ఆ దిశలో వారిని జాగృతం చేయాలని ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం నిర్దేశించిన ఓటు అనేది ప్రతి ఒక్కపౌరుని కనీస హక్కు అన్నారు.ఈ హక్కును ప్రలో భాలకు, ఇతరంశాలకు ప్రభావితం కాకుండా మంచి ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పాటు దిశలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఓటు హక్కు నిరంతర ప్రక్రియ ఉంటుందన్నారు.నూతన ఓటర్లుకు త్వర లోనే గుర్తింపు కార్డులు అందుబాటులోకి వస్తాయని తెలి పారు. ఓటరు గుర్తింపు కార్డులేకుంటే 12 రకాల గుర్తింపు కార్డులో ఏదొకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చుని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తామ న్నారు.ఎన్నికల్లో 4లక్షలమంది ఉద్యోగులను వినియోగిస్తామన్నారు. ఈ సారి ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ వేసేందుకు అవకాశం ఉందన్నారు.క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థులు పత్రికలు,టీవీల్లో ప్రకటనలు ఇవ్వాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచుతామన్నారు.ఈవీఎంలు, వీవీప్యాట్‌లు ఇప్ప టికే పరీక్షించినట్లు తెలిపారు.ఇప్పటి వరకు రూ.164కోట్లు విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు.దేశవ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరుగనుండగా ఏపీలో 4వ దశలో ఏపీలో ఒకే రోజున అసెంబ్లీకి,లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయని వివ రించారు.ఏపీలో ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుందని తెలి పారు.ఈ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 18న జారీ అవుతుంది.అదే రోజున నామినేషన్లు ఏప్రిల్18న ప్రారంభమ వుతాయి, వీటికి స్వీకరణకు తుది గడువు ఏప్రిల్25తో ముగు స్తుంది.నామినేషన్లు పరిశీలన ఏప్రిల్26న జరుగుతాయి, నామి నేషన్లు ఉపసంహరణ కార్యక్రమం ఏప్రిల్29న జరుగుతుంది, ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుంది, ఓట్లు లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.ఏపీలో ఎన్నికల విధుల్లో గ్రామవాలంటీర్లు పాల్గొన డం,పోలింగ్ బూత్‌లో రాజకీయ పార్టీల ఇన్‌చార్జీలుగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 4,09,37,352 మంది ఓటర్లు ఉన్నారు.వారి పురుషులు 2,00,84,276 మంది,2,08, 49,730 మంది మహిళలు,థర్డ్ జెండరు 3,346 మంది ఓటర్లు ఉన్నారు.ఎన్ఆర్ఐ ఓటర్లు 7,763 మంది, సర్వీస్‌ఓటర్లు 67,393 మంది ఉన్నారు.ఓటర్లలో 18 నుంచి 19 మధ్య >>2

# వెలిగొండతో సాగునీరందిస్తా

### ప్రతి ఎకరాకు నీరిచ్చి కరవును పారద్రోలుతా..
### పశ్చిమ ప్రాంతం ప్రజల కన్నీళ్లు తుడుస్తా
### 'ప్రజాగళం' కార్యక్రమంలో మాజీ సిఎం చంద్రబాబు



ఆదివారం మార్కాపురంలో జరిగిన 'ప్రజాగళం' సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, హాజరైన అశేషజనవాహిని

**ఒంగోలు - ప్రభాతవార్త ప్రతినిధి:** టీడీపి అధికారంలోకి రాగేనే వెలి గొండ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టిసారించి ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయడమే ధ్యేయమని టీడీపి అధినేత నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ప్రజాగళం యాత్రలో భాగంగా మార్కాపురం పట్టణంలోని గడియారస్థంభం సెంటర్‌లో ప్రజలును ఉద్దేశించి మాట్లాడారు. వెలుగొండ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసింది తానేనని తమ ప్రభుత్వ హయాంలో ఎక్కువ శాతం పనులు పూర్తిచేయడం జరిగిందని ఆ తరువాత వచ్చిన వైయస్సార్ ప్రభుత్వం రెండేళ్లలో పూర్తిచేస్తానని మాట తప్పి మోసం చేశారన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టలు పడకేశాయని తమ హయంలో పోలవరం ప్రాజెక్ట్ 70శాతం పూర్తి చేసిందని వైకా పా ప్రభుత్వంలో కనీసం మిగిలిన 30శాతం పనులు కూడా పనిచే యని దుస్థితి ఉందన్నారు. తాను అధికారంలోకి రాగేనే వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి సస్యశ్యా మలం చేయడంతో పాటు అన్ని రంగాలలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసి పశ్చి మప్రాంత ప్రజల కష్టాలు కన్నీళ్లు తుడుస్తామన్నారు. నిర్వాసితుల సమస్యలు అన్నీ పరిష్కరించి న్యాయం చేయడం జరుగుతుం దన్నారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఒప్రణాళిక రూపొందించానని తన ఆలోచ నతో సంపద సృష్టించి ప్రజలకు ఎక్కువ ఆదాయం లభించేలా కృషి చేస్తానన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం టీడీపి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని విదేశీవిద్య,రంజాన్ తోఫా,మైనార్టీ కార్పోరేషన్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. నా ప్రయా ణం స్వర్ణయుగమని సురక్షితంగా ప్రజలను గమ్యం చేర్చడమే తమ ధ్యేయమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని 35శాతం తలసరి ఆదాయం తెలంగాణ ధీటు గా తలసరి ఆదాయం తీసుకురావడం నా ఆకాంక్షఅన్నారు. రూ.13 లక్షలకోట్లు అప్పుచేశారని మద్యం,నిత్యావసరాలు ధరలను,పెట్రో లు విపరీతంగా పెంచేసి మధ్యతరగతి ప్రజలను నడ్డి విరిచేశా రాన్నరు. మద్యం వ్యాపారం ద్వారా రూ.20 వేల కోట్లు జగన్మో హన్‌రెడ్డి దోచుకున్నారన్నారు. తాను అధికారంలోకి రాగానే ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగం ఇస్తానని చెప్పిన జగన్మో హన్‌రెడ్డి యువతకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.బాబాయ్‌ను చంపేసి సొంత చెల్లెలుకు అన్యాయం చేసిన ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి దుర్మార్గుడిని సాగనం పాలన్నారు. ప్రత్యేక హోదా కేంద్రప్ర భుత్వం మెడలు వంచి తీసుకువస్తానని ప్రగల్బాలు పలికిన జగన్మో హన్‌రెడ్డి మెడలను కేంద్రప్రభుత్వం వంచిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. సుబాబుల్ రైతులను >>2



ఆదివారం కుమారపురంలో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న పవన్

# నమ్మి గెలిపించండి.. నేను మీవెంటే ఉంటా

### మూడుపార్టీల కూటమి సమష్టి కృషితో విజయం తప్పక సాధిస్తాం
### నా విజయం వర్మ చేతుల్లోనే: పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 31, ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం వారాహి యాత్ర సభ చేబ్రోలులో నిర్వహించిన అనంతరం పుణ్యక్షేత్రం విరాజిల్లు తున్న ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయను, దత్తాత్రేయ అవతారం శ్రీపాద శ్రీ వల్లభుని దేవాలయాన్ని దర్శించుకున్న అనంతరం బిజెపి, జనసేన, టిడిపి కార్యకర్తలతో కుమారపురంలో పవన్ బస చేసిన హోటల్‌లో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కాకినాడ ఎంపి అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీని వాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్ఎన్ వర్మ, బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ బి.కృష్ణంరాజులు అతిథులుగా విచ్చేశారు. ఈ సమావే శానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన పవన్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర భవిష్యత్, ప్రజా సంక్షేమం >>2



ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న రాహుల్, ఖర్గే, పవార్ తదితరులు


# నియంతపాలనను తరిమికొట్టండి

### ఇండియా కూటమి సభలో విపక్ష నేతల పిలుపు
### 400 సీట్లు నినాదం మ్యాచ్ ఫిక్సింగ్ మాత్రమే: రాహుల్
### బిజెపికి ఓటు వేస్తే ప్రాణంమీదకు తెచ్చుకున్నట్టే: ఖర్గే
### హాజరైన సోనియా, ప్రియాంక, మమత, పవార్, అఖిలేష్, ఏచూరి తదితరులు

**న్యూఢిల్లీ,మార్చి 31:** రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ పర్యవేక్షణలో బిజెపి దేశంలో నియంతృత్వ పాలన సాగిస్తోందని,ప్రతిపక్షాలను మట్టుబెట్టే కుట్రలుచేస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి ఖార్జున్‌ఖరే తీవ్ర వ్యాఖ్యలుచేసారు. దేశరాజధానిలోనిరామ్‌లీలా మైదానంలో జరిగిన ఇండియా కూటమి బహిరంగసభలో ఖర్గే మాట్లాడుతూ బిజెపి నియంతపాలన కొనసాగిస్తోందని విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ విషసర్పాల్లాంటివని, ఆ విషాన్ని చూస్తే చచ్చిపోతారని హెచ్చరించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల పాలనగురించి తెలిసికూడా మరోసారి ఓటువేయవద్దనే ఉద్దేశ్యంతో ఆయన ప్రసం గించారు. ప్రజాస్వామ్యం కోరుకునేవారు చేతులెత్తండి అన గానే ప్రజలంతా చేతులెత్తారు. ఆ వెంటనే నియంతృత్వాన్ని కోరుకునేవారు తక్షణమే దేశం విడిచి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపికి ఓటువేస్తేప్రాణం మీదికి తెచ్చుకున్నట్లేనని ఆయన పరోక్ష హెచ్చరికచేసారు. సభలో ప్రియాం కగాంధీ వాద్రా మాట్లాడుతూ విపక్ష నేతలను లక్ష్యంగాచేసుకుని కేంద్ర ప్రభుత్వం ఈడీ, సిబిఐ, ఐటి దాడులుచేపడుతోందని ఆరోపించారు.ఇండియా విపక్ష కూటమి ప్రధానంగా >>2

# బర్త్ సర్టిఫికెట్ ఇక తప్పనిసరి

### ప్రభుత్వ పథకాల నుంచి నియామకాల దాకా జనన ధృవీకరణ పత్రం అత్యవసరం
### యుద్ధప్రాతిపదికన మంచినీటి పథకాలు పూర్తి: సిఎస్ జవహర్‌రెడ్డి



**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పథకాల నుంచి నియామకాల వరకు ఇకపై బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరిచేసారు.ఇది మ్యాండెట్‌గా కేంద్రం మార్చింది.ఈ విషయంపై క్షత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశించింది.ప్రభుత్వ పథకాలు,విద్యాసంస్థల్లో చేరిక,ప్రభుత్వ నియా మకాలకు బర్త్ సర్టిఫికేట్‌ను కేంద్రం కోరినట్లు ఏపీ సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు.ఆ మేరకు ఆయన మీడియాకు సమాచారం అం దించారు.ఏపీలో ఆస్పత్రులు, మున్సిపల్ కార్పోరే షన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, పంచాయతీల్లో కలిపి మొత్తం 14,752 జనన, మరణ నమోదు యూనిట్లు రాష్ట్రంలో ఉన్నట్లు తెలిపారు.కొత్త చట్టం ప్రకారం జనన,మరణ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఏడు రోజుల్లో పూర్తి చేసి సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్ర రిజిస్ట్రార్ జనరల్, రాష్ట్ర చీఫ్ రిజిస్ట్రార్లు,జాతీయ,రాష్ట్రాల స్థాయిలో జనన, మరణాల డేటాను నిర్వహి స్తారు. దీంతో పాటు జనభా రిజిస్టర్,ఎల్క్టోరల్ రోల్స్,ఆధార్ నంబర్లు,రేషన్ కార్డు,పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్,ఆస్తుల రిజిస్ట్రేషన్ డేటా బేస్‌లు కుడా ఉంటాయని సీఎస్ వివరించారు. ప్రభు త్వ ఆస్పత్రుల్లో జరిగే జననాలను సంబంధించిన సమాచారాన్ని,ఎప్పటికప్పుడు హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫరేషన్ వ్యవస్థకు ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలోని అన్ని అం శాలకు అంటే కీలకంగా ప్రభుత్వ పథకాల నుంచి నియామకాల వరకు జనన ధృవీకరణ పత్రం అవసరమవుతుంది.ఈ నూతన నిబంధనల వలన ఆస్పత్రుల్లో జననాలు జరిగిన వెంటనే సంబంధిత సమాచారిన్న స్థానిక సంస్థలకు పంపించాల్సి ఉంటుంది.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు రాష్ట్రంలోని అన్ని స్థాయిల స్థానిక సంస్థలకు, గ్రామ సచివాలయాలకు పంపించారు.ఇక మంచినీటి వినియోగం గురించి మరో సారి జాగ్రత్తలు,నీటి ఎద్దడి గురించి తీసుకున్న చర్యలను గురించి మరో పర్యాయం పలు అం శాలు పునరుద్ఘాటించారు.మంచి నీటినిర్మాణ పూర్తి కావచ్చిన మంచినీటి పథకాలన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.సమ్మర్ స్టోరేజీ ట్యాం కులను పూర్తిగా నీటితో నింపాలని ఆదేశిం చారు.మంచినీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. .క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థానిక సంస్థలు మంచినీటి విష యంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు,శివారు ప్రాంతాల్లో మంచినీటి సరఫరా దృష్టిపెట్టి మరి చేయాలన్నారు.ఇందుకోసం ప్రత్యేకంగా ఒక నిర్దేశిత కార్యచరణ క్రమం తప్పకుండా జరగా లన్నారు. పంచాయితీల పరిధిలో బోర్లుకు మరమ్మతులు చేయాలన్నారు.అవసరమైన చోట కొత్తబోర్లు ఏర్పాటు చేయాలన్నారు.రక్షిత మంచి నీటి పథకాల ట్యాంకులు అవసరతలకు అనుగు ణంగా నీటిని కలిగి ఉండాలన్నారు. సంప్‌వెల్స్‌ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి >>2

# పేలిన ఆటో టైర్ ముగ్గురు దుర్మరణం

**ఆలూరు,మార్చి 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అత్తిబెళగల్ గ్రామ సమీపంలో శనివారం ఆటో టైరు పేలి బోల్తాపడిన ప్రమాదంలో 30మంది గాయాలపాలు కాగా అందులో ముగ్గురు పరిస్థితి విష మంగా ఉండడంతో ఇద్దరిని కర్నూలు ఆసు పత్రికి తరలించారు. ఆదివారం తెల్లవారు జామున హులేబీడు గ్రామానికి చెందిన దస్త గిరమ్మ(55), షేఖున్‌బీ(30)లు చికిత్స పొం దుతూ మృతిచెందారు. అలాగే మస్తా నమ్మ(65) కూడా ఆలూరు ప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందింది. వీరంతా వ్యవసాయ కూలీలు ప్రమాదంలో ముగ్గురు మృతిచెం దడంతో గ్రామంలో విషాదచాయలు అలు ముకున్నాయి. మృతిచెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన, సిపి ఎం, సిపిఐ నాయకులు తెర్నేకల్ వెం కప్ప,నారాయణస్వామి,భూపేష్,రామాంజ నేయులు కోరారు.

# వైఎస్సార్సీ పార్టీది రాక్షస పాలన

### ప్రజలంతా బాధితులే: దగ్గుబాటి పురందేశ్వరి



**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ రాక్షసపాలనలో ప్రజలంతా బాధితులేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. ఎన్నికల ముంగిట నా బీసీ అంటూ సీఎం జగన్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.నా బీసీ అనేఏది జగన్ పెదాలపై తప్ప గుండెల్లో లేదని దుయ్యబట్టారు. విజయ వాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలోను,అనంతరం మీడియాతో ఆమె కీలకంగా మాట్లాడుతూ బీసీలపై కనీస సానుభూతి లేని దిశలో జగన్ ప్రభుత్వం అందన్నారు. ఈ ముఖ్యమంత్రి >>2

# కొత్త ఓటర్లకు త్వరలో 'కార్డు'లు

>> వయస్సు ఓటర్లు 9,01,863 మంది,పిడబ్ల్యుడి ఓటర్లు 5,17,1140మంది .85 ఏళ్ళు దాటిన వారు 2,12,237 మంది ఉన్నారు.మొత్తం పోలింగ్ స్టేషన్లలో పట్టణ ప్రాంతాల్లో 12,045,గ్రామీణ ప్రాంతాల్లో 34,120 ఉన్నాయి.అక్కలితో 219 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసారు.పోలింగ్ స్టేషనుకు సగటున 887 మంది ఓటర్లుకు ఓటు వేసే అవకాశం కల్పించారు.ఎన్నికల సందర్భంగా భారీ పోలీసు భద్రతను ఏర్పాటు చేస్తారు.సైబరు సెక్యూరిటీ,ఐటీ,స్పీడ్, శాంతి భద్రతలు, సెక్యూరిటీ, కమ్యూనికేషన్ ప్లాన్, కంప్లెయింట్ రిడ్రసల్,ఓటరు హెల్ప్‌లైన్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా రాజకీయ పార్టీకి లేదా అభ్యర్థికి అనుకూల రీతిలో ఎన్నికల ప్రచారం చేసినా, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు.రాజకీయ పార్టీల నుంచి ప్రయోజనం, బహుమతి పొందటం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనన్నారు.అటువంటి ఉద్యోగులపై ఐపీసీ సెక్షన్ 171,123,129 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 134,134ఏ సెక్షన్ల కింద చట్టపరమైన చర్యలతో పాటు సర్వీసు నియమావళిని అనుసరించి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొత్త పథకాలు ప్రకటించడానికి వీల్లేదన్నారు.బడ్జెట్ ప్రొవిజన్ ఉన్నప్పటికీ కొత్త ప్రాజెక్టులు, పథకాలు,రాయితీలు,గ్రాంట్లు మంజూరు,వాగ్దానాలు, శంకుస్థాపనలు పూర్తిగా నిషేధమన్నారు,పూర్తయిన పనులకు సంబంధించి నిధుల విడుదలకు ఎటువంటి అడ్డంకి లేదు.వివిధ రకాల ఫించన్లు పంపిణీకి అభ్యంతరం లేదు,వర్క్ ఆర్డరు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రారంభం కాని పనులపై ఇప్పుడు చేపట్టకూడదన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రాకముందు ఏదైనా పనులకు టెండర్లు పిలిచి ఉంటే ఆ ప్రక్రియ కొనసాగించవచ్చు.వాటిని ఖరారు చేయటానికి వీల్లేదన్నారు.ప్రభుత్వ ఆస్తులు,బహిరంగ ప్రదేశాలపై ఉన్న గోడరాతలు,పోస్టర్లు,కటౌట్లు,హోర్డింగ్‌లు, బ్యానర్లు,జెండాలు తొలగించాలన్నారు. ప్రభుత్వ వెబ్‌సైట్లలో ప్రజాప్రతినిధుల ఫోటోలు, ఆడియో, వీడియోలు వంటివి వెంటనే తీసివేయాలన్నారు.ప్రైవేటు భవనాల గోడలపై ఉన్న రాతలను సైతం చెరిపేయాలన్నారు. ప్రభుత్వ,వాణిజ్య స్థలాల్లో రాజకీయ ప్రకటనలు,హోర్డింగ్‌లు,పోస్టర్లు,బ్యానర్లను అనుమతించ వద్దన్నారు.సీ- విజిల్ ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఓటర్లు పెద్ద ఎత్తున వినియోగించుకునేలా ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీలపై ఒత్తిడి పెంచాలన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో నేరుగా ఈసీ నిఘా పెట్టిందన్నారు.ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగింపుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్-7లను,వివరాలను సరిదిద్దడం సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్-8లను చట్టబద్దమైన విధానంలో పరిష్కరించే విధంగా చర్యలకు ఆదేశించారు.నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని చివరి నిమిషంలో హడావిడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దని క్రమ పద్దతిలో వ్యక్తిగతంగా దాఖలు చేసిన ఫార్మ్-7లను క్షణంగా పరిశీలించిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి ప్రతి రోజు తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని ఈ నివేదికలు పంపే విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల నిర్వాహణకు ఎవ్వరు ఆటంకం కలిగించినా సహించమన్నారు.ఆయా రాజకీయపార్టీలు ఇచ్చే ప్రతి ఫిర్యాదు విచారిస్తామన్నారు. ఓటర్లు చైతన్యపరిచి వారి హక్కును వినియోగించాల్సిన బాధ్యతను వివరించేందుకు తగిన కార్యక్రమాలు,అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు.పెద్ద సంఖ్యలో అందిన ఫిర్యాదులను పరిశీలించిన తరువాతే కేంద్ర ఎన్నికల సంఘం డిఎస్సీ,టెట్‌లపై ఎన్నికల కోడ్ తరువాతనే నిర్వహించాలని ఆదేశించిందన్నారు.

## వైఎస్సార్సీ పార్టీది రాక్షస పాలన

>>కొనసాగడంబ అవసరమా?అని ప్రశ్నించారు.రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపైనా రూ.రెండు లక్షల రుణభారం ఉందన్నారు.ఇవన్ని చాలవన్నట్లుగా సచివాలయం,రాష్ట్రంలో గనులు కుడా తనఖా పెడుతున్నారని విమర్శించారు.పైగా ప్రభుత్వ ఆస్తుల తనఖా పెట్టకూడదని రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా? అని ఎదురు ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు.మద్యం నియంత్రణ అని చెప్పి ఏరులై పారించారన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.బీసీల కోసం ప్రధాని మోడీ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు.కేంద్ర పథకాలనే సీఎం జగన్ తన పథకాలుగా ప్రచారం చేసుకున్నారన్నారు.రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగిందన్నారు.దొంగ ఓట్ల ద్వారా గెలవాలనే కుయుక్తిలో సీఎం జగన్ ఉన్నాడన్నారు. ప్రజలు ఇప్పటికే జగన్‌ను ఇంటికి సాగనంపాలని నిర్ణయించుకున్నారన్నారు.బిజెపిలో అసంతృప్తులు లేవన్నారు.అన్ని సర్దుకుంటాయన్నారు. సోము వీర్రాజుగారికి ఏటువంటి ప్రాధాన్యత ఇవ్వలన్నది అధిష్టానం పరిధిలోని అంశం అన్నారు.

# నియంతపాలనను తరిమికొట్టండి

>> ఐదు డిమాండ్లు తెస్తోందని ప్రియాంక అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఈసీ అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ఈడీ, సిబిఐ, ఐటి అధికారులు విపక్షనేతలపై బలవంతంగా చేపట్టిన చర్యలను ఈసీ నిలువరించాలని డిమాండ్‌చేసారు. హేమంత్‌సోరెన్, అరవింద్‌కేజ్రీవాల్‌లను తక్షణమే విడుదలచేయాలని విపక్షాలను ఆర్థికంగా నిర్వీర్యం చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్‌చేసారు. ఇక ఎన్నికల బాండ్ల ద్వారా బిజెపి సేకరించిన నిధులపై విచారణకు ప్రత్యేక దర్యాప్తుబృందం ఏర్పాటుచేయాలని ప్రియాంక డిమాండ్‌చేసారు. జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్‌సోరెన్ సతీమణి కల్పనాసోరెన్‌మాట్లాడుతూ దేశంలో నియంతృత్వాన్ని అంతంచేయాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జైలులో ఉన్న జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్‌సోరెన్ భార్య కల్పనాసోరెన్ పిలుపునిచ్చారు. మోడీప్రభుత్వం ఢిల్లీ సీఎం, జార్ఖండ్ సీఎంలతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన విపక్ష నేతలను జైళ్లకు పంపిస్తూ భయాందోళనలకు గురిచేస్తోందని, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తనచర్యలతోప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాస్తూ రాజ్యాంగ వ్యవస్థలపై దాడికి తెగబడుతోందని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికలముందు బిజెపిచేస్తున్న 400 లోక్‌సభ సీట్లగెలుపు నినాదం కేవలం మోడీ మ్యాచ్‌ఫిక్సింగ్ మాత్రమేనని రాహుల్ గాంధీ ఎద్దేవాచేసారు. ఈవీఎంలు, మ్యాచ్‌ఫిక్సింగ్, సోషల్ మీడియాపై ఒత్తిడిపెంచడం వంటివిచేయకుండా ఉంటే బిజెపి కనీసం 400 సీట్లు గెలవలేదని అన్నారు. వాటిజోలికి వెళ్లకుండా పోటీచేస్తే బిజెపి కనీసం 180 సీట్లుకూడా గెలవలేదని పేర్కొన్నారు. బిజెపి చేస్తున్న అబ్‌కీబార్ చార్‌సోపార్ అన్న నినాదంపై రాహుల్ తీవ్ర విమర్శలుచేసారు. ఐపిఎల్ మ్యాచ్‌ల్లో అంపైర్లపై ఒత్తిడిపెంచి ప్లేయర్లను కొనుగోలరచేసి కెప్టెన్లు మ్యాచ్ గెలవడాన్ని క్రికెట్‌లో మ్యాచ్‌ఫిక్సింగ్ అంటారని, రాజకీయాల్లోకూడా అలాగే లోక్‌సభ ఎన్నికల్లో ముందు మ్యాచ్‌ఫిక్సింగ్ జరుగుతుందని, అంపైర్లు ప్రధాని మోడీని ఎంచుకుంటారని, ఇద్దరు ప్లేయర్లను మా టీంనుంచి అరెస్ట్ చేస్తారని, పేదల నుంచి రాజ్యాంగాన్ని లాక్కోవడానికి ప్రధానిమోడీ కొంతమంది ధన వంతులు కుట్రతో మ్యాచ్‌ఫిక్సింగ్‌చేస్తున్నారని రాహుల్‌గాంధీ సెటైర్లు వేసారు. రాజ్యాంగం అనేదిప్రజల గొంతుకని ఏదోరోజు ఆరాజ్యాంగం కనుమరుగుచేస్తారని, అప్పుడు దేశం కూడా నాశనం అవుతుందని రాహుల్ ధ్వజమెత్తారు.

# వెలిగొండతో సాగునీరందిస్తా

>> ఆదుకునేందుకు టీడీపీ హయాంలో ఎంతో కృషి చేశానన్నారు. సంక్షేమానికి పెద్ద పీట వేసింది టీడీపీ అని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మద్యపాన నిషేధం,కిలో 2 రూపాయల పథకం ధోవతి వస్త్రాలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు. రానున్న ఎన్నికలలో మీరంతా టీడీపీ అధికారంలోకి తీసుకోరావాలని మీ ఉత్సాహాన్ని చూస్తే వైకాపాను చిత్తు చిత్తు చేసి ఎన్‌డిఏను గెలిపించడాని సిద్దంగా ఉందని అర్దమవుతుందన్నారు. మార్కాపురంలో టీడీపి ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తుందని ఎర్రచందనం స్మగ్లర్‌కు ఓటు వేయకుండా ప్రజాసేవకు అంకితమైన మాగుంట శ్రీనివాసులరెడ్డిని ఎంపీగా ,ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్ది కందుల నారాయణరెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. 6 గ్యారెంటీల దా ్వరా మీ అందరికి మంచి చేయడమే ప్రభుత ్వ ఆలోచన అన్నారు.

పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలుగా మాగుంట కుటుంబం ప్రజాహిత కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. జిల్లా ప్రజలతో పెనవేసుకున్న అనుబంధమే విజయతీరాలకు చేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించడంతో పాటు అన్నీ రంగాలలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలకు కృషి చేస్తామన్నారు.

మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఉద్వేగభరితంగా మాట్లాడుతూ ఇవే తమకు చివరి ఎన్నికలని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని మీరు ఏ మాత్రం పొరపాటు చేసినా నా శవం చూడాల్సి వస్తుందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలన్నా మార్కాపురం జిల్లా చేయాలన్నా తనను ,మాగుంట శ్రీనివాసులరెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలన్నారు. రాబోయే టీడీపి ప్రభుత్వంలో తాము పనిచేసేలా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు నూకసాని బాలాజీ ,ఒంగోలు టీడీపి అభ్యర్థి దామచర్ల జనార్దన్ ,మార్కాపురం బిజెపి ఇంచార్జి పివి.కృష్ణారావు,మాజీ జడ్పీటీసీ కందుల రామిరెడ్డి,తదితర నాయకులు ,కారకర్తలు పాల్గొన్నారు.



ఆదివారం ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో సోనియా గాంధీకి అభివాదనం చేస్తున్న అఖిలేష్ యాదవ్

## దేశంలో కరోనా తాజా కేసులు-103, మరొకరి మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 103 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,34,360కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,45,00,047మంది కోలుకోగా 761మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,552కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

# నమ్మి గెలిపించండి.. నేను మీవెంటే ఉంటా

>> కోసం కూటమిగా అందరం కలిసి ముందుకు నడవాలన్నారు.వైసిపి దుష్ట రాజకీయ పాలనలో రా ష్ట్ర ప్రజలు ఎంతో సతమతమయ్యి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల కష్టాలను నేరుగా చూసిన తనని ఎన్నో సందర్భాలు, సంఘటనలు కలిచి వేశాయన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అరెస్టును ఇతర పార్టీల నాయకుల వలే ఆయన తొందరగా విడుదల కావాలని కోరుకోవచ్చునని, కానీ తనది అటువంటి మనస్తత్వం కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలను ఎంతో క్షోభ పడ్డ పరిస్థితి తనను ఆలోచింప చేసిందన్నారు. ఎలాంటి మచ్చలేని నాయకుడిని జైలులో పెట్టడం దారుణమన్నారు. చంద్రబాబును పరామర్శించి బయటకి వస్తున్న నేపథ్యంలో అప్పటికప్పుడు రాష్ట్ర భవిష్యత్ కోసం ఎలాంటి స్వార్థం లేకుండా ఏమీ ఆశించకుండా చంద్రబాబు నాయుడు అనుమతిని తీసుకోకుండానే పొత్తు అవసరమనిపించి ప్రకటించానని పవన్ తెలిపారు. చంద్రబాబు ఆలోచనలు చాలా వరకు తనకు నచ్చుతాయని, రాష్ట్ర భవిష్యత్ కోసం మంచి నిర్ణయాలు చంద్రబాబు తీసుకుంటారన్నారు. అనంతరం కాకినాడ జనసేన ఎంపి అభ్యర్థి ఉదయ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ కేవలం రూ.10 లక్షల పెట్టుబడితో టీ పాయింట్‌ను ప్రారంభించి దేశ వ్యాప్తంగా 4వేల బ్రాంచ్‌లను నెలకొల్పి 2500 మంది యువతకు ఉపాధి కల్పించిన యువ నాయకుడు ఉదయ్ అన్నారు. స్వశక్తితో నిలబడే ఉదయ్ లాంటి నాయకుడు కాకినాడ పార్లమెంట్‌కు అవసరం అని ఆయన విజయానికి కూటమి కష్టపడి పని చేయాలన్నారు. రాష్ట్రంలో మంచి పేరున్న వ్యక్తి, ఏదైనా చేయగల సమర్థవంత నాయకుడు ఎస్‌విఎస్‌ఎం వర్మ పొత్తు ధర్మానికి కట్టుబడి సీటును త్యాగం చేసి తనకు అవకాశం కల్పించారన్నారు. అవసరం అనుకుంటే స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి త్రిముఖ పోటీ ఇచ్చే సత్తా ఉన్న నాయకుడు వర్మ అన్నారు. అదేవిధంగా పిఠాపురం నియోజకవర్గంలో నేటికి పూర్తి కాని సమస్యలు ఎన్నో ఉన్నాయని వాటన్నింటిని గెలిచిన తర్వాత ఒక్కోటిగా పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో తన గెలుపుకు వర్మ సహకారం ఎంతైనా ఉందని తనని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని వర్మను కోరుతున్నారన్నారు. బిజెపి, జనసేన టిడిపి సమన్వయంతో నియోజకవర్గంలో సమస్యలపై పోరాడుతూ ప్రజలను మంచి చేసే దిశగా ముందుకు నడవాలన్నారు. రానున్న రోజుల్లో టిడిపిదే జయం..జయం.. బిజెపిదే జయం..జయం.. జనసేనదే జయం.. జయం.. ప్రజలదే దిగ్విజయంఅని పవన్ తన ప్రసంగాన్ని ముగించారు. అప్పటికే స్వల్పంగా అనారోగ్యానికి గురైన పవన్‌రోడ్డు మార్గంలో గొల్లప్రోలుహెలిఫ్యాడ్ వద్దకు వెళ్లి అక్కడి నుంచి హెలికాప్టర్లో రాజమ హేంద్ర వరం చేరుకుని అక్కడినుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో చేరుకుంటారని సన్నిహిత వర్గాలు తెలిపాయి.పవన్ ఆరోగ్యంకోలుకున్న అనంతరం పర్యటనకొనసాగిస్తారని జనసేననాయకులు తెలిపారు.

# అద్వానీకి భారతరత్న ప్రదానం

>> నరేంద్రమోడీ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తదితరులు అద్వాని నివాసానికి వెళ్లినవారిలో ఉన్నారు. మాజీ ప్రధానులు పివి నరసింహారావు,చరణ్‌సఆఇంగ్ సహా మరో ఇద్దరికి కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్మురభారత రత్న పురస్కారాలు అందచేసారు. శనివారం రాష్ట్రపతి భవన్‌లోజరిగిన ఈకార్యక్రమంలో ఈ అవార్డులప్రధానం జరిగింది. తెలంగాణముద్దుబిడ్డ మాజీ ప్రధాని పివి తరపున ఆయన కుమారుడు పివి ప్రభాకరరావు భారతరత్న పురస్కారం అందుకున్నారు. చరణ్‌సింగ్ తరపున ఆయన మనవడు జయంత్‌చౌదరి, కర్పూరీఠాకూర్ తరపున ఆయన కుమారుడు శ్రీరామ్‌నాథ్‌ఠాకూర్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ తరపున ఆయన కుమార్తె నిత్యారావు భారతరత్న పురస్కారాలు స్వీకరించారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ ప్రధాని మోడీ ఇతరప్రముఖులు అవార్డుగ్రహీతల కుటుంబసభ్యులు పురస్కారాల ప్రధానోత్సవంలో పాల్గొన్నారు. 14 ఏళ్లకే ఆర్‌ఎస్‌ఎస్‌లోకి ప్రవేశించిన అద్వాని 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీలో జన్మించారు. అక్కడే సెయింట్‌పాట్రిక్స్ హైస్కూలులో పాఠశాల విద్య చదివారు. 1941లో తన 14 ఏళ్ల వయసులో ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరారు. 1947లో ఆర్‌ఎస్‌ఎస్ కరాచీ విభాగం కార్యదర్శిగా పనిచేసారు.పాక్‌లోని హైదరాబాద్‌లో ఉన్న డీజీ నేషనల్ కాలేజిలో న్యాయవిద్య పూర్తిచేసారు. దేశ విభజన తర్వాత ముంబయిలో స్థిరపడ్డారు. తొలుత రాజస్థాన్ సంఘ్‌ప్రచారక్‌గా పనిచేసారు. 1957లో ఢిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలుచేపట్టారు. 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో ఆ కౌన్సిల్ ఛైర్మన్‌గా గెలిచారు. 1970-72లో భారతీయ జనసంఘ్ ఢిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు.ఆర్గనైజర్‌పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేసారు. అయోధ్య రథయాత్రతోపాటు పలు యాత్రలుచేసి తనదైన ముద్రవేసారు. అద్వాని 1970లో ఢిల్లీనుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్‌నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977-80లో జనతాపార్టీప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆపార్టీ ప్రభుత్వంలో 1977-709 మధ్య కేంద్రసమాచార ప్రసారశాఖల మంత్రిగాపనిచేసారు. 1980లో జనతాపార్టీ ఓటమి పాలయిన అనం తరం రాజ్యసభలో కొంతకాలంపాటు ప్రతిపక్షనేతగా కూడా ఉన్నారు. 1980 ఏప్రిల్ ఆరున వాజ్‌పేయితో కలిసి భారతీయ జనతాపార్టీనిస్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్‌నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నిక య్యారు. 1996లోజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలుచేపట్టారు. 13రోజులకే ప్రభుత్వం కుప్పఎకూలింది. ఆ తర్వాత 1998 లో మిత్రపక్షాలతోకలిసి మళ్లీ బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానంనుంచి అద్వాని గెలిచారు.2004 ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలవడంతో అద్వాని ప్రతిపక్ష నాయకుడిగా నియమితులయ్యారు. లోక్‌సభలో సుదీర్ఘకాలం ప్రతిపక్షనేతగా కొనసాగిన నాయకుడుగా నిలిచారు. 2009లో బిజెపి ప్రధానిఅభ్యర్థిగా పోటీచేసారు.కానీ ఎన్నికల్లో బిజెపి ఓటమి చవిచూసింది. 2014లో మరోసారి గాంధీనగర్ నుంచి గెలుపొందిన అద్వాని 2019నుంచి క్రియాశీలక రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు.



పిఠాపురంలో పురుహితికా శక్తి పీఠంలో ప్రత్యేక పూజలు చేసిన పవన్ కల్యాణ్

# విశాఖ-సౌత్ అసెంబ్లీ 'జనసేన' అభ్యర్థిగా వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్: పవన్

**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖపట్నం-సౌత్ అసెంబ్లీ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ పేరు పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఖరారు చేశారు. ఎన్నికల ప్రచారంలోభాగంగా పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న పవన్ ఆదివారం ఉదయం పార్టీ ముఖ్యులతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ క్రమంలో విశాఖ సౌత్ స్థానం అభ్యర్థిగా వంశీకృష్ణ పేరును ఖరారు చేశారు. కాగా, ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన స్థానాల్లో వారి ప్రచార కార్యక్రమాలు, 'కూటమి'లో భాగంగా పార్టీల మధ్య సమన్వయం తదితర అంశాలు చర్చకు వచ్చాయి.

# బర్త్ సర్టిఫికెట్ ఇక తప్పనిసరి

>> మంచినీటి నిల్వలను కలిగి ఉండాలన్నారు.మంచినీటి కుళాయి ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు.ఎక్కడైనా మంచినీటికి ఇబ్బంది కలిగితే 1904 కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.పశువుల దాహార్తి కోసం నీటికి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు బోరులను అద్దెకు తీసుకోవడంతో పాటు ఇప్పటికే ఉన్న బోరుల లోతు మరింతగా చేయాలన్నారు.సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నీటితో నింపడం వంటి పనులు చేస్తున్నట్లు చెప్పారు.నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలు,శివారు కాలనీలకు ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజు మంచినీటి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసారు. నీటి ఎద్దడి ఉన్న 1,354 ఆవాసాలకు జూన్ వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసామన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 01-04-24 సోమవారం,
శ్రీ శోభకృత్ నామ్ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయనం,
శిశిరఋతువు, బహుళ పక్షం,
సప్తమి రా.09:11, మూల రా. 11:11,
వ. ఉ. 07:02 - 08:39, 2) రా. 09:35 - 11:12
దు1. మ.12:44 - 01:33, 2. మ. 03:11-04:00
రాహుకాలం - ఉ . 7:30-9:00 వరకు
శుభసమయం ఉ.6:00-06:45.

## వార్తాఫలం

**మేషం:** సహోదర, సహోదరీ వర్గంతో చిన్నపాటి మాట పట్టింపులు ఏర్పడతాయి. ధన లాభం.

**వృషభ:** ఆర్థిక విషయాల్లో జాగ్రత్త. సంఘంలో మీ స్థాయి, పరపతి, పెరుగుతాయి.

**మిథునం:** అవిశ్రాంతంగా శ్రమించవలసి ఉంటుంది. రహస్య సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** జీవిత భాగస్వామితో మాట్లాడినప్పుడు సంయమనం పాటించండి. వస్తు లాభం.

**సింహం:** సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించండి. ఆధ్యాత్మికత ఆకర్షిస్తుంది.

**కన్య:** మీరు ఎదురు చూస్తున్న అవకాశాలు కలిసి వస్తాయి. వీసా ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**తుల :** కీలక విషయాలు సానుకూల పరచుకునే విషయంలో ఓర్పును వహించండి.

**వృశ్చికం:** ఉష్ణ సంబంధితమైన ఇబ్బందులు ఏర్పడతాయి. సంఘంలో ఆదరణ కలిగి ఉంటారు.

**ధనుస్సు:** ఆశ్చర్యం కలిగించే ఓ రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. కార్య జయం.

**మకరం :** కార్యాలయంలో ఉన్నతాధికారులతో ముఖ్యమైన చర్చలు సాగిస్తారు.

**కుంభం:** ముఖ పరిచయస్తులు ఆర్థిక సహాయం అందిస్తారు. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

**మీనం :** ఎంత కష్టమైన పనినైనా అవలీలగా పూర్తి చేస్తారు. ఆత్మవిశ్వాసం అండగా నిలుస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:31/03/24

| DAY - SINGAM SERIES Dr No:232 | DAY - KUIL SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.100000/- 516198 | 1st Prize Rs.100000/- 821417 |
| 2nd Prize Rs.7000/- 61629 | 2nd Prize Rs.7000/- 68776 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14040 19726 23604 32605 34611 | 18136 21986 40152 49745 49825 |
| 55092 55681 56256 59313 87148 | 50279 60377 72094 89094 90371 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0019 0515 0623 1758 1816 6281 6382 | 0221 4967 5627 5832 6299 6556 7248 |
| 8142 9790 9846 | 8086 9564 9701 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0036 0376 2869 3218 3249 4018 4648 | 0184 3487 3693 3935 4006 4273 4739 |
| 5322 6217 7368 | 5998 8150 8930 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1591 2891 3986 5132 7081 8589 | 0026 1708 3195 4688 6181 7672 8825 |
| 0072 1724 3005 3994 5197 7163 8785 | 0037 1762 3235 4780 6262 7728 8988 |
| 0199 1797 3085 4042 5289 7411 8881 | 0112 1851 3243 4923 6364 7814 9046 |
| 0285 1886 3147 4109 5379 7734 9136 | 0263 1909 3294 5114 6388 7955 9175 |
| 0712 1908 3191 4263 5474 7777 9282 | 0361 2100 3303 5160 6481 7957 9219 |
| 0795 1916 3260 4492 5590 7877 9461 | 0461 2304 3331 5214 6930 8103 9257 |
| 0809 2188 3389 4623 6061 8055 9645 | 0569 2484 3350 5334 6999 8127 9378 |
| 0813 2211 3451 4676 6082 8195 9873 | 0634 2515 3552 5662 7062 8183 9407 |
| 0881 2290 3538 4723 6164 8349 9993 | 0722 2626 3771 5739 7096 8211 9543 |
| 0975 2316 3571 4763 6345 8399 9995 | 0760 2713 3982 5796 7227 8399 9780 |
| 1183 2341 3593 4861 6504 8431 | 0890 2715 4253 5849 7247 8432 |
| 1288 2596 3644 4954 6579 8508 | 1011 2733 4347 5931 7373 8479 |
| 1310 2610 3661 4957 6614 8526 | 1024 2792 4557 6034 7496 8503 |
| 1391 2611 3709 5033 6788 8541 | 1059 2883 4585 6056 7540 8680 |
| 1520 2703 3821 5073 7014 8545 | 1452 3002 4635 6093 7670 8822 |

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:31/03/24

| DAY - ROSA SERIES Dr No:232 | DAY - DEAR SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.100000/- 676326 | 1st Prize Rs.100000/- 467759 |
| 2nd Prize Rs.7000/- 22192 | 2nd Prize Rs.7000/- 62289 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01052 07837 14317 19826 26312 | 09717 15840 16492 20647 21300 |
| 29979 57226 64303 75418 81473 | 40342 42926 78872 83351 84303 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0505 0645 2272 2844 3480 5278 6713 | 0314 0960 1776 2812 2857 5402 5776 |
| 7949 7968 9084 | 5912 7965 8896 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0586 1536 1665 2066 3142 4106 7966 | 0059 0187 2423 3930 5719 6069 8138 |
| 8030 9874 9900 | 8428 9831 9915 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0235 1349 2479 4124 5884 7190 9105 | 0127 1441 2758 4155 5816 7793 8898 |
| 0462 1382 2492 4276 5953 7431 9125 | 0133 1666 2774 4224 6234 7973 8924 |
| 0544 1424 2514 4388 6022 7449 9208 | 0208 1701 2938 4277 6277 8165 9012 |
| 0581 1581 2612 4468 6041 7806 9305 | 0316 1711 3047 4440 6391 8178 9092 |
| 0716 1735 2767 4531 6086 7892 9573 | 0553 1715 3106 4529 6511 8253 9377 |
| 0751 1748 2818 4607 6099 7922 9640 | 0563 1792 3173 4641 6545 8313 9552 |
| 0896 1780 2869 4702 6130 8032 9838 | 0593 1818 3188 4967 6666 8344 9716 |
| 0960 2084 3297 4911 6208 8238 9850 | 0650 1847 3303 4969 6817 8351 9792 |
| 1035 2236 3485 4988 6364 8306 9853 | 0993 1966 3340 5051 6910 8431 9807 |
| 1053 2304 3684 5102 6372 8403 9882 | 1074 2092 3378 5156 6922 8547 9849 |
| 1083 2334 3719 5206 6446 8442 | 1222 2257 3582 5203 7287 8548 |
| 1086 2344 3746 5364 6575 8475 | 1285 2290 3703 5469 7313 8596 |
| 1094 2364 3766 5545 6737 8669 | 1329 2341 3750 5477 7630 8632 |
| 1134 2456 3789 5591 6769 8929 | 1348 2500 3846 5528 7726 8657 |
| 1140 2463 4122 5691 7146 9009 | 1353 2659 3992 5689 7779 8888 |

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:31/03/24

| DAY - THANGAM SERIES Dr No:232 | DAY - VAIRAM SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.100000/- 997964 | 1st Prize Rs.50000/- 173698 |
| 2nd Prize Rs.7000/- 68439 | 2nd Prize Rs.7000/- 61817 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03510 40173 56287 60547 62200 | 02615 09711 36489 45368 55515 |
| 62235 82082 82897 89270 91711 | 57600 65085 85385 85999 92817 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1830 2709 3159 4296 5030 6915 7896 | 0763 1237 4185 5323 5422 6517 7214 |
| 9258 9278 9701 | 8104 8261 9923 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0174 1200 1823 2730 3257 3610 6728 | 0189 0529 0880 1097 3178 4808 5103 |
| 7384 8068 9597 | 6173 6200 9764 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0058 1604 3428 5129 6351 7881 8982 | 0019 1703 2522 4718 6309 7719 8915 |
| 0107 1613 3443 5154 6363 7885 9267 | 0133 1708 2939 4857 6535 7820 9022 |
| 0201 1624 3640 5252 6448 7887 9316 | 0143 1736 2948 5290 6552 7849 9027 |
| 0223 1775 3770 5277 6736 8108 9494 | 0297 1741 3220 5398 6606 7874 9141 |
| 0268 1912 3962 5292 6824 8141 9526 | 0315 1851 3325 5503 6822 7952 9186 |
| 0295 1947 4367 5441 6891 8144 9546 | 0353 1856 3363 5772 6829 8051 9215 |
| 0343 2002 4602 5623 7270 8168 9612 | 0469 1859 3454 5777 6871 8059 9279 |
| 0346 2216 4610 5770 7294 8389 9613 | 0566 1869 3626 5791 6920 8166 9501 |
| 0409 2629 4617 5797 7346 8399 9633 | 0665 1923 3668 5866 6925 8244 9692 |
| 0411 2705 4654 5814 7415 8494 9869 | 0894 2018 4013 5894 7008 8373 9956 |
| 0648 2727 4748 5891 7483 8620 | 1047 2070 4098 5923 7103 8398 |
| 0721 2809 4761 5985 7563 8769 | 1068 2202 4162 5943 7263 8563 |
| 0998 3072 4901 6090 7692 8898 | 1393 2230 4385 6077 7300 8805 |
| 0999 3189 4991 6126 7744 8954 | 1576 2249 4455 6082 7404 8831 |
| 1207 3410 5081 6337 7852 8968 | 1648 2439 4579 6172 7606 8891 |

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:31/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:232 | DAY - MANI SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.50000/- 237142 | 1st Prize Rs.50000/- 795555 |
| 2nd Prize Rs.7000/- 40428 | 2nd Prize Rs.7000/- 10454 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09552 18896 28951 36410 53714 | 05143 10482 29653 52847 53053 |
| 56496 57841 77605 77732 91539 | 53675 65353 73973 81046 86962 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1292 1299 2773 3983 4281 5506 5963 | 0130 0636 1050 2838 3748 7247 8689 |
| 6214 7454 8751 | 9410 9698 9861 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0177 1001 1327 1821 2169 3153 5684 | 1013 1511 2528 2694 3481 4289 4979 |
| 8668 8688 9344 | 5967 8271 8946 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1768 3601 4983 6913 8210 9110 | 0206 1686 2909 3995 5406 6865 9045 |
| 0232 1835 3605 5346 6942 8281 9198 | 0281 1792 3001 4213 5517 7131 9118 |
| 0260 1998 3696 5454 7184 8324 9271 | 0505 1815 3039 4260 5581 7280 9142 |
| 0459 2136 3742 5476 7208 8415 9319 | 0579 1845 3272 4272 5670 7293 9260 |
| 0621 2303 3954 5651 7211 8457 9322 | 0583 1919 3441 4308 5782 7664 9282 |
| 0623 2646 4100 5758 7284 8624 9543 | 0613 2030 3514 4357 6010 7683 9602 |
| 0660 2716 4158 6076 7552 8650 9648 | 0654 2046 3540 4459 6039 7853 9678 |
| 0876 2749 4166 6167 7571 8701 9673 | 0694 2156 3562 4568 6149 8201 9727 |
| 0996 2859 4175 6272 7670 8889 9687 | 1176 2381 3616 4667 6313 8324 9739 |
| 1059 2876 4338 6337 7790 8923 9909 | 1193 2398 3650 4672 6387 8447 9775 |
| 1106 2908 4367 6343 7832 8944 | 1232 2438 3656 4674 6411 8468 |
| 1308 3077 4515 6443 7886 8952 | 1292 2520 3671 4874 6509 8717 |
| 1497 3244 4585 6452 7900 9030 | 1341 2708 3865 4932 6557 8830 |
| 1499 3282 4588 6718 8030 9057 | 1582 2745 3933 4935 6685 8842 |
| 1643 3442 4944 6883 8175 9102 | 1663 2774 3989 5230 6838 8935 |

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:31/03/24

| DAY - KUMARAN SERIES Dr No:232 | DAY - VISHNU SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.50000/- 984776 | 1st Prize Rs.50000/- 336421 |
| 2nd Prize Rs.7000/- 76916 | 2nd Prize Rs.7000/- 52833 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00973 09141 15486 24366 36063 | 07577 10141 18239 43347 44141 |
| 41278 55641 67113 68146 86673 | 50164 66726 68736 92995 95136 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0965 2534 4046 5428 5466 6304 6897 | 1865 2517 3061 3086 4014 5435 5551 |
| 6909 7984 8891 | 7752 8869 9792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0339 0459 1987 3393 3419 3554 4224 | 0361 1542 2131 6256 6764 7434 8307 |
| 6164 9016 9516 | 9265 9482 9896 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0183 1619 3342 4463 5604 7286 8915 | 0004 1599 2367 4114 5933 7301 8668 |
| 0199 1918 3442 4481 5683 7417 8999 | 0060 1618 2552 4217 5966 7364 8671 |
| 0205 1933 3494 4620 5825 7508 9009 | 0146 1635 2561 4371 5977 7367 9012 |
| 0233 2107 3708 4626 5981 7536 9033 | 0256 1788 2807 4410 5988 7480 9052 |
| 0293 2117 3739 4710 6003 7720 9121 | 0386 1817 3118 4506 6029 7598 9096 |
| 0398 2145 3850 4769 6029 7944 9167 | 0513 1898 3129 4574 6044 7683 9151 |
| 0537 2270 3851 4803 6032 8076 9187 | 0521 1972 3143 4608 6536 7832 9215 |
| 0797 2325 3880 5110 6038 8132 9603 | 0541 1973 3457 4982 6547 7890 9470 |
| 0901 2349 3884 5148 6144 8294 9606 | 0579 2099 3522 5224 6608 8018 9496 |
| 1025 2495 4012 5165 6174 8422 9974 | 0728 2103 3604 5226 6612 8056 9762 |
| 1032 2620 4072 5247 6184 8553 | 1041 2149 3614 5283 6714 8122 |
| 1097 2684 4139 5423 6326 8605 | 1166 2165 3711 5546 6795 8225 |
| 1149 2988 4246 5460 6861 8668 | 1230 2222 3839 5858 6868 8274 |
| 1427 3048 4290 5462 6970 8841 | 1301 2227 3883 5888 7037 8335 |
| 1503 3262 4407 5601 7095 8873 | 1562 2296 4086 5921 7146 8527 |

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:31/03/24

| SWARNALAXMI SERIES Dr No:232 | DAY - LION SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.50000/- 728215 | 1st Prize Rs.50000/- 449445 |
| 2nd Prize Rs.7000/- 39939 | 2nd Prize Rs.7000/- 73168 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17659 28458 39566 41664 52894 | 16665 27580 38770 49937 51169 |
| 63618 74519 74806 96323 96561 | 51857 62167 73637 84791 95666 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0104 1017 2489 4631 5080 5553 5622 | 1378 1403 2182 3983 7167 7299 7701 |
| 5667 8602 8777 | 9211 9231 9891 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0112 0484 0594 1124 2028 4790 5447 | 1703 1728 2505 2867 4183 5121 5218 |
| 6770 7117 8917 | 5814 8231 8361 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1901 2901 4691 6273 7218 8365 | 0121 1320 2989 3987 5965 7727 8796 |
| 0067 2011 3253 4760 6311 7263 8621 | 0175 1357 3184 4089 6029 7816 8881 |
| 0193 2033 3289 4984 6328 7270 8639 | 0339 1481 3211 4151 6034 7859 8899 |
| 0289 2063 3437 4989 6373 7385 9042 | 0342 1512 3219 4170 6053 7896 8946 |
| 0336 2138 3452 5072 6606 7708 9081 | 0355 1662 3246 4316 6068 8039 9071 |
| 0516 2206 3485 5096 6609 7712 9086 | 0486 1785 3264 4330 6129 8113 9083 |
| 0626 2278 3705 5140 6612 7869 9099 | 0799 1842 3287 4757 6396 8235 9283 |
| 0646 2345 3895 5206 6624 7897 9380 | 0829 1897 3347 4765 6416 8274 9717 |
| 0707 2454 3961 5333 6755 7975 9389 | 0886 2057 3415 4800 6495 8301 9808 |
| 1075 2618 4035 5510 6795 7998 9416 | 1077 2250 3490 4873 6901 8375 9933 |
| 1264 2627 4153 5540 6806 8014 | 1099 2355 3539 4880 6926 8415 |
| 1420 2701 4240 5586 6811 8050 | 1162 2379 3581 5613 7011 8433 |
| 1544 2713 4477 5930 7120 8164 | 1226 2525 3675 5783 7136 8450 |
| 1591 2716 4607 6066 7159 8329 | 1229 2901 3687 5789 7347 8572 |
| 1617 2821 4645 6264 7192 8350 | 1270 2972 3979 5873 7707 8783 |

1-4Pg3exHMNWJQE 1.qxd:1-4Pg3exHMNWJQE 1.qxd 01/01/01 6:16 AM Page 1





# పురుహూతిక అమ్మవారిని దర్శించుకున్న పవన్

- శక్తి పీఠంలో ప్రత్యేక పూజలు
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ
- శ్రీపాద శ్రీ వల్లభ దత్తక్షేత్రంలో ప్రత్యేక పూజలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 31, ప్రభాతవార్త :** అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన, ప్రముఖ పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న పాదగయ క్షేత్రంను ఆదివారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. ఆలయంలో పురిహితిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టోత్తర కుంకుమార్చన చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాన్ని ఆలయ సంప్రదాయాలను అనుసరించి పూర్తిచేసి అమ్మ ఆశీర్వచనాలు పొందారు. ఆలయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. తొలిత విఘ్నేశ్వరునికి పూజలు చేసి, శ్రీపాద శ్రీ వల్లభనే మూలస్థానం అయిన అవదంబర వృక్షానికి ప్రదక్షిణలు చేశారు. దత్తాత్రేయ అవతారం అయిన శ్రీపాద వల్లభుని చరిత్రను ఈ సందర్భంగా అర్చకులు పవన్ కళ్యాణ్‌కు వివరించి ప్రత్యేక పూజలు చేశారు.

**స్వామికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు..**

శ్రీపాద వల్లభుని దర్శనానంతరం స్పటిక లింగాకారుడయిన శ్రీ కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తర్వాత పురోహితిక అమ్మవారి దర్శనానికి వెళ్లారు. శక్తి పీఠంలో ప్రదక్షణ అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచనాలతో పూజలు నిర్వహించారు. అత్యంత శ్రీ మహిమాన్విత చక్రాన్ని తాకి మొక్కులు మొక్కారు. అనంతరం పురోహితక, అమ్మవారి ఆలయ మండపంలో వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**పవన్ దత్తపీఠ సందర్శన..**

పురుహితక అమ్మవారి దర్శనం అనంతరం దత్త క్షే త్రంగా పేరుగాంచిన శ్రీపాద వల్ల దత్త క్షేత్రానికి విచ్చేశారు. ఆలయంలో శ్రీపాద వల్లభుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి కరుణ కటాక్షంలో జనసేన అధినేతన పవన్ కళ్యాణ్ కోరికలు నెరవేరాలనే సంకల్పంతో వేద పండితులు మంత్రోచ్ఛారణలతో పూజలు నిర్వహించారు. దర్శనాన్ని పురస్కరించుకుని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శ్రీపాద వల్లభునికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయంలో పవన్ మోకాళ్లపై కూర్చుని దత్తా క్షేత్రంలో దీవెనలు అందించమని మొక్కారు. స్వామికి పూజలు చేసిన ప్రత్యేక వస్తువులతో పవన్ కళ్యాణ్‌ను ఆలయ అర్చకులు సత్కరించారు.

దత్త క్షేత్రంలో ఆనందంబర వృక్షానికి పవన్ కళ్యాణ్ కొబ్బరి కాయలు ముడుపులు కట్టి వేడుకున్నారు. పవన్ వెంట కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, నియోజకవర్గ జనసేన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 25 నాటుతుపాకులను స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించిన గిరిజనులు

**కాజవొమ్మంగి, మార్చి 31, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల రెండు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 25 నాటు తుపాకులను గిరిజనులు స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించారని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు అన్నారు. ఆదివారం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ టి.రఘునాధరావు అధ్యక్షతన జరిగిన పాత్రికేయులు సమావేశంలో సిఐ మాట్లాడుతూ మారేడుబాక, వంచంగి, ఒకుర్తి గ్రామాలకు చెంది 8 నాటుతుపాకులను ఆదివారం స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించారన్నారు. రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో ఇదే రోజున లక్కవరప్పాడు గ్రామానికి చెందిన రెండు తుపాకులను స్వచ్ఛందంగా రాజవొమ్మంగి ఎస్‌ఐ వెంకయ్యకు అప్పగించారన్నారు. జిల్లా ఎస్పీతుహాన్ సిన్హా, రంపచోడవరం అడిసినల్ ఎస్పీ జగదీష్ అడహళ్ళిల వారి ఆదేశాలు మేరకు గ్రామాల్లో పోలీసులు విస్తృతంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా 25 నాటుతుపాకులను అప్పగించినట్లు సిఐ సన్యాసి నాయుడు వెల్లడించారు. లైసెన్స్ లేని తుపాకులు, నాటు తుపాకులు ఇంకా ఎక్కడైనా ఉంటే అప్పగించాలని లేని యెడల వాటితో పట్టుబడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. ఈసమా వేశంలో సిఐ సన్యాసినాయుడు, ఎస్‌ఐ టి.రఘనాధరావు, హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు, రాజకుమార్, గోవిందరాజులు కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.



జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ సన్యాసినాయుడు

## సామాజిక భద్రత కోసమే పింఛన్ : డిప్యూటీ సిఎం రాజన్నదొర

**సాలూరు, మార్చి 31 ప్రభాతవార్త :** టీడీపీతో పాటు ఆ పార్టీ అనుబంధ పార్టీలు ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాలంటీర్లు పెన్షన్ లబ్దిదారులు ఇంటికి వెళ్ళి పింఛన్ ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేయడం చాలా దారుణమని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర వ్యాఖ్యానించారు. ఆదివారం ఉదయం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోని లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో 66 లక్షల మందికి 22 రకాల పెన్షన్లు అందిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి వృద్ధులకు, వికలాంగులకు, అనారోగ్యంతో ఉన్నవారి ఇంటికి వద్దకు వెళ్ళి పెన్షన్ అందించే సౌకర్యాన్ని కల్పించారన్నారు. ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో టీడీపీ నాయకులు, ఆ పార్టీకి చెందిన అనుబంధ పార్టీల నాయకుల ఫిర్యాదు మేరకు ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయం వల్ల పెన్షన్ లబ్దిదారులు చాలా ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం హయాంలో వృద్దులు వికలాంగులు అనారోగ్యం పాలైన వారు పెన్షన్లు అందుకోవడానికి ఎం డలో రోజుల తరబడి వేచి ఉండా ల్సి వచ్చేదని దానికి బ్రేక్ వేస్తూ ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో వాలంటీర్లు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్ళి అందించడం వల్ల ఏ ఇబ్బంది లేకుండా ఉందని తెలిపారు. ఎన్నికల కమిషన్ తీసుకున్న ఈ నిర్ణయం వలన మళ్ళీ పెన్షన్‌దారులు ఇబ్బందులు పడతారని, అందువల్ల ఎన్నికల కమిషన్ పునరాలోచించి వృద్ధులకు వికలాం గులకు అనారోగ్యం పాలైన వారికి పెన్షన్ ఇంటి వద్ద తీసుకునే విధంగా ఆలోచన చేయాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం రాజన్నదొర డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఒడిశా సరిహద్దు కొటియా వివాదాస్పద గిరిజన గ్రామాలపై మన్యం జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర కోరారు. ఆంధ్రాకు సంబంధించిన గిరిజనులు నివాసం ఉంటున్న కొండ ప్రాంతంలో ఒడిశా అధికారులు మైనింగ్ కోసం తవ్వకాలు చేపట్టడం చూసి గిరిజనులు అడ్డుకుంటే వారిపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఎస్పీ,

ఐటీడిఎ పివో వెంటనే స్పందించాలని ఎందుకంటే ఎన్నికల సమయంలో ఇటువంటి వివాదాలకు తెరతీస్తున్న ఒడిశా అధికారులపై చర్యలు తీసుకునే విధంగా సుప్రీంకోర్టులో కేసులు వేస్తే వివాదాలు జరిగే ఆస్కారం ఉందని ఆయనన్నారు. గతంలో జరిగిన ఎన్నికలలో కూడా గిరిజనులు ఓటు వేయకుండా ఒడిశా పోలీసులు అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి కంచెలు వేసి అడ్డుకున్నారన్నారు.

ఎన్నికలలో అటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తుగా ఇక్కడ ప్రత్యేక పోలీసు బలగాలు (ఫోర్స్) ఏర్పాటు చేయాలని కోరారు. అవసరమైతే ఈ సమస్యను చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్ళే విధంగా లేఖ రాస్తానని రాజన్నదొర స్పష్టం చేశారు.





## నేను ఐటి కంపెనీలు తెచ్చా.. 'కరకట్ట కమల్' చేసిందేమిటి?

### : లోకేష్ సూటి ప్రశ్న

- పూటకో వేషం కడుతూ నాటకాలాడుతున్నదెవరో మంగళగిరి ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి

**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇది గత ప్రభుత్వంలో నేను ఐటి శాఖ మంత్రిగా పనిచేసినపుడు మంగళగిరి ఎపిఐఐసి ఐటి పార్కులో ఏర్పాటు చేసిన ఐటి పరిశ్రమల సముదాయని .. సెల్ఫీ ఫొటోతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటన చేశారు..వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇక్కడ పరిశ్రమలన్నింటినీ వెళ్లగొట్టి నిర్జీవంగా మార్చేశారనిపేర్కొన్నారు. ప్రతిపక్షంలోకి వచ్చాకకూడా నేను మంగళగిరికి ఒక ఐటి పరిశ్రమను రప్పించి 150 మందికి ఉపాధి కల్పించానని లోకేష్ పేర్కొన్నారు. సొంత నిధులతో ప్రభుత్వానికి సమాంతరంగా, 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశానని తెలిపారు.. పదేళ్ల మంగళగిరి ఎమ్మెల్యేగా పనిచేసిన ఆర్కే అలియాస్ 'కరకట్ట కమల్‌హాసన్ ' చేసిందేమిటి? అని లోకేష్ నిలదీశారు.. కొత్తగా కట్టిందేమీ లేకపోయినా పేదల ఇళ్లు కూలగొట్టి రాక్షసానందం పొందారన్నారు.. పనిచేస్తున్నదెవరో, పూటకో వేషం కడుతూ నాటకాలాడుతున్నది ఎవరో విజ్ఞులైన మంగళగిరి ప్రజలు గుర్తించాలని అన్నారు.

## అచ్చెన్నాయుడికి మాతృవియోగం



**శ్రీకాకుళం, మార్చి 31 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చె న్నాయుడు మాతృ మూర్తి, శ్రీకా కుళం పార్ల మెంట్ సభ్యుడు కింజ రాపు రామ్మోహన్ నాయుడు నాన్నమ్మ కళావతమ్మ (90) తన నివాసంలో వృద్ధాప్యం కారణంగా ఆదివారం నిమ్మాడలోని తన స్వగృహంలో ఆమె తుది శ్వాస విడిచారు. కళావతమ్మకు సంతానం ముగ్గురు ఆడపిల్లలు, నలుగురు మగపిల్లలు. కళావతమ్మ కుమారులు ఎర్రన్నాయుడు, హరివరప్రసాద్, ప్రభాకరరావు డిఎస్పీ, అచ్చెన్నాయుడు. కళావతమ్మ మృతితో ఆ కుటుంబంతో పాటు గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. ఆమె భౌతికకాయానికి సోమవారం దహన సంస్కారాలు నిర్వహించనున్నారు.

## అసోం సిఎస్‌గా తెలుగు ఐఎఎస్ రవి కోటా

### ఏరికోరి ఎంపిక చేసిన సిఎం హిమంతబిశ్వశర్మ



అసోం సిఎం హిమంతబిశ్వశర్మ



కొత్త సిఎస్ కోటా రవి

**గువాహతి, మార్చి 31:** అసోం రాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటి సారిగా చిత్తశుద్ధి, నిజా యితీ పరుడుగా పేరొందిన ఐఎఎస్ అధికారి రవి కోటా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియ మితులయ్యారు. ముఖ్య మంత్రి హిమంత బిశ్వశర్మ రవి కోటాను ఎంపిక చేసుకున్నారు. ఆయన ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. మొట్ట మొదటిసారిగా ఒక తెలుగు ఐఎఎస్ అధికారి అసోం ప్రభుత్వ కీలక పోస్టును చేపట్టారు. డాక్టర్ రవికోటా 1993 బ్యాచ్ అసోం మేఘాలయ కేడర్ ఐఎఎస్ అధికారి. అమెరికాలోని వాషింగ్టన్ డిసి భారత రాయబార కార్యాలయం నుంచి అతడిని రప్పించుకుని మరీ అసోం అత్యున్నత పాలనాపదవిలో నియమించారు. 30 సంవత్సరాల పాలనాపరమైన సేవల్లో అతని నిజాయితీ సమర్థవంతమైన ట్రాక్‌రికార్డు కోసం ముఖ్యమంత్రి ప్రత్యేకించి రవి కోటాను ఎంపిక చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కోటపాడు గ్రామానికి చెందిన రవి కోటా అంకిత భావం, నిజాయితీతో అందించిన సేవలకుగాను గోలాఘాట్ రత్న అవార్డును కూడా అందుకున్నారు. 1998 నుంచి 2000 వరకూ రవి అసోంలోని గోలాఘాట్ జిల్లాకు డిప్యూటీ కమిషనర్‌గా పని చేసారు. ఆ సమయంలోనే ఆయన అందించిన అత్యున్నత సేవ లకుగాను ఈ పురస్కారం లభించింది. ఇక డైనమిక్ ముఖ్య మంత్రిగా పేరొందిన అసోం సిఎం హిమంత బిశ్వశర్మ నేతృత్వంలో ఇప్పటికే పలు సాహసోపేతమైన నిర్ణయాలు అమలు అవుతు న్నాయి. 34.22 శాతం ముస్లిం మైనార్టీలున్న రాష్ట్రం అసోంలో బాల్యవివాహాలను ఆపేందుకు 1935 నాటి అసోం ముస్లిం వివాహాలు, విడాకుల నమోదుచట్టాన్ని రద్దు చేసారు. 740 ప్రభుత్వ ముస్లిం మదర్సాలను సాధారణ విద్యాపాఠశాలలుగాను, లక్ష ప్రభుత్వ ఉద్యోగాలకు మార్చాలని నిర్ణయించారు. నిష్పక్ష పాతంగాను, పారదర్శకమైన ఎంపిక ప్రక్రియ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో ముఖ్యమంత్రి కృషిని ఇపుడు అసోం ప్రజలు మెచ్చుకుంటున్నారు.

ఈశాన్యప్రాంత అవసరాల కోసం అసోం ప్రజలు ఇపుడు పొరుగుదేశాలైన భూటాన్, బంగ్లాదేశ్, నేపాల్, మైన్మార్, థాయిలాండ్, చైనాలలో మార్కెట్లను అన్వేషిస్తున్నారు. అసోం ఈశాన్య భారత్‌కు ముఖద్వారం లాంటిది. ఒకపక్క డైనమిక్ ముఖ్యమంత్రి హిమంత్‌బిశ్వశర్మ పాలనపగ్గాలు చేపట్టడం, మరోపక్క అత్యంత నిజాయితీ పరుడయిన ఐఎఎస్ అధికారి రవికోటా ప్రధాన కార్యదర్శిగా రావ డంతో రాష్ట్రప్రజలు తమకు మరింత మెరుగైన సేవలు అందు తాయని, రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని ఆశపడుతున్నారు.

## జనసేన రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షణ కమిటీ నియామకం

**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో ఎన్నికల పర్యవేక్షణకు అయిదుగురు సభ్యులతో రాష్ట్ర స్థాయి కమిటీని పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నియమించారు. ఈ కమిటీలో బి.మహేందర్‌ర ఎనడ్డి, పి.,పి.హరిప్రసాద్, వేములపాటి అజయ్‌కుమార్, మర్రెడ్డి శ్రీనివాస్, ప్రొఫెసర్ కె.శరత్‌కుమార్ సభ్యులుగా ఉన్నారు. మర్రెడ్డి శ్రీనివాస్ పిఠాపురం నియోజకవర్గం సమన్వయ బాధ్యలు చూడనున్నారు. జనసేన పోటీ చేస్తున్న 21 అసెంబ్లీ , 2 లోక్‌సభ స్థానాల్లో సమాయత్తం కావటం, సమన్వయం, ప్రచార వ్యవహారాలు నుంచి పోల్, బూత్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలను ఈ కమిటీ ఎప్పటికపుడు పర్యవేక్షిస్తుంది. కమిటీ సభ్యులతో ఆదివారం పిఠాపురంలో పవన్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు.

## గ్రాండ్ ట్రంక్ మార్గంలో అందుబాటులోకి మరో ట్రిప్లింగ్ విద్యుత్ రైలు మార్గం..

**గుంతకల్లు రైల్వే, మార్చి 31 ప్రభాతవార్త** రాష్ట్రంలోని, దక్షిణ మధ్యరైల్వే విజయవాడ-గూడూరు గ్రాండ్ ట్రంక్ మార్గంలో తాజాగా మరో ట్రిప్లింగ్ విద్యుత్ రైలు మార్గం అందుబాటులోకి వచ్చింది. ఉత్తర, ఈశాన్య ప్రాంతాలకు దక్షిణ భారత ప్రదేశాలను అనుసంధానం చేసే ఈ మార్గంలో నిత్యం పెరుగుతున్న ప్రయాణికులు, సరుకు రవాణా రైళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కీలకమైన 288కిలోమీటర్లు గల ఈ గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో ఆనందంగా మూడు రైలు మార్గాల నిర్మాణానికి సంబంధించి విజయవాడ-గూడూరు-ట్రిప్లింగ్, విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టును రైల్వే శాఖ 2015-2016 ఆర్థిక సంవత్సరంలో రూ.3,246 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరు చేసింది. ఈ మార్గంలో గూడూరు-సింగరాయకొండల మధ్య 127 కిలోమీటర్లతోపాటు, బాపట్ల-నూరారెడ్డి పాలెం మధ్య 74 కిలోమీటర్లను ఇప్పటికే ప్రారంభజంచగా, తాజాగా వినియోగంలోకి వచ్చిన బాపట్ల-సుండూరు 32 కిలోమీటర్లు కలిపి మొత్తం 106 కిలోమీటర్ల ట్రిప్లింగ్, విద్యుత్ రైలు మార్గాన్ని ప్రారంభించింది. దీంతో గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో విజయవాడ-గూడూరు సెక్షన్‌లో మొత్తం 233 కిలోమీటర్ల మేర మూడవ, విద్యుత్ రైలు మార్గం అందుబాటులోకి రావడంతో ఈ సెక్ష న్‌లో మిగిలి ఉన్న మరో 55 కిలోమీరట్ల ట్రిప్లింగ్, విద్యుత్ రైలు మార్గాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.



గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో తాజాగా పూర్తి అయిన ట్రిప్లింగ్ విద్యుత్ రైలు మార్గం

# తిరుమల సమాచారం

## ఏప్రిల్ 4నుండి అన్నమయ్య వర్ధంతి ఉత్సవాలు



**తిరుమల, మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** తొలితెలుగు వాగ్గేయకారుడు, శ్రీవేంకటేశ్వరస్వామి ప్రియభక్తుడు, పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమాచార్య 521వ వర్ధంతి వేడుకలు ఏప్రిల్ 4నుండి నిర్వహించనున్నారు. ఐదురోజులపాటు ఏప్రిల్ 8వరకు పలు ప్రాంతాల్లో ఈ ఉత్స వాలు జరుగుతాయి. తిరుపతిలో అలిపిరి పాదాలమండపం వద్ద ఏప్రిల్ 4వతేదీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో మెట్లోత్స వం నిర్వహిస్తారు. 5వతేదీ తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో గోష్టిగానం, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. 6వతేదీ తిరుపతిలోని అన్నమాచ్యాకళామందిరంలో సాహితీ సదస్సు లు, తాళ్ళపాకలోని ధ్యానమందిరంలో,108 అడుగుల విగ్రహం వద్ద ఆధ్యాత్మిక భక్తిసంగీత కార్యక్రమాలు జరుగుతాయి.

## మూడునెలల్లో రికార్డుస్థాయి హుండీ ఆదాయం

### - వడ్డీకాసులవానికి మార్చినెలలో రూ.119కోట్లు పైగానే

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్లసంవత్స రం 2024 జనవరి నెల ఆరంభం నుండి మూడునెలల్లో వడ్డీకాసుల వెంకన్నకు రికార్డుస్థాయిలో హుండీ ఆదాయం చేకూరింది. మార్చినెలలో సుమారు 119కోట్ల రూపాయలుపైగానే భక్తుల కానుకల ద్వారా గోవిందుని హుండీకి ఆదాయం లభించింది. మార్చినెలలో అత్యధికంగా 4.91కోట్ల రూపాయలు ఆదాయం 26వతేదీ చేకూరింది. 18వతేదీ 4.78కోట్లు, 17న 4.57కోట్లు, 14న 4.71కోట్లు, మార్చి 12వతేదీ 4.43కోట్లు రూపాయలు, 3న 4.20కోట్లు రూపాయలు ఇలా 22వతేదీ 4.38కోట్లు రూపాయలు ఆదాయం భక్తులు సమర్పించిన కానుకల రూపంలో రావడం విశేషం. ఇంకా ప్రతిరోజూ సరాసరి 4కోట్ల రూపాయలు భక్తులు తమ మొక్కుబడుల రూపంలో కానుకలుగా సమర్పించుకున్నారు. మార్చినెల 30రోజులకుగాను 115కోట్ల రూపాయలు హుండీ ద్వారానే ఆదాయం చేకూరింది. 2024జనవరి నెలలో 116.46కోట్ల రూపాయలు ఆదాయం హుండీ ద్వారా రాగా, ఫిబ్రవరిలో 29రోజులకు 111.71కోట్లు ఆదాయం లభించింది. జనవరిలో 21.09లక్షలమంది భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకున్నారు. ఫిబ్రవరిలో 19.06లక్షలమందికాగా మార్చినెలలో 30రోజులకు 20.28లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు టిటిడి వర్గాల గణాంకాల సమాచారం. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి రోజురోజుకూ...యేడాదికేడాది భక్తుల సంఖ్య అశేషంగా రెట్టింపవుతోంది. అందునా బ్రహ్మోత్స వాలు, ప్రత్యేక పర్వదినాలు, వేసవిసెలవులు, వారాంతంరోజుల్లో మరింతగా భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. లక్షమందిభక్తులు వెంకన్న దర్శనానికి తిరుమలకు వస్తున్నా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు, వసతి కల్పన విభాగం అధికారులు సంతృప్తికరంగా సేవలందిస్తున్నారు. రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యతోబాటు వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి కానుకల రూపంలో భక్తులు సమర్పించుకుంటున్న హుండీ ఆదాయం రెట్టింపవుతోంది. 2024 నూతన ఏడాది ఆరంభం నుండి దేశవిదేశాల నుంచి వచ్చి తమ మొక్కుబడుల్లో భాగంగా పలు రకాలుగా ఇష్టదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుని దర్శించుకున్న భక్తుల సంఖ్య అంతకంతకూ రెట్టింపయ్యారు. 2023జనవరి నెలలో 20.78లక్షలమంది భక్తులకు వెంకన్న దర్శనం చేయించగా కానుకల రూపంలో హుండీ ఆదాయం 123.07కోట్లు రూపాయలు లభించింది. 2024 జనవరిలో21.90లక్షలమంది భక్తులు, ఫిబ్రవరి మాసంలో 28రోజులకుగాను 18.42లక్షలమంది భక్తులు,2024 ఫిబ్రవరిలో 29రోజులకు 19.06లక్షలమంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకున్నారు. గత ఏడాది మార్చినెలలో 20.57లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా , ఈఏడాది మార్చిలో 30రోజులకు 20.28లక్షలమంది దర్శనం కల్పించారు. ఏడుకొండలస్వామి ఆదాయం ఏ నెలకు ఆనెల రికార్డులు సృష్టిస్తోంది. మార్చినెలలో 17వతేదీ 83,825మంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించారు. 24వతేదీ 80,532మంది భక్తులు, 25న 78,731మంది ,30వతేదీ 79,907మంది, 23న 72,986మంది భక్తులు, 16వతేదీ 74,531మంది, మార్చి10వతేదీ 76,213మంది 3వతేదీ 76,876మంది భక్తులకు అన్ని దర్శనాలు కలిపి స్వామివారిని వీక్షించే భాగ్యం కల్పించారు. రానున్న మూడునెలలు వేసవి సెలవులు నేపథ్యంలో భక్తుల సంఖ్యతో బాటు హుండీ ఆదాయం కూడా అనూహ్యంగా మరింతగా పెరిగే సూచనలు లేకపోలేదు.

## మంచి పాలనఅందించే శక్తినివ్వమని వేడుకున్నా

### - హిమాచల్‌ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్‌సింగ్



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లతో మంచి పాలన అందించే శక్తిని ప్రసాదించమని స్వామివారిని వేడుకున్నట్లు హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుక్కు తెలిపారు. స్వామివారి దయతో మా రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు.ఆదివారం ఉదయం సుక్కు కుటుంబంతో కలసి తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయం లోనికి చేరుకున్న సుక్కు దంపతులుతొలుత ధ్వజస్తం భానికి మొక్కారు. అనంతరం స్వామి వారి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

## శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలతో టిటిడికి పెరిగిన ఆదాయం

### -15రోజులకు రూ.22.75కోట్లు

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో దగ్గరగా వీక్షించే సిఫార్సు లేఖలు రద్దుచేయడంతో ప్రముఖులు శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్‌పై ఆధారపడుతున్నారు. గతంలో ఆఫ్‌లైన్‌లో రోజువారీగా 500 టిక్కెట్లు మాత్రమే(శ్రీవాణి విఐపి బ్రేక్ 10వేలు రూపాయలు విరాళం, రూ.500టిక్కెట్)జారీచేసేవారు. మార్చి 15న కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల కోడ్ అమలుచేయడంతో పూర్తిగా టిటిడి సిఫార్సు లేఖలు రద్దుచేసింది. వాటి స్థానంలో ప్రముఖులకు ఎలాంటి రాజకీయ సిఫార్సు లతో సంబంధం లేకుండా శ్రీవాణి విఐపి బ్రేక్ టిక్కెట్లను అపరిమితంగా(రోజుకు ఎంతమంది భక్తులు వచ్చి అడిగినా )జారీచేసేలా టిటిడి నిర్ణయించింది. ఇందుకు తగ్గట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి క్రిందిస్థాయి ఉద్యోగులకు సూచనలుచేశారు. ఈ దర్శనాలు కలిగిన భక్తులను ఆనందనిలయంలో కులశేఖరపడి వద్దకు అనుమతించి ,శ్రీవారిని దగ్గరగా కన్నులారా సంతృప్తిగా దర్శనం చేసుకునే భాగ్యం కలిగింది. ఈ నేపథ్యంలో మార్చి 16వతేదీ నుండి పూర్తిగా దర్శనాలకు సంబంధించి సిఫార్సు లు రద్దయ్యాయి. దీంతో ప్రముఖులు అందరూ శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ దర్శనాలకు డిమాండ్ పెరిగింది. 15రోజులకు గాను 22,752మంది భక్తులు శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసినట్లు టిటిడి వర్గాల సమాచారం. ఈ టిక్కెట్ల కొనుగోలు ద్వారా టిటిడికి 22.75కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం చేకూరింది. సిఫార్సు లు రద్దు కావడంతో ప్రముఖులు, ఆర్థికంగా ఉన్న భక్తులకు స్వామివారి దర్శనాలు ఇబ్బంది లేకుండా చూసేలా టిటిడి శ్రీవాణి విఐపి బ్రేక్‌ను ఆఫ్‌లైన్‌లో అపరిమితంగా జారీచేసేలా తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలనివ్వడమేగాక టిటిడికి అదనపు ఆదాయంకూడా తీసుకు వస్తోంది. రానున్న రెండునెలలు మరింతమంది శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ అమలుతో వెంకన్నకు ఆదాయం పెరిగింది.

## దేశవ్యాప్తంగా రెండోస్థానంలో 'ఎపికి డ్రైవర్‌బాబు' ట్రెండ్

**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిది:** 'ఎపికి డ్రైవర్ బాబు.. అంటూ బాబుతోనే యువతకు ఉదోనయగాలు అని, బాబుతోనే యువత భవిష్యత్ బాగుంటుంది'.. అంటూ వేల సంఖ్యలో నెటిజన్లు ట్వీట్లు చేస్తున్నారు. ఇపుడీ'ఎపికి డ్రైవర్‌బాబు' దేశంలో రెండోస్థానంలో ట్రెండ్ అవుతోంది. జగన్‌మోహన్‌రెడ్డి వల్ల అతలాకుతలమైన రాష్ట్రాన్ని కేవలం బాబు మాత్రమే గాడిలో పెట్టగలరని వేల సంఖ్యలో నెటిజెన్లు ట్వీట్ల వర్షం కురిపిస్తున్నారు.

వార్త


చెడును సహించి ఊరుకుంటే అది మొత్తం వ్యవస్థనే విషపూరితం చేస్తుంది.

-నెహ్రూ

# ఎన్నికల్లో 'అనర్హత' గుబులు!

ఎన్నికల్లో పోటీచేసి ఆతర్వాత పదవుల కోసం వెంపర్లాడటం నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఔత్సాహికులకు వెన్నతో పెట్టిన విద్యగా మారుతోంది. అయితే ఎన్నికల సంఘం నియమనిబంధనలు పూర్తిగా తెలుసుకోని వారు, తెలిసినా ఏం జరుగుతుందిలే?అన్న నిర్లక్ష్యభావంతో ఉన్నవారు కూడా అధికంగానే ఉన్నారు.సరిగ్గా అలాంటి వారికోసమే ఇప్పుడు ఎన్నికల సంఘం కఠిన నిబంధనలు అమలుచేస్తుండటంతో ఇప్పుడు వారికిదిక్కుతోచని పరిస్థితి ఎదురవుతోంది. ఎన్నికల్లో గెలిచినా గెలవకపోయినా నామినేషన్ చెల్లుబాటు అయితే ఎన్నికలు పూర్తయిన తర్వాత మూడు నెలల్లోపు మొత్తం ఖర్చుల వివరాలు అందచేయాల్సి ఉంటుంది.ప్రజాప్రాతినిధ్య చట్టంపరిధిలో ఈనిబంధనలు కచ్చితంగాఅమలవుతాయి.నేరుగా ఎన్నికల సంఘానికి కాకుండా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ద్వారా దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకుంటే ఆర్వో ఇచ్చిన నివేదికలను అనుసరించి ఎన్నికల సంఘం భవిష్యత్తుల్లో ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలులేకుండా అనర్హత వేటువేసే ప్రమాదంకూడాఉంది. ఇప్పుడు లోక్‌సభ, కొన్ని శాసనసభల ఎన్నికల ప్రక్రియలోభాగంగా మొత్తం 1069 మందికిపైగా అభ్యర్థులపై కేంద్రఎన్నికల సంఘం అనర్హత వేటు వేసింది.వీరిలో తెలుగురాష్ట్రాల నుంచికూడా కొందరు ఘనులున్నారు.ఎన్నికల్లో ధరావతు మొత్తం నుంచి ప్రక్రియ పూర్తయ్యేంతవరకూ మొత్తం ఎంత ఖర్చుపెట్టామన్న వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ఉంటుంది. 2021నుంచి 2024 ఆగస్టు సెప్టెంబరు వరకూ కూడా వీరిపై అనర్హత వేటుపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ నియోజక వర్గాల నుంచి 51మంది ఉంటే తెలంగాణ రాష్ట్రంనుంచి 107 మందివరకూ ఉన్నారు. వీరిలో 72మంది నిజామాబాద్ లోక్‌సభ స్థానంనుంచి పోటీచేసినవారే ఉండటం గమనార్హం. 2019లోక్‌సభ, అసెంబ్లీతోపాటు 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలుసహా వివిధఎన్నికల్లో పోటీ చేసినవారున్నారు. ఎన్నికలసంఘం నోటిఫైచేసిన తేదీ నుంచి వీరిపై అనర్హతవేటు అమలుకు వస్తుంది. అత్యధికంగా బీహార్ నుంచి237మంది అభ్యర్థులున్నారు. ఆతర్వాతఉత్తరప్రదేశ్ లో ఇలా వేటుపడిన అభ్యర్థులు 121 మందికిపైగా ఉన్నారు.ఛత్తీస్‌ఘర్, తర్వాత తెలంగాణ, హర్యానా 55మంది అభ్యర్థులపై ఖర్చులు నివేదించని కారణంగా ఈ అనర్హత వేటు పడింది. ఎన్నికల్లో పోటీచేసి ఎమ్మెల్యే అయిపోవాలన్న ఉత్సాహంతో కొందరైతే కొందరు తమ ప్రాంత సమస్యలు పరిష్కరించని కారణంగా ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించాలన్న లక్ష్యంతో పోటీచేసేవారు మరికొంద రుంటారు. ఇదే విధంగా నిజామాబాద్‌లో పసుపుబోర్డు సాధించాలన్నలక్ష్యంతో ఉన్నరైతులే అత్యధికసంఖ్యలో లోక్‌సభకు నామినేషన్లు వేసారు. ఎలాగూ మేం నెగ్గలేదు కదా అని వారులెక్కలు ఇంకెందుకు చెప్పాలని, ప్రచారంలో మేం చేసిన ఖర్చేమీ లేదన్న భావనతో కొందరు ఈ వ్యయ నివేదికలు అందించడం మానేసారు.అనేక పర్యాయాలు హెచ్చరికలు చేసినా మనకెందు కుంటాయిలే అని భావించారు ఇక్కడి రైతు నాయకులు. అయితే మళ్లీవారికి పోటీచేసే ఉద్దేశ్యం లేకపోయినా ఎన్నికల సంఘంమాత్రం వారిపై అనర్హత వేటు వేసింది. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్10(ఎ) ప్రకారం ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లోగా ఖర్చువివరాలు విధిగా ప్రతి అభ్యర్థికూడా అందచేయాల్సి ఉంటుంది.గెలుపు ఓటములతో నిమిత్తంలేకుండా చెల్లుబాటై పోలింగ్‌లో పాల్గొన్న ప్రతి అభ్యర్థి కూడా ఈ వివరాలు విధిగా అందచేయాల్సి ఉంటుంది.ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత మూడు నెలల్లోపు వివరాలు ఇవ్వకపోతే కచ్చితంగా అనర్హతవేటు ఎదుర్కొనక తప్పదు. చట్టంలో ఈఅంశాన్ని స్పష్టంగా నిర్దేశించారు. లోక్‌సభకు పోటీచేసే అభ్యర్థి రూ. 95లక్షలు,అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థి రూ. 40 లక్షలకుమించి ఖర్చు చేయకూడదు. అలాచేస్తే ఆ వివరాలను కూడా ఎప్పటికప్పుడు నివేదించాలి. ఈలోపు ఎలాంటి ప్రచారప్రకటనలు ఇచ్చినా ఆఖర్చు కూడాఅభ్యర్థి ఖాతాలోకే వెళ్లిపోతుంది. అభ్యర్థులు సహజంగానే తప్పుడు లెక్కలు చూపిస్తారని ప్రత్యేకించి చెప్పుకోవాల్సిన పనిలేదు. ఇప్పుడు లోక్‌సభ అభ్యర్థికే 40 కోట్లు ఖర్చుకు పైమాటేనని వినిపిస్తోంది. అలాగే అసెంబ్లీ అభ్యర్థి అయితే కొన్నిచోట్ల 15కోట్లకైనా వెనుకాడటంలేదన్నది ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో వినిపిస్తున్నమాట. అయితే అభ్యర్థులుకూడా తెలివిమీరిపోయారు. లోక్‌సభకు 80 లక్షలలోపు, అసెంబ్లీకి 35లక్షలే ఖర్చుపెట్టామన్న లెక్కలు చూపించేస్తుంటారు.కేసులు నమోదు చేస్తే డబ్బులు పంచే వాళ్లపైనే చేస్తారు. కానీ అభ్యర్థులు తప్పించుకుంటారు. ఈ నేరం కింద ఏడాదికిపైగా జైలు శిక్ష పడే వీలున్నా అభ్యర్థులు మాత్రం ఖర్చుల పరంగా ఎన్నికల సంఘం కళ్లు గప్పేస్తున్నారన్నది నిర్వివాదాంశం.దక్షిణాది రాష్ట్రాల్లో ఈపాత్ర కొంత తక్కువే ఉన్నప్పటికీ ఉత్తరాది రాష్ట్రాల్లో అయితే ఖర్చు లెక్కలకంటే కండబలం ఎక్కువ కనిపిస్తుంది.నేరచరిత్ర ఉన్న అభ్యర్థులే ఎక్కువ కనిపిస్తుంటారు. వీరినుంచి లెక్కలునివేదికలు తీసుకోవడం అంటే ఎన్నికల సిబ్బందికూడా వెనుకంజ వేయాల్సిందే. ఎదురుపడి లెక్కలు అడిగే సాహసం కూడా ఎవ్వరూ చేయరు. అలాంటి ఎన్నికల ప్రజాస్వామ్య వ్యవస్థ అక్కడ నడుస్తుంటుంది. కనీసం ఇప్పటినుంచి అయినా ఎన్నికలకు నియమితులైన అధికారులు ప్రతిసూక్ష్మస్థాయి అంశాన్ని పరిశీలించి ఖర్చుల పరంగా అభ్యర్థులను జవాబుదారి చేయకపోతే భవిష్యత్తులో మరింతగా ఎన్నికల్లో అభ్యర్థులు అవకతవకలకు పాల్పడే ప్రమాదం ఉంటుంది. మొత్తంగా చూస్తే ఎన్నికల సంఘం వేసిన అనర్హతవేటు ఇప్పుడు అభ్యర్థుల కళ్లుతెరిపిస్తుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.



సెక్కర్

ధనం నుండి మిత్రులను సంపాదించడం సులభం. అది లేకుండా మిత్రులను కలిగి ఉండటం గొప్పతనం



బర్ట్రండ్ రస్సెల్

# మితిమీరుతున్న ఊసరవెల్లి వలస రాజకీయాలు

దేశవ్యాప్తంగా జరుగుతున్న అవకాశవాదం అధికార దాహం ఫిరాయింపులకి వలసలకి తెలంగాణలోని పార్టీలు కూడా అతీతం కాకపోవటం శోచనీయం. పార్టీలు కూడా జెండాలు మోసినోళ్లకి కాకుండా జెండాలు కండువాలు మార్చినవాళ్లకి అవకాశాలు ఇస్తున్నంతకాలం ఫిరాయింపులు జరుగుతూనేఉంటాయి.పార్టీలు ఫిరాయించిన వారిపై స్పీకర్లు చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలి అట్లాంటి నాయకులను ప్రజలు కూడా ప్రోత్సహించకుండా ఉంటే కొంతమేరకు ఫిరాయిపులను నిరోధించవచ్చు. ఫిరాయింపులు, వలసలు ప్రజాస్వామ్యాన్ని దాని స్ఫూర్తిని దెబ్బ తీస్తాయనడంలో సందేహంలేదు.పార్టీలు నాయకులు సిద్ధాంతాల ప్రాతిపదికన కాకుండా అవకాశాలు అధికార ప్రాతిపదికన పనిచేసినంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి.



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఈ దశాబ్దకాలం లో రాజకీయ నాయకులు ఒక పార్టీ నుండి మరొక పార్టీలోకి ఫిరాయిస్తుంటే తెలంగాణ రాష్ట్రం కూడా అవకాశవాద అధికార దాహ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ బిజెపి బిఆర్‌ఎస్ మూడు ప్రధాన రాజకీయ పార్టీలు వలసలను ప్రోత్సహిస్తున్నట్లుగానే కనిపిస్తుంది. నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి అధికార దాహంతో అవకాశాలను వెతుక్కుంటూ ప్రతి ఎన్నికలకూ పార్టీలు మారుతూ ఊసరవెల్లులను తలపిస్తున్నారు. పొద్దున ఒక పార్టీలో ఉంటూ సాయంత్రం మరొక పార్టీలో చేరి ఆయారామ్ గయారాంల సంస్కృతి ఉద్యమాల ద్వారా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రానికి కూడా ప్రాకటం రాజకీయాలలో దిగజారిపోతున్న విలువలకి తార్కాణంగా కనిపిస్తుంది. ఒకపార్టీలో ఉన్న నాయకుడికి మరొక పార్టీ ఎంపి లేదా ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడం మరొకవైపు ఏ పార్టీ టికెట్ ఇస్తే నాయకులు ఆ పార్టీలోకి మారటంతో పార్టీలు డ్రామా కంపెనీలుగా నాయకులు డ్రామా నటులుగా మారిపోయినట్లుగా కనిపిస్తుంది.తెలంగాణ లాంటి కొత్త రాష్ట్రంలో ఒక దశాబ్దాపు బిఆర్‌ఎస్ పాలనలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కెసిఆర్ ఇతర పార్టీ నుండి పెద్దఎత్తున వలసలను ప్రోత్సహించారనే చెప్పాలి. 2014 నుండి 2023 వరకు ప్రతిపక్ష పార్టీలకు చెందిన 41 మంది శాసన సభ్యులు, ముగ్గురు లోక్‌సభ సభ్యులు బిఆర్‌ఎస్ పార్టీలోకి ఫిరాయించారు.అంతే కాదు రెండుపర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్‌పార్టీ బిఆర్‌ఎస్ లో విలీనమైందంటే అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ ఫిరాయింపులను ఏస్థాయిలో ప్రోత్సహించారో అర్థమవుతుంది. 2014లో కాంగ్రెస్ టిడిపి బీఎస్పీ సిపిఐ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 23 మంది శాసన సభ్యులు ఇద్దరు ఇండిపెండెంట్ శాసనసభ్యులు బిఆర్‌ఎస్‌లో చేరిపోతే2018 లో గెలిచిన కాంగ్రెస్‌కి చెందిన 12 మంది శాసనసభ్యులు ఇద్దరు టిడిపి కిచ్చెందిన మరొక ఇద్దరు ఇండిపెండెంట్ శాసనసభ్యులు కూడా బిఆర్‌ఎస్‌లోకి ఫిరాయించినారు. 2014 శాసనసభ ఎన్నికలలో ఒక లోక్‌సభ స్థానంతో పాటు 15 శాసనసభ స్థానాలలో గెలిచి 14.7శాతం ఓట్లను సాధించిన టిడిపి వలసల ప్రభావం వలన తెలంగాణలో తన ఉనికినే కోల్పోయిందనే చెప్పాలి. అలాగే 2018 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 19 శాసనసభ స్థానాలలో గెలుపొందితే 12 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన కాంగ్రెస్ పార్టీ ఏకంగా శాసనసభలో ప్రతిపక్షపార్టీ హోదాని మల్లు భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకుడిహోదాని కూడా కోల్పోవాల్సి వచ్చింది. కేసీఆర్ అధికారంలో ఉన్న కాలంలో వలసలు ప్రోత్సహించడమే కాదు పార్టీ ఫిరాయించిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌కి, సబితా ఇంద్రారెడ్డికి మంత్రి పదవులను కట్టబెట్టిన ఉదంతాలను చూసాం. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న ఆ పదిసంవత్సరాలలో అన్ని రాజకీయ ప్రజాస్వామిక విలువలకు తిలోదకాలు ఇచ్చిపార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారనేది వాస్తవం.2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు వివిధపార్టీలు మారిన 21మంది నాయకులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తర్వాత కూడా నాయకులు పార్టీ ఫిరాయింపుల పరంపరం కొనసాగుతుందనే చెప్పాలి. ముఖ్యంగా బిఆర్‌ఎస్ పార్టీ నుండి స్థానిక సంస్థలప్రజా



ప్రతినిధులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిపోయి తమ పదవులను కాపాడుకుంటున్నారు. బిఆర్‌ఎస్ పార్టీకి ఉన్న తొమ్మిది మంది లోక్‌సభ సభ్యులలో లోక్‌సభ సభ్యులు ఐదుగురు పార్టీ మారితే కాంగ్రెస్ పార్టీలోకి ముగ్గురు బిజెపి పార్టీలోకి ఇద్దరు లోక్‌సభ సభ్యులు చేరిపోయినారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అడ్డుపడకపోతే ఇప్పటికేఅనేక మంది బిఆర్‌ఎస్ శాసనసభ్యులు కూడా అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయే వారే. కెసిఆర్‌లాగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించమని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ ద్వారా సంక్రమించిన పదవులకి రాజీనామా చేయకుండా పార్టీ మారే నాయకులను రాళ్లతో కొట్టమని చెప్పిన ముఖ్యమంత్రి తన మాటలకు తాను వ్యతిరేకంగా వ్యవహరిస్తూ బిఆర్‌ఎస్ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్‌ని రాజీనామా చేయించకుండా పార్టీలో చేర్చుకొని సికింద్రాబాద్ లోక్‌సభఅభ్యర్థిగా కాంగ్రెస్‌పార్టీ నుంచి నిలబెట్టడం, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించకుండా కడియం శ్రీహరిని కాంగ్రెస్‌పార్టీలోకి చేర్చుకుంటూ ఇప్పటికే వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా బిఆర్‌ఎస్ నుండి ప్రకటించబడిన కడియం కావ్యని కూడా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని వరంగల్ లోక్‌సభ స్థానం నుండి అభ్యర్థిగా ప్రకటించడం బిఆర్‌ఎస్ పార్టీలో నెంబర్ 2గా ఉన్న కేశవరావుని రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయించకుండా కేశవరావు కూతురైన గద్వాల విజయలక్ష్మిని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవికి రాజీనామా చేయించకుండా కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడం చూస్తుంటే రేవంత్ రెడ్డికూడాకెసిఆర్ బాటలోనే ఫిరాయింపులను ప్రోత్సహించబోతున్నారా అనే అనుమానాలు కలగక మానదు. ఇప్పటికే ప్రతిపక్ష బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన అనేకమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీకి టచ్‌లోకి వెళుతున్నట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో గతంలో మాదిరిగానే బిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీలో విలీనం అవబోతోందా అనే గుసగుసలు రాజకీయ వర్గాలలో వినబడుతున్నాయి.18వ లోక్‌సభ ఎన్నికలలో 12నుండి 14లోక్‌సభ స్థానాలలో గెలవాలనికాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. కాంగ్రెస్ పార్టీ తన లక్ష్యాన్ని చేరుకోవాలంటే బిఆర్‌ఎస్ బలంగా ఉన్న లోక్‌సభ స్థానాలపై అదే విధంగా బిజెపి గెలవాలని ఆశిస్తున్న లోక్‌సభ స్థానాలపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టి ఆ లోక్‌సభ స్థానాల పరిధిలో వలసలను ప్రోత్సహిస్తుంది. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్ల, మెదక్ లోక్‌సభస్థానాలలో కాంగ్రెస్ వలసలను ప్రోత్సహించడానికి కారణం బిఆర్‌ఎస్‌ని ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా గెలవకుండా చేయటంతోపాటు బిజెపిగెలిచే లోక్‌సభ స్థానాల సంఖ్యను తగ్గించటమే కాంగ్రెస్ పార్టీ రాజకీయ ఎత్తుగడ వ్యూహంగా కనిపిస్తుంది. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాలను పరిగణలోకి తీసుకుంటే ఈనాలుగు లోక్‌సభ స్థానాలలో బిఆర్‌ఎస్ బలంగా ఉంది. అలాగే కనీసం రెండు లోక్‌సభ స్థానాలను బిజెపి గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ నాలుగు లోక్‌సభ స్థానాలలో కూడా కాంగ్రెస్ గెలిస్తే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకున్న 12 నుండి 14 లోక్భ స్థానాలలో గెలుపుసాధ్యమయ్యే అవకాశం లేకపోలేదు. వలసలను ప్రోత్సహించడం ద్వారా సికింద్రాబాద్‌లో దానం నాగేందర్ చేవెళ్లలో రంజిత్ రెడ్డి లాంటి బలమైన నాయకులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నిలబెట్టిందనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ వ్యూహం విజయవంతం అయితే అటు బిఆర్‌ఎస్‌ని ఇటు బిజెపిని దెబ్బ తీయొచ్చని కాంగ్రెస్ పార్టీభావిస్తుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న అవకాశవాదం అధికార దాహం ఫిరాయింపులకి వలసలకి తెలంగాణలోని పార్టీలు కూడా అతీతం కాకపోవటం శోచనీయం. పార్టీలు కూడా జెండాలు మోసినోళ్లకి కాకుండా జెండాలు కండువాలు మార్చిన వాళ్లకి అవకాశాలు ఇస్తున్నంత కాలం ఫిరాయింపులు జరుగుతూనే ఉంటాయి. పార్టీలు ఫిరాయించిన వారిపై స్పీకర్లు చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలి అట్లాంటి నాయకులను ప్రజలు కూడా ప్రోత్సహించకుండా ఉంటే కొంతమేరకు ఫిరాయిపులను నిరోధించవచ్చు. ఫిరాయింపులు, వలసలు ప్రజాస్వామ్యాన్ని దాని స్ఫూర్తిని దెబ్బతీస్తాయి అనడంలో సందేహం లేదు. పార్టీలు నాయకులు సిద్ధాంతాల ప్రాతిపదికన కాకుండా అవకాశాలు అధికార ప్రాతిపదికన పనిచేసినంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి. •

# జనాభాలో పెద్ద నగరాలు మనవే

ఐ.ప్రసాదరావు

ప్రపంచ జనాభా పరంగా 2100 సంవత్సరం నాటికి టాప్‌టెన్ నగరాల్లో మనదేశానికి చెందిన మూడు నగరాలు మొదటి, ద్వితీయ, ఐదోవ స్థానంలో నిలుస్తాయని 'ది యునైటెడ్ నేషన్స్ వరల్డ్ అర్బనైజేషన్ ప్రాస్పెక్ట్స్ (డబ్ల్యు.యు.పి) తెలిపింది. 2100 నాటికి 4.24కోట్ల జనాభాతో 'ముంబై' మొదటి స్థానంలో ఉంటుంది అని ద్వితీయ స్థానంలో 3.62 కోట్ల మంది జనాభాతో న్యూఢిల్లీ ఐదవ స్థానంలో 3.3 కోట్ల జనాభాతో కోల్‌కతా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా 'ది నేషనల్ సెంటర్ ఫర్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్' కూడా ప్రస్తుత అర్బనైజేషన్ జనాభా నిష్పత్తి ప్రకారం పెరుగుతున్న మౌలిక సదుపాయాలు, వాతావరణ మార్పులు, జాతీయ జనన, మరణాలు, వివిధ ట్రెండ్స్ ప్రకారం సర్వే జరిపి రాబోయే 2100 సంవత్సరం నాటికిపై మూడు నగరాలు పైన పేర్కొన్న స్థానాల్లో కొనసాగుతాయి అని పేర్కొంది. డబ్ల్యూయుపి, యన్‌సిఏఆర్ సంయుక్తంగా మరికొన్ని దేశాల్లో కొన్ని నగరాల జనాభా ఈవిధంగా ఉంటాయి అని తెలిపారు. అర్బన్ రూరల్ సంబంధాలు, మహిళల ఫెర్టిలిటీ, మైగ్రేషన్, విద్యాస్థాయి వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని వివిధ నగరాల్లో పెరిగే జనాభాను అంచనా వేశారు. 2100 నాటికి మన పొరుగుదేశమైన బంగ్లాదేశ్ రాజధాని ఢాకా 3.52 కోట్ల జనాభాతో తృతీయ స్థానంలో, కాంగోకు చెందిన కిన్హాసా 2.5 కోట్లతో, నాలుగోస్థానంలో లాగోస్, టోక్యో 3.26 కోట్లు, పాకిస్థాన్ రాజధాని కరాచీ 3.17 కోట్లు, న్యూయార్క్ 2.48 కోట్లు, మెక్సికో సిటీ 2.43 కోట్ల మందితో మొత్తం ప్రపంచంలో వివిధ దేశాల్లో ఉండే పదినగరాలు విపరీత జనాభాతో ఉండబోతున్నాయని తెలిపారు. సౌత్ ఆసియా ప్రాంతంలో జనాభా స్థిరంగా కొనసాగుతుందని, సబ్‌సహారా ప్రాంతంలో పెరుగుతూ ప్రస్తుతం 2010 నాటికి ఉన్న ప్రముఖ 101నగరాల్లో జనాభాలో ఏడు నగరాలు పెద్దవిగా ఉండగా, 2100 నాటికి 30నుంచి 38 నగరాలు జనాభా పరంగా పెద్ద నగరాలుగా నిలిచే అవకాశంఉందని అంచనా వేస్తున్నారు. ఈ విధంగా ప్రపంచ వ్యాప్తంగా కొన్ని నగరాల్లో జనాభా పెరగడానికి ప్రధాన కారణాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాలు, విద్య,వైద్య సౌకర్యాలు, వాతావరణం మార్పులు, ఆధునిక సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు పట్టణాలకు వలసపోవడమే అని తెలిపారు. అర్బనైజేషన్ నగరీకరణ పట్టణీకరణ వలన ఇప్పటికే ప్రజలు అనేక అనారోగ్యాలకు గురిఅవుతున్నారు. మనదేశ రాజధాని ఢిల్లీయే మన అందరికీ ప్రత్యక్ష సాక్ష్యంగా కనపడుతుంది. కాలుష్యం, ఇంటి కొరత, మంచినీరు ఇక్కట్లు, ట్రాఫిక్ జామ్, రకరకాల నేరాలు యాక్సిడెంట్స్‌తో పట్టణ జనాభాఅతలాకుతలం అవుతోంది. భద్రత,రక్షణ కొరత వెంటాడుతూనే ఉంది.ముఖ్యంగా ఇప్పటికే మన భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిన దేశంగా రికార్డులో నమోదైంది.అనేక సమస్యలతో తబ్బిబ్బు అవుతుంది.కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తులో అర్బనైజేషన్ అంచనాలను ఇప్పుడే శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషణ చేస్తూ, భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి. •



# యువ ఓటర్ల మొగ్గు ఎటువైపు?



మేకిరి దామోదర్

మనదేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. ఈ ఎన్నికలలో సుమారుగా 97కోట్ల మంది ఓటర్లు, 10.5లక్షల పోలింగ్ కేంద్రాలు, 55 లక్షల ఈవీఎంలు,కోటిన్నర మంది సిబ్బంది ఈ ప్రజాస్వామ్య క్రతువులో పాల్గొనాల్సి ఉంది.ప్రజల వలన,ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజాస్వామ్యంలో జరిగే ఈ మహా క్రతువులో రాజకీయపక్షాలు, ఎన్నికల సంఘం, ప్రజా మీడియా,ఎలక్షన్ ప్రక్రియలో పాల్గొనే అధికారులు, అందరికంటే ఎక్కువగా 'ఓటర్లు' నిజాయితీగా ఆత్మపరిశీలన చేసుకోవలసిన సందర్భం ఇది పరస్పర దూషణలు, తిరస్కారాలే నయాఎన్నికల ప్రచార సరళిగా మారినవేళ తమ ప్రాధాన్యాల ప్రాతిపదికన ఏ పార్టీకి ఓటు వేయాలనో ప్రజలే నిర్ణయించుకోవలసి ఉంది.ప్రధాన రాజకీయ పార్టీలు ఓటు బ్యాంక్ పథకాలను రూపొందిస్తూ మేనిఫెస్టోలను వండి వార్చుచున్నాయి. ఏ పార్టీకి ఆ పార్టీ 'గ్యారంటీ'ల పేరుతో ప్రజల ముందుకు వస్తున్నాయి. మనదేశంలోని యువ ఓటర్లు, మహిళా ఓటర్లకు గాలంవేసి ఆకర్షించేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. కేంద్రంలో అధికార పీఠం దక్కించుకోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలు రెండు కూటములుగా ఏర్పడినాయి. ఎన్డీఏ కూటమికి బిజెపి, ఇండియా కూటమికి కాంగ్రెస్ పార్టీలు నాయకత్వం వహిస్తున్నాయి. ఎన్నికలు చేరువవుతున్నవేళ శాయశక్తుల తమ తమ శక్తిసామర్థ్యాలను ఉపయోగించి అధికారంలోకి రావాలని చూస్తున్నాయి. ఎన్డీఏ కూటమి సబ్సిడీలు పథకాలకు మోడీ గ్యారంటీ అంటూ, ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ యువతకు ఐదు గ్యారంటీల హామీ ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటున్నాయి. అలాగే నిరుద్యోగులకు నెలకు రూ.8,500 స్టైఫండ్‌తో సంవత్సరం పాటు అప్రెంటీస్ షిప్ అందిస్తామంటుంది. నియామక ప్రక్రియలో పారదర్శకత, సామాజిక భద్రత కల్పిస్తాం అంటున్నారు. ఐదువేల కోట్ల రూపాయలతో యువరోష్నీ పేరిట జాతీయ నిధిని ఏర్పాటు చేసి, ప్రతి జిల్లాలో స్టార్టప్ల ఏర్పాటు,సైనిక దళాలలో నియామకాల కోసం మూడు సంవత్సరాల కాంట్రాక్ట్ పద్ధతిని 'అగ్నివీర్' పథకాన్ని రద్దు చేస్తాం అంటున్నారు. ఎన్నికల ప్రణాళికలో నిరుద్యోగ నిర్మూలనపై ప్రధాన దృష్టిసారించినట్లు ఈ హామీలను బట్టి అర్థమవుతుంది. ఉపాధి, ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత విదేశాలకు వలసవెళ్లడం నివారించబడాలనే ఉద్దేశం కనిపిస్తుంది. బతుకు దెరువు కోసం ప్రాణాలకు తెగించి వివిధ దేశాలలో యుద్ధం సమయాల్లో యుద్ధభూమికి వెళ్లేందుకు సైతం యువత సిద్ధమవుతుండడం చూస్తుంటే దేశంలో నిరుద్యోగం తీవ్రత ఎంతగా పెచ్చరిల్లిందో



తెలియ జేస్తుంది. ప్రభుత్వానికి ఇదొక ప్రమాద హెచ్చరిక లాంటిది. ఇలా దేశంలో నిరుద్యోగం నానాటికీ పెరిగిపోవడంపై ప్రపంచ నివేదికలు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం 2022లో భారత్‌లోని యువతలో నిరుద్యోగం 23.22శాతంగా ఉంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్ల కంటే అది ఎక్కువ, 2022లో దేశంలోని యువతలో నిరుద్యోగరేటు 45.4%గా ఉందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ అంచనా వేసింది. దేశంలో నిరుద్యోగ రేటు(7.5%)కంటే ఇది ఆరు రెట్లు అధికం ప్రభుత్వ నివేదిక కూడా నిరుద్యోగ సమస్యను ఎత్తిచూపుతుంది.పట్టణ ప్రాంతాలలో 15-29 సంవత్సరాల మధ్య వయసున్న యువతలో నిరుద్యోగరేటు 17.3% ఉన్నది పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే(2023 జులై -సెప్టెంబర్) తెలిపింది. అధికారిక నిరుద్యోగ రేటు 6.6% కంటే ఇది మూడురెట్లు ఎక్కువ. అలాగే గత సంవత్సరం ఆగస్టులో విడుదలైన లోకనీతి సిఎస్‌డి ఎస్ సర్వే ప్రకారం 15-34సంవత్సరాల మధ్య వయస్సు భారతీయుల్లో 36% మంది తమను వేధిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగమే అని తెలిపారు. నిరక్షరాస్యుల్లో 27% నిరుద్యోగం ఉంటే, పట్టభద్రులు ఆపై విద్యను అభ్యసించిన వారిలో అది40శాతంగా ఉంది. ఈ సంవత్సరం కొత్తగా ఓటర్లుగా పేర్లను నమోదుచేసుకొని తొలిసారి ఓటువేస్తున్న యువతపై అన్నిపార్టీలు దృష్టి కేంద్రీకరించాయి.పశ్చిమబెంగాల్‌లో 1.13మిలియన్లు, ఒడిస్సాలో 0.75మిలియన్లు, మహారాష్ట్రలో 1.02 మిలియన్లు,కేరళలో 0.17మిలియన్లు, బీహార్‌లో 0.78 మిలియన్లు, ఆంధ్రప్రదేశ్‌లో 0.53 మిలియన్లు, కర్ణాటకలో 1.03మిలియన్లు, తమిళనాడులో 0.53 మిలియన్ల మంది ఓటర్లు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. దీన్నిదృష్టిలో పెట్టుకొని ఇరు కూటములు తమప్రచారంలో యువతపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, వారిపై వరాల జల్లుకురిపిస్తున్నాయి. కానీ నిరుద్యోగ సమస్యతో విసిగి వేసారిన యువత దేశంలో అనేకచోట్ల,అనేక రూపాల్లో నిరసన కార్యక్రమాలుచేపట్టాయి. పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి. వీటిఫలితంగా నిరుద్యోగ సమస్య ప్రభుత్వం దృష్టికివచ్చింది.ఏకంగా నిరుద్యోగులు పార్లమెంటు ముందే ప్రభుత్వందృష్టికి వచ్చేలా అనేక నిరసలు, ఆందోళనకు దిగినారు.ఇలా దేశంలో నిరుద్యోగమే ప్రధాన సమస్యగా మారి యువత జీవితాలు 'రెంటికి చెడ్డ రేవడిలా' మారుతున్నాయి. ఒకవైపు దేశంలో అధిక ధరలు, ఇంధన ధరలలో బతుకుగడవడమే కష్టంగా మారుతున్నది. దేశంలో పేదరికం,అసమానతలు, నిరుద్యోగం ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని అనేకసర్వేలు హెచ్చరిస్తున్నాయి.పాతికేళ్ల లోపు పట్టభద్రులు 42% నిరుద్యోగులేనని అజీమ్ ప్రేమ్‌జీ ఈ విశ్వవిద్యాలయం నివేదించింది. ఈ ఆర్థిక అసమానతల్లో ఇండియా అమెరికానే మించిపోయిందన్న విశ్లేషణలు ఉన్నాయి. నిత్యావసరాల ధరలదెబ్బకు సగటు జీవితాల ఇంటి బడ్జెట్ తలకిందులౌతున్నది. ఈ పరిస్థితుల్లో రైతులు, మహిళలు, యువత, నిరుపేదల ఓట్లే లక్ష్యంగా రెండు కూటములు గ్యారెంటీల పేర్లతో ముందుకు వస్తున్నాయి. సమాజంలోని భిన్నవర్గాలకు న్యాయం చేస్తామంటూ ముందుకు వస్తున్నాయి.ఇలా ఓట్లు పొందుటకు ప్రచార ఆర్భాటాలు, హామీలు, తాయిలాలతో వస్తున్న పార్టీల గతం, వర్తమానం బేరీజు వేసుకొని ఓటర్లు విచక్షణతో స్పందించాల్సిన తరుణమిది.భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రాథమిక హక్కుల గురించి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి. •

# ప్రజావాక్కు



## విస్తరిస్తున్న మాదక ద్రవ్యాలు

ఒకప్పుడు పాశ్చాత్య దేశాలకు మాత్రమే పరిమితమైన మాదకద్రవ్యాల విషసంస్కృతి ఇప్పుడు భారతదేశంలోనూ వేళ్లూనుకుని నలుమూలలకు విస్తరిస్తుండడం బాధాకరం. ప్రతిరోజూ దేశంలో ఏదో ఒక మూల ఎవరో ఒకరు మాదకద్రవ్యాలకు బలయ్యారని, భారీ ఎత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారని పత్రికల్లో వార్తలు రావడం సర్వసాధారణమైపోయింది. లక్షల కోట్ల విలువైన 25వేల కిలోల మాదకద్రవ్యాలు విశాఖపోర్టుకు దిగుమతి అయ్యాయన్న వార్త ఈ విష సంస్కృతి తెలుగు రాష్ట్రాల్లోనూ వ్యాపించిందన్న సత్యాన్ని రుజువు చేస్తోంది. ఒకప్పుడు రహస్య ప్రదేశాల్లో గుట్టుగా సాగిన మత్తుమందుల విక్రయం ఇప్పుడు విచ్చలవిడిగా బహిరంగంగానే జరుగుతోంది అన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## నీటిని పొదుపుగా వాడుకోవాలి

వేసవికాలం సమీపిస్తున్న వేళ ఇప్పటికే ఎండలు తీవ్రమైనవి. ఇంకా ఏప్రిల్, మే నెలలో ఎండలు విపరీతంగా ఉండవచ్చు అని వాతావరణశాఖ తెలుపుతుంది. ఈ సంవత్సరం వర్షపాతం తక్కువ ఉండటంతో భూగర్భజలాలు సంపూర్ణంగా నిండలేదు. నేడు బోరుబావులు ఎండిపోతున్నాయి. వివిధ రాష్ట్రప్రభుత్వాలు నీటి సమస్య ఎదుర్కొంటున్నాయి. పట్టణ గ్రామ ప్రాంతాలలో సైతం ట్యాంకర్ల ద్వారా నీళ్లు తెప్పించుకుంటున్నారు. పశుపక్షాదులుసైతం తాగునీరుకై ఇబ్బందులు పడుతున్నాయి.వ్యవసాయానికి అయితే మొత్తానికే నీళ్లు అందడం లేదు. వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలి.

- మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

## కమ్ముకుంటున్న యుద్ధమేఘాలు

చైనా తైవాన్ దేశాలపైన యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. మరోవైపు చైనా తన పక్క దేశంపైన ఆధిపత్యం వహించాలి అని చూస్తున్నది. అందువల్ల సెమి కండక్టర్ చిప్ సప్లై చైన్ దెబ్బతింటుంది. అంత మాత్రమే కాదు అరుణాచల్‌ప్రదేశ్ లాంటి తూర్పు సరిహద్దుల్లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంటుంది. ఇదిభారత్‌కి భౌగోళికంగా ఇబ్బందికరంకూడా.ప్రపంచంలోని నాణ్యమైనచిప్‌లలో90శాతం తైవాన్ దేశం నుండి మాత్రమే వస్తాయి.

-భారత అవినాష్, జనగామ

## మృత్యువాత పడుతున్న కూలీలు

ప్రస్తుత కాలంలో వరినాట్లు, మిరపతోటలు వివిధ పంటలకు సంబంధించిన వ్యవసాయ పనులకు సమయం ఆసన్నమైంది. ఈ కాలంలో రెక్కాడితే కానీ డొక్కాడని జీవితాలను గడుపుతూ నిరుపేద ప్రజలు తమగ్రామాల్లోని వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. బతుకుదెరువు కోసం ఎక్కువ కూలీ డబ్బులకు ఆశపడి తమ చుట్టుపక్కల గ్రామాలకు ఆటోలు,టాటా ఏసిలు, టాటా మ్యాజిక్ మొదలైన వాహనాలలో కూలీపనుల నిమిత్తం వెళ్తున్నారు. కొన్నిసార్లు మండలాలను సైతం దాటి 50 లేదా 60 కిలోమీటర్ల దూరంలో ఉన్నగ్రామాలకు కూలీ కోసం వెళ్తున్నారు. ఈ తరుణంలో వాళ్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలలో లెక్కకుమించి మందితో పలుప్రధాన రహదారుల వెంట ప్రయాణం చేస్తున్నారు. రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఆర్థిక అంతరాలు

కొంతమంది ప్రపంచ స్థాయి ఆర్థికవేత్తల అభిప్రాయం ప్రకారం భారత్‌లో నేడు ఆర్థిక అంతరాలు బ్రిటీష్ వారి పాలనలో కన్నా ఘోరంగా ఉన్నాయి. గణాంకాల ఆధారంగా వారు చెప్పిన విషయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో సంపద సృష్టి బాగానే జరుగుతున్నా, అతికొద్దిమంది చేతిలోనే కేంద్రీకృతమవుతుంది. దేశసంపదలో 44శాతం ఒక్కశాతం ధనికుల చేతిలో ఉంది. ఆ ఒక్క శాతంమంది జాతీయ ఆదాయంలో 22 శాతం మేరకు పొందుతున్నారు. యాభైశాతం ప్రజలు జాతీయ ఆదాయంలో 15 శాతానికి మించి పొందలేకపోతున్నారు. అంటే జాతీయ ఆదాయంఎంత పెరిగినా జనాభాలో సగం మందికి దక్కేది అందులో 15 పైసల వాటానే. ఇలా అసమానతలు పెరగడానికి ఇప్పటి ప్రభుత్వ విధానాలే కారణం.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం జిల్లా

## కాల్పుల విరమణ ఆగేటట్లు లేదు

ఇజ్రాయెల్ చేస్తున్న దాడిలో ఎంతో మంది బలైపోతున్న, గాజ స్మశాన వాటికను తలపిస్తున్న హమాస్ అంతమే మా లక్ష్యం అనే ధోరణిలో ఇజ్రాయెల్ ఉంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కాల్పుల విరమణకు మొజాంబిక్ తీర్మానం చేయగా చాలా అరబిక్‌దేశాలు హర్షం వ్యక్తంచేశాయి.ఇందులో ఐదుశాశ్వత సభ్య దేశాలు.మిగిలినవి తాత్కాలిక సభ్యదేశాలు. ఈ తీర్మానానికి 14దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. అమెరికా ఓటు వేయక, మిన్నకుండిపోయింది. దానితో తీర్మానం నెగ్గింది.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## భూ కబ్జారాయుడు బొల్లాను తరిమికొట్టాలి: జీవీ

వినుకొండ,మార్చి31,ప్రభాతవార్త: పట్టణంలోని 1వ వార్డు సిద్ధార్ధనగర్‌కు చెందిన 29 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్ధి జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు పార్టీలో చేరిన వారికి తెదేపా కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ



సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లా విచ్చలవిడిగా రౌడీయిజం చేసి భూ కబ్జాల ద్వారా కోట్లు దోచుకున్నాడన్నారు. కబ్జారాయుడు చేతుల్లో నుంచి వినుకొండను కాపాడుకోవాలని లేదంటే వినుకొండ ప్రాంతంలో ఫ్యాక్షనిజం పెచ్చుమీరుతుందన్నారు. బొల్లా వైఖరి నచ్చక ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తెదేపాలో చేరుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధికి సిఎం జగన్ కృషి: ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త : దివ్యాంగులకు సంక్షేమం, అభివృద్ధి చేతల్లో చేసి చూపిన గొప్ప ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర దివ్యాంగుల వైకాపా అధ్యక్షులు బందెల కిరణ్‌రాజ్, రీజనల్ కోఆర్డినేటర్ కొమ్మిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పల్నాడు జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి, నాయకులు మన్నేపల్లి అశోక్, బాణాల గోపి, షేక్.సైదా, గుంటూరు అంజయ్యలు



ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గడిచిన 50 నెలలకు పైగా వైకాపా చేసిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు. ప్రత్యేకంగా దివ్యాంగుల కోసం పెన్షన్ పెంపు వంటివి తెలియజేశారు. గతంలో వచ్చిన నాయకులు, ముఖ్యమంత్రులు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను ఎవరూ అమలు చేయలేదన్నారు. సిఎం జగన్ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక అవకాశాలను దివ్యాంగులకు కల్పించారని వారు తెలిపారు. అదే విధంగా వాలంటీర్ వ్యవస్థలోనూ, ఇతర రంగాలలోనూ దివ్యాంగులకు వైకాపా ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందన్నారు. గతంలో దివ్యాంగులు పెన్షన్ తీసుకోవాలంటే నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేయాల్సి వచ్చేదన్నారు. కానీ ఇప్పుడు నేరుగా వాలంటీర్లు 1వతేదీనే వారి ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ అందిస్తున్నారన్నారు. సిఎం వై.ఎస్.జగన్ చేసిన గొప్ప మేళ్ళు దివ్యాంగులకు సంబంధించి అనేకం ఉన్నట్లు వారు తెలియజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకుంటామని దివ్యాంగుల అసోసియేషన్ నాయకులు తెలిపారు.

## నేడు హజరత్ అలీ జెండా గంధ మహోత్సవం అన్నదానం



ఎ కొండూరు, మార్చి 31, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ చీమలపాడు షరీఫ్‌లో హుజూర్ హజరత్ సర్కార్ మౌలా ఇబ్నె అబితాలిబ్ కరమల్లా హు వజ్‌హుల్ కరీం (ర.అ.) వారి జెండా గంధ మహోత్సవం ఏప్రిల్ 1న సోమవారం రాత్రి 7 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ పీఠాధిపతి అతావుల్లా బాబా వారి ఆధ్యాత్మిక వారసుడు పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి దర్బార్ అండ్ దర్గా షరీఫ్‌లో కులమతాలకతీతంగా లంగర్ షరీఫ్ మహాదివ్య అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా తెలిపారు.

## ఆధ్యాత్మిక ధార్మిక సమాజసేవా కార్యక్రమాలు

ఎ కొండూరు, మార్చి 31, ప్రభాతవార్త : మాతృభూమికి సేవ చేయాలనే ఎంతో తపన కలిగిన ప్రవాస భారతీయుడు ఎన్నారై బొప్పన్న మహినాథ్ చౌదరి (విజయవాడ) ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు



నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో ఆధ్యాత్మిక, ధార్మిక సేవా కార్యక్రమాలతో పాటు సమాజ సేవా కార్యక్రమాలకు లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ సేవా కార్యక్రమాల్లో బొప్పన మహినాథ్ దూసుకుని వెళుతున్నారు. ఎ కొండూరు మండలంలో చీమలపాడు, ఇంకా ఇతర పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో వివిధ హిందూ దేవాలయాలకు క్రైస్తవ మత చర్చిలకు తన వంతు ఆర్ధికంగా సాయం చేస్తూ ప్రార్ధించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడిని నిజం చేస్తూ తనవంతు సేవా కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అన్ని విధాల శోభను తీసుకొని వచ్చి ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పాదుకొల్పడం, ఎంతో స్వార్ధంతో కూడి ఉన్న నేటి సమాజంలో తాను సంపాదించిన సొమ్ములో ఎంతో కొంత పేద ప్రజలకు వెచ్చించి నిస్వార్ధ సేవ చేస్తూ స్వార్ధపరులకు కొంత ఆలోచన మహినాథ్ చౌదరి (ఎన్.ఆర్.ఐ) రేకెత్తించడం ముదవాహం. ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో క్రైస్తవుల ఈస్టర్ సందర్భంగా సిఎస్ఐ చర్చిలో ఆదివారం తెల్లవారుజామున సిఎస్ఐ చర్చి ప్యారిస్ పాస్టర్ సుభాకర్‌కు 20కేజీల కేక్‌ను అందచేయగా కల్వరి సియోను ప్రార్ధన మందిరం పాస్టర్ కొచ్చర్ల విజయరావు ప్రత్యేక ప్రార్ధన జరిపారు. ఈ కార్యక్రమంలో మేకల రామారావు (జాన్) జంగా కిషోర్, స్టాలిన్, సంఘపెద్దలు, శంకర్ తిరుపతిరావు, రవిచౌదరి పాల్గొని ఎన్నారై బొప్పన మహినాథ్ సేవలను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## 'సూపర్ 6 పథకాలతో ప్రజల మహిళల జీవితాల్లో వెలుగులు'

ఎ కొండూరు, మార్చి 31, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు మినీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ 6పథకాలను బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సంక్షేమ



పథకాలు పేద ప్రజల మహిళల, నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగు నింపుతాయని ఎ కొండూరు మండల టిడిపి ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో మండల పార్టీ ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులతో నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి మహాశక్తి తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, అన్నదాత రైతులకు ఆర్ధిక సాయం, ఇంటింటికి మంచి నీటి సరఫరా పేదలను సంపన్నులు చేయడం బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం నిరుద్యోగులకు యువగళం నిది నుండి నిరుద్యోగ భృతి అందచేయడం వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులు, నాయకులు కరపత్రాలను అందచేస్తూ రాష్ట్రం బాగుపడాలంటే టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రావాలని, సైకిల్ గుర్తుపై తమ ఓట్లు వేసి గెలిపించి చంద్రబాబు సిఎం కావాల్సిన చారిత్రక అవసరాన్ని కృష్ణారెడ్డి వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ముదిగొండ్ల సాయికృష్ణ, గ్రామ టిడిపి ప్రెసిడెంట్ కుప్పాల శ్రీనివాసరావు, కొప్పుల లక్ష్మీనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ మరీదు చెన్నకృష్ణ, బూత్ కన్వీనర్ ఒంటేరు రామారావు, తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి మాదాసు సాయిరామ్ జనసేన పార్టీ తిరువూరు నియోజకవర్గ సమన్వయ కర్త మనుబోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సులో రూ.4.90 లక్షలు పట్టివేత

ఎ కొండూరు, మార్చి 31, ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై చల్లాకృష్ణ విజయవాడ-తిరువూరు జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా తిరువూరు నుండి విజయవాడ వైపు వెళుతున్న ఎపి16 టిజి 6325 ఎపిఎస్ఆర్‌టిసి ఎక్స్‌ప్రెస్ బస్సులో రూ.4.90లక్షల నగదు పట్టుబడినట్లు ఎస్సై చల్లా కృష్ణ ఆదివారం మీడియాకు తెలిపారు. ఈ నగదు బస్సులో ప్రయాణిస్తున్న కోట సంగమేశ్వరరావు అనే వ్యక్తి నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఈ పట్టుబడిన నగదుకు సంబంధించి సరైన ఆధారాలు (బిల్లులు) చూపించని కారణంగా స్వాధీనం చేసుకుని ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌కు అప్పగించినట్లుగా పోలీస్ ఫ్లయింగ్ స్క్వాడ్ సంయుక్తంగా సంబంధిత నగదును తిరువూరు సబ్ ట్రెజరీలో డిపాజిట్ చేసినట్లు ఎస్సై చల్లాకృష్ణ ఆదివారం మీడియాకు తెలిపారు.

# అమరావతి వార్త

## దమ్ముంటే చూసుకుందాం రండి: ఎమ్మెల్యే 'బొల్లా' హెచ్చరిక



వినుకొండ,మార్చి31,ప్రభాతవార్త: ఓటమి భయంతో తెదేపా నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని దమ్ముంటే చూసుకుందాం రండి అంటూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదివారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెదేపా నాయకులు జీ.వీ, మక్కెన, కృష్ణదేవరాయులుపై బొల్లా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనను తమ ఎంపి అభ్యర్ధి అనిల్‌కుమార్ యాదవ్‌ను ఇష్టమొచ్చినట్లు ఉద్దేశ్యపూర్వకంగా అసభ్య పదజాలంతో దూషిస్తుంటే సహించేది లేదన్నారు. అంబోతులు, కుక్కలు అని మాట్లాడటం తెదేపా నీచత్వానికి నిదర్శనమన్నారు. తాము కూడా మాట్లాడాలనుకుంటే అంతకంటే ఎక్కువే మాట్లాడగలమని హెచ్చరించారు. తమకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయని అలాంటి దిగజారుడు మాటలు, విమర్శలు చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు. ఎన్నికల్లో గెలవడానికి దిగజారి మాట్లాడుతున్న తెదేపా నేతలకు ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో తీవ్రంగా నష్టపోయిన అన్నివర్గాలు

# రాష్ట్రానికి పట్టిన శని మే 13న వదిలిపోతుంది

**-బాపట్లను టూరిజం హబ్‌గా మారుస్తాం:**
**-ఆక్వా, హార్టికల్చర్‌ను అభివృద్ధి చేస్తాం**
**బాపట్ల 'ప్రజాగళం'లో చంద్రబాబు**

బాపట్ల,మార్చి31,ప్రభాతవార్త: రాష్ట్రంలో తెలుగుదేశం, బిజేపి.జనసేన మూడు పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడింది మా కోసం కాదని రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసమేనని వ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బాపట్ల జిల్లా బాపట్లలోని అంబేద్కర్ సెంటర్‌లో అదివారం సాయింత్రం ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిగా పాల్గొని ప్రసంగించారు.మూడు పార్టీ కూటమితో ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలకు అభిమానులు,పార్టీ కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.సాయింత్రం 5 గంటలకు రావల్సిన బాబు 7 గంటలకు వచ్చినా ప్రజలు అబిమానులు భారి సంఖ్యలో ఆయన కోసం వేచి బాబుకు బ్రహ్మరదం పట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు నాయుడు ప్రజలను ఉద్ధేశించి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పాటు రాష్ట్రాన్ని,రాష్ట్ర ప్రజలకు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసి తన ఇష్టానుసారంగా పాలన సాగించిన నాయకుడు వైఎస్ జగన్ అని ఆన్నారు. రాష్ట్ర ప్రజలు సైకో



పాలనలో విసిగి వేసారిపోయారన్నారు. సైకో పాలన పోవాలంటే బాబు మరళా రావాలన్నారు. జగన్ పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచడంతో పాటు ,నిత్యావసర వస్తువుల ధరలను అకాశాన్ని తాకే విధంగా పాలన చేసినవ వ్యక్తి జగన్ అన్నారు. రాష్ట్రంలో విధ్వంసం చేసి దొంగ జగన్ చరిత్ర హీనుడుగా మిగిలిపోయాడన్నారు. రాష్ట్రంలో రూ. 13లక్షల కోట్ల అప్పులు తెచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. అ అప్పులన్ని మీ మీదనే పడతాయనే విషయాన్నితెలుసుకోవాలన్నారు. రాష్ట్రానికి రండు కళ్ల వంటివి అమరావతి,పోలవరం ప్రాజెక్టు అని వాటిని సర్వనాశనం చేసాడన్నారు. పోలవం పూర్తయితే గోదావరి,కృష్ణ, ప్రతి ఏకరాకు సాగు నీరు అందించాలన్నదే తన సంకల్పం అని అన్నారు. రాజదాని అమరావతిలో 50వేల ఎకరాలు రైతులు స్వచ్ఛందంగా తన పై నమ్మకంతో ఇస్తే వాటిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడన్నారు. లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతుంటే ఇష్టాను సారంగా పాలన సాగించాడన్నారు. మద్యపాన నిషేదం అని చెప్పిన జగన్ పేద ప్రజల బలహీతను గుర్తించివారి జీవితాలతో అడుకున్నాడన్నారు. మద్యపానం నిషేదం చేయక పోగా నాసిరమైన మందును అందించి అంతా తమ సొంత బ్రాండ్లను బూమ్ బూమ్ వంటి మద్యాన్ని ధరలను పెంచి రాష్ట్రంలో ఏరులై పారించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారన్నారు. రూ.60 లు ఉన్న మద్యం క్యాటర్‌ను రూ. 200 చేశాడన్నారు. మద్యం షాపులలో అన్‌లైన్ పేమెంటులు >> 6





## లోకేష్ సమక్షంలో జోరుగా టిడిపిలోకి చేరిక

మంగళగిరి, మార్చి 31,ప్రభాతవార్త : మంగళగిరిని దేశంలోనే నెంబర్-1 తీర్చిదిద్దుతానంటున్న యువనేత లోకేష్ సంకల్పానికి నియోజకవర్గం నలుమూలల నుంచి అనూహ్య స్పందన లభిసు ్తంది.పలువురు ముఖ్యనేతలు అధికార వైసీపీని వీడి టిడిపిలో చేరుతున్నారు.తాడేపల్లి,మంగళగిరి పట్టణం,మంగళగిరి రూరల్,దుగ్గిరాల ప్రాంతాల నుండి సుమాఉ




130కుటుంబాలు ఆదివారం లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరాయి.వీరికి లోకేష్ పసుపుకండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో కె.ఆర్.కొండూరుకు చెందిన అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎస్‌కె జానీ భాషా,సెక్రటరీ ఎస్‌కె మస్తాన్ వలి,సభ్యులు ఎస్‌కె ఖాజా,ఎస్‌కె సయ్యద్,బాబులా,ఎస్‌కె గాలి సాహెబ్‌తో పాటు 30కుటుంబాలు,తాడేపల్లి పట్టణానికి చెందిన సిహెచ్ తాతారావు,ఎస్.కాళిదాసు,వంగా దేవతో పాటు50కుటుంబాలు,మంగళగిరి పట్టణం,రూరల్ నుంచి బాప్టిస్టు పేటకు చెందిన కాలికోట శివ,24వ వార్డుకు చెందిన గొట్టెముక్కల మురళీ,ఆత్మకూరుకు చెందిన బెల్లంకొండ అరవింద్,బండ్లపల్లి వెంకటేష్ తో పాటు మరో 50కుటుంబాలు టిడిపిలో చేరాయి.కొత్తగా పార్టీలో చేరిన వారందరికీ లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## సహకరించండి...సమస్యలు పరిష్కరిస్తా: అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, మార్చి 31,ప్రభాతవార్త: ఇప్పటి వరకు ఎంతో మంది ఎమ్మెల్యేలను చూశారు...ఒక్కసారి అవకాశం ఇవ్వండి...సహకరించండి...మీ సమస్యలు పరిష్కరిస్తా...అంటూ వైకాపా అసెంబ్లీ అభ్యర్ధి అంబటి మురళీకృష్ణ పట్టణంలోని వివిధ వ్యాపార సముదాయాల్లో పర్యటించి అభ్యర్ధించారు. పొన్నూరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, దీన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు



అవకాశం ఇవ్వాలని పలువురు ఆర్యవైశ్యులను కలిసి అభ్యర్థిం చారు. తనకు అవకాశం ఇస్తే అన్ని వర్గాలకు మేలు జరిగే విధంగా చూస్తానన్నారు. రాష్ట్రా భివృద్ధి ఒక్క జగన్మోహనరెడ్డి వల్లే సాధ్య మవుతుందని చెప్పారు. ఇప్పటికే గజన్‌మోహనరెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో మంచి నాయకుడిగా పేరు పొందారన్నారు. ఆర్యవైశ్యులు ఈసారి తనకు సహకరించాలని కోరారు. అంబటి వెంట వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, పీర్‌సాహెబ్, తదితరులున్నారు.

## 'వినియోగదారులకు మరింత చేరువయ్యేలా'

విజయవాడ, మార్చి 31, ప్రభాతవార్త : భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్ బ్రాండ్ శామ్‌సంగ్ మొబైల్ ఎఐ అనుభవాలను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడానికి, గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ఈ, జెడ్‌ఫోల్డ్ 5, జెడ్ ఫ్లిప్5, టాబ్ ఎస్9 సిరీస్‌ల్లో వినియోగదారులు ఇప్పుడు సర్కిల్ టు సెర్చ్, లైవ్ ట్రాన్స్‌లేట్, నోట్ అసిస్ట్ వంటి అనేక ఫీచర్ల ప్రయోజనాన్ని పొందగలుగుతారని సంస్థ పేర్కొంది.

## విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు మరిచిన సర్కారు : 'కన్నా'

సత్తెనపల్లి, మార్చి 31 ప్రభాతవార్త : విశ్వబ్రాహ్మణులకు హామీలు ఇచ్చి వైకాపా ప్రభుత్వం మర్చిపోయిందని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం విశ్వ బ్రాహ్మణులతో కలిసి ఆయన మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొలగాని వీరప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడారు. సత్తెనపల్లి, రాజుపాలెం, ముప్పాళ్ళ మండలాల్లో విశ్వబ్రాహ్మణ సంఘీయులకు డిక్లరేషన్ పత్రాలను అందజేశారు. ఎం.పి.అభ్యర్ధి లావు శ్రీకృష్ణదేవరాయలు ఆదేశాలతో బిజెపి, జనసేన, టిడిపి



ఉమ్మడి అభ్యర్ధి కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా డిక్లరేషన్ పత్రాలను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును తీసుకువస్తామని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార క్రమంలో నాయకులు శివ చారి, ఉమాశంకర్, గొట్టిముక్కల ఆంజనేయులు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## పానాసోనిక్ నుండి నూతనశ్రేణి

విజయవాడ, మార్చి 31, ప్రభాతవార్త: 2024 లో కొత్తశ్రేణి ఎయిర్ కండీషనర్లను అందుబాటులోకి తెచ్చినట్లు పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా పిఎంఐఎస్ ఎయిర్ కండీషనర్స్ గ్రూప్ బిజినెస్ హెడ్ అభిషేక్ వర్మ తెలిపారు. 65 సంవత్సరాల నైపుణ్యంతో టెక్ ఎనేబుల్‌గా ఈ కొత్తశ్రేణి ఏసిలుంటాయన్నారు.

## రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే: ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, మార్చి 31,ప్రభాతవార్త: ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూశాక వివిధ పార్టీలకు చెందిన చాలా మంది నాయకులు, కార్యకర్తలు తెదేపాలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే



ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని ఏడవ వార్డు సాయినగర్‌కు చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేశారు. చల్లాపల్లి సోబ్రాజ్, కర్రా మహేష్, యాతాటి గోపి, పులి కిషోర్, వల్లపు అనిల్ ఆధ్వర్యంలో బిట్రా ప్రసాద్, నార్ల నాగరాజు, బిట్రా శ్రీను, దేవరకొండ కనకయ్య, కారుమూరి మస్తాన్, కె.గోపి, బిట్రా అంజి తదితరులు టిడిపిలో చేరారు. వీరిని నరేంద్రకమార్ సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు టిడిపిలో తగిన గుర్తింపు ఇస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పఠాన్ అహ్మద్‌ఖాన్, చలమశెట్టి సీతారామయ్య, బండ్లమూడి బాబూఆరవు, బొర్రు రామారావు, తదితరులున్నారు.

## పసుపులేటి చిరంజీవికి నిర్మాత 'ఎడిటర్' మోహన్ తదితరులు ఆర్థికసాయం



విజయవాడ, మార్చి, 31, ప్రభాతవార్త: ప్రముఖ అగ్రనిర్మాత 'ఎడిటర్' మోహన్ మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షుడు చిరంజీవి పసుపులేటికి రూ.20లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, అకుంఠిత దీక్షతో కెరీర్‌లో ముందుకు సాగాలని సూచించారు. ఎడిటర్ మోహన్‌తోపాటు డైరెక్టర్ మోహన్‌రాజా,జయం రవి తదితరులు ఆర్థిక సాయం అందించారు.

## చర్చిల్లో 'ప్రత్తిపాటి' ఈస్టర్ ప్రార్ధనలు

చిలకలూరిపేట,మార్చి31,ప్రభాతవార్త: ఏసుక్రీస్తు నాడు భోదించిన శాంతి సందేశమే నేటికి, ఏనాటికి సమాజాన్ని నడిపించే మూలమంత్రం కావాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సుఖశాంతులతో జీవించడానికి క్రీస్తు భోదనలే నిజమైన మార్గాన్ని చూపిస్తాయని, సాటివారిపట్ల ప్రేమ, క్షమాగుణం అందులో కీలకమని అన్నారు. ఈస్టర్ పండుగను



పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో పలు చర్చిలను ప్రత్తిపాటి సందర్శించి ప్రార్ధనలు చేశారు. శాంతి నిలయం, తండ్రి సన్నిధి, లూథరన్ చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కృప అందరీమీద ఉండాలన్నదే తానెప్పుడు కోరుకుంటూ ఉన్నానని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఏసుక్రీస్తు ధర్మమైన భోదనలను ఎప్పటికప్పుడు గుర్తుంచుకోవాలని అన్నారు. ఆయన భోదించిన ఐక్యత, అహింస, మానవత్వం సిద్ధాంతాలను ప్రజలందరూ ఆచరించాలని సూచించారు. రాబోయే రోజులలో క్రైస్తవులకు ప్రభుత్వం తరుపున అన్నివిధాల సహాయసహకారాలు అందిస్తామని అన్నారు. ఈసందర్భంగా శాంతి నిలయం సేవలను కొనియాడారు. చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా జాతీయస్థాయిలో తండ్రి సన్నిధికి గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. తెలుగురాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలనుండి క్రైస్తవులను చిలకలూరిపేటకు వచ్చే అదృష్టాన్ని కలుగచేసిన షాలేమురాజు ఈ ప్రాంతవాసి కావడం మనందరికి గర్వకారణమని అన్నారు. ప్రజల కష్టాలు పోయేలా, ఆరోగ్యం బాగుండాలని, సుఖసంతోషాలతో ఉండేందుకు, కష్టాలలో ఉండేవారు వాటిని మరచి మళ్లీ మంచి జీవితాలను ప్రారంభించేందుకు క్రైస్తవ మతగురువుల భోధనలు, ఆశీర్వచనాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. అందుకు పవిత్రమైన ఈస్టర్ పండుగరోజు అన్నిచర్చిల ఫాస్టర్లు, క్రైస్తవుల ఆశీస్సులు పొందేందుకు ఇక్కడకు రావడం జరిగిందని అన్నారు. మంచి ఎవరైతే చేస్తారో, న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడేవారికి ప్రజలంతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రత్తిపాటి కోరారు. ఏది మంచిదనిపిస్తే అదే చేయాలని కోరారు. ప్రస్తుత ఎన్నికలలో ప్రతి ఒక్కరూ న్యాయం, ధర్మం వైపు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. చర్చిల నిర్వాహకులు, క్రైస్తవుల ఆశీస్సులు తనతోపాటు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు ఉండాలని వేడుకుంటున్నట్లు తెలిపారు.

## సనాముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ

చిలకలూరిపేట,మార్చి31,ప్రభాతవార్త: స్వచ్చందసేవా సంస్థ సనాముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ యూసఫ్ ఆలీ ఇంటివద్ద ఆదివారం 700మంది పేద ముస్లీంలు, పేద ప్రజలకు రూ7లక్షలు విలువచేసే నిత్యావసర వస్తువులను పంపిణీచేశారు. అదేవిధంగా 300మంది మహిళలకు చీరలు పంపిణీచేశారు. ఈ



సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ యూసఫ్ ఆలీ మాట్లాడుతూ రంజాన్ పండుగ దినాలలో పేదలకు దానం చేయడం పుణ్యప్రదా నమని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మాజీ శాసనసభ్యురాలు, ఒయాసిస్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, యూసఫ్ కుటుంబసభ్యులు మహ్మద్ కరీమా, డాక్టర్ ఆబ్దుల్ బాసిత్, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు మారెళ్ల ఇందిర, డాక్టర్ ప్రత్తిపాటి ప్రఫుల్లాదేవి, పుప్పాల రమాదేవి, మున్సిపల్ డిఈ రహీం, కాటన్ రెహమాన్, షాబీరున్, షేక్ నజీర్ అహ్మద్, ఆక్స్‌పోర్డ్ అస్లాం, రూహిన్, అశ్మియా, షాజియా షాహినా, నష్కిన్, లక్కీ రోడ్‌లైన్స్ కార్యాలయ సిబ్బంది ముజీబ్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా మేనిఫెస్టో విడుదల



చిలకలూరిపేట, మార్చి31,ప్రభాతవార్త: పట్టణంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజా మేనిఫెస్టోని అమలుచేయాలని కమిటి కన్వీనర్ మాదాసు భానుప్రసాద్‌కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో 10 అంశాలతో కూడిన మేనిఫెస్టో కరపత్రాన్ని ఆవిష్కరించారు. వీటిలో పట్టణంలో మంచినీటి సరఫరాకు కోట్ల రూపాయిలు వెచ్చిస్తున్నప్పటికి రోజువిడిచి రోజు మాత్రమే మంచినీటిని విడుదల చేస్తున్నారు. అనేక ప్రాంతాలలో ఇప్పటికే ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలో ఏరియా అసుపత్రిలో వెంటిలేటర్ అంబులెన్స్ మరియు బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుచేయవలసి ఉన్నది. అదేవిధంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయాలని, పట్టణంలో వాహనాల పార్కింగ్‌కు పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయవలసిన అవసరం తీవ్రంగా ఉన్నది. బస్ షెల్టర్ల కొరత కారణంగా వృద్ధులు, వికలాంగులు, మహిళలు, గర్బిణీలు, బాలింతలు, పొత్తిళ్లలో పిల్లలను పెట్టుకొని మండుటెండలలో బస్‌ల కొరకు వేచియుంటున్నారు. స్మశాన వాటికలలో గదులు నిర్మాణం చేయవలసి ఉన్నది. పట్టణంలో ఉన్న రెండు కోర్టులలో ఒకటి అద్దెభవనంలో మున్సిపల్ బిల్డింగ్‌పై అంతస్థులో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. కోర్టు నిర్మాణానికి స్థలం ఏర్పాటుచేయవలసి ఉన్నది. నాలుగు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ అవసరం ఎంతో ఉన్నది. పట్టణ వాసులకు ప్రభుత్వం తరుపున వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసి ఉన్నది. అది లేనందువలన రోడ్లపై వాకింగ్ చేస్తూ యాక్సిడెంట్లు జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు విదితమే. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు మురకొండ వెంకట్రావు, ఎస్ హరిప్రసాద్,టి కృష్ణప్రసాద్, జి వెంకటేశ్వరరెడ్డి, టి అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈసి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: 'జనసేన' బాలాజీ



చిలకలూరిపేట,మార్చి31,ప్రభాతవార్త: పధకాల పంపిణీ నుంచి వాలంటీర్లను దూరంగా ఉంచాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ స్వాగతించారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫించన్ల పంపిణీకి ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటుచేయాలన్నారు. పేదలకు ఎన్నికల కోడ్‌వల్ల ఏ పథకం ఆగకూడదని, ఆదే సమయంలో ఆ పథకాలను ప్రజలకు అందచేసే వ్యవస్థలోని లోపాలని మాత్రమే తాము ప్రశ్నించామని తెలిపారు. వాలంటీర్ల ద్వారా పించన్ పంపిణీ చేయరాదని, ఇందువల్ల ప్రలోభాలకు గురయ్యే అవకాశం ఉన్నట్లు తాము గతంలోనే స్పష్టం చేశామని వెల్లడించారు. వాలంటీర్లు రాజీనామా చేసి ప్రచార రంగంలో దిగండి, మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది అప్పుడు తిరిగి మిమ్మల్నీ వాలంటీర్లగా తీసుకుంటామంటూ కొంతమంది వైసిపి నాయకులు చేస్తున్న ప్రచారాలను నమ్మవద్దని ఆయన హితవు పలికారు. కూటమి అధికారంలోకి వస్తే వాలంటీర్లకు సముచిత స్థానం కల్పిస్తారని ఈ సందర్భంగా వివరించారు.

## ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనల్లో వైసిపి అభ్యర్థి మనోహర్ నాయుడు



చిలకలూరిపేట,మార్చి31,ప్రభాతవార్త: మానవాళి సంక్షేమం కోసం క్రీస్తు పునరుద్దారణ పొందిన పవిత్రమైన ఈస్టర్ పండుగ అందరి కుటుంబాలలోనూ ఆ ప్రభువు యెక్క ఆశీస్సులు లభించాలని వైసిపి చిలకలూరిపేట నియోజకవర్గ అభ్యర్ది కావటి మనోహర్‌నాయుడు చెప్పారు. పట్టణంలోని తండ్రి సన్నిధి ప్రార్ధనామందిరంలో ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఫాస్టర్ షాలేమురాజుతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి కోసమే, ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని, మానవాళి పాపా పరిహారం కోసం శిలువలో తన రక్తాన్ని చిందించి ప్రాణత్యాగం చేశారని తెలిపారు. మరణాన్ని సైతం జయించి తిరిగి పునరుత్తాన చెందిన శుభదినమే ఈస్టర్ పండుగ అని వివరించారు. క్రైస్తవ సహోదరులందరికి ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపి అందరి కుటుంబాలలోనూ సంతోషాలు వెల్లివిరాయాలని కోరారు. ఆయనతో పాటు వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొని ప్రార్ధనలు చేశారు.

## వైభవంగా 'మోడరన్ స్టెల్లార్' ఉత్సవ్

చిలకలూరిపేట,మార్చి31,ప్రభాతవార్త: మోడరన్ ఉత్సవ్ లక్ష్యాలను ఎంచుకోవడంతోపాటు వాటి సాధనకై చేసే కృషి ఎంతో ముఖ్యమని మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్ తెలిపారు. ఆదివారం మోడరన్ స్టెల్లార్ ఉత్సవ్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వాసవీ గ్రాండ్‌లో




జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగ పాల్గొన్న చేబ్రోలు మహేష్ మాట్లాడుతూ విద్యఅనేది కేవలం తరగతి గదులలో పరిమితమై ఉండదని, సమాజ స్థితిగతులు తెలుసుకుంటే అడ్డంకులను అధిగమిస్తూ ఒక్కొక్క మెట్టూ ఎదుగుతూ తాను నిలబడుతూ, 10మందిని నిలబెడుతూ ముందుకు సాగే జీవితమని వివచించారు. విద్యనూటిని నూరు మార్కుల కోసమే కాదు, నూరేళ్ల జీవితం కోసం కూడా అనే మోడరన్ సూక్తిని నిజం చేస్తూ అన్నిరంగాలలో ఎల్లప్పుడు మోడరన్‌గా ఉంచుతామనిఅన్నారు. కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల డైరక్టర్లు చేబ్రోలు సుజాత, చేబ్రోలు ప్రత్యూష, పాఠశాల ప్రిన్సిపల్ డి ఫణికుమార్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్ధిని,విద్యార్డులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## వైకాపా పాలన ప్రజల జీవితాలను వెనక్కి తీసుకెళ్ళింది : జి.వి.

నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పాలన రాష్ట్రాన్ని అభివృద్ధిలో వెనక్కి తీసుకెళ్ళిందని, ప్రజల జీవితాలను, వారి జీవన ప్రమాణాలను దిగజార్చాయని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.



శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తాను డ్రైవర్‌గా అభివర్ణించారన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు డ్రైవర్‌గా తాను తీసుకెళ్తున్నానని చెప్పడం జరిగిందన్నారు. అయితే వైకాపా అవినీతి పాలన వలన ప్రజల జీవితాలు చీకటిగా ఉన్నాయన్నారు. యువత భవిత చంద్రబాబునాయుడు తన బాధ్యతగా తీసుకున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలన్నారు. తెలుగుదేశంపార్టీ మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తుందన్నారు. చంద్రబాబే డ్రైవర్‌గా క్షేమంగా అభివృద్ధి వైపు మహిళలతో పాటు ప్రజలను తీసుకెళ్తారని తెలిపారు. చంద్రబాబు పాలన రాష్ట్రానికి స్వర్ణయుగమని జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు తెలియజేశారు.

## ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు రక్షకుడు

నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త : ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు రక్షకుడు అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం సమాధుల తోటలో ప్రత్యేక ప్రార్ధనలను



నిర్వహించారు. ఎమ్మెల్యే ఈస్టర్ వేడుకలలో పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకుంటున్నారని ఆయన అన్నారు. సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు అని పేర్కొన్నారు. వేకువజామునే సమాధుల తోటలో సమాధులను శుభ్రం చేసుకొని తమ పెద్దలకు భక్తితో పూజలు చేయడం సాంప్రదాయమన్నారు. పెద్దల ఆశీర్వాదాలను కోరుకోవడం ఈ పండుగ విశిష్టత అని తెలిపారు. క్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, దయ సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సమాధుల తోట అభివృద్ధికి తమవంతుగా సహాయ సహకారాలను అందజేశామన్నారు. ఈస్టర్ పండుగ శుభాకాంక్షలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల ఎజ్రా, అన్నవరపు కిషోర్, పౌలు, మార్క్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌కెటి కాలనీలో ఇఫ్తార్ విందు

నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త : పట్టణ శివారులోని ఎస్ఆర్‌కెటి కాలనీలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టిడిపికి చెందిన 20 కు పైగా కుటుంబాల వారు ఎమ్మెల్యే గోపిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



మాట్లాడారు. పార్టీలో చేరినవారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలలోనూ వారికి అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్ఆర్‌కెటి కాలనీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశామన్నారు. కాలనీ అభివృద్ధికి ప్రతి నిత్యం అందుబాటులో ఉండటం జరిగిందన్నారు. స్థానికులు ఏ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినా వాటి పరిష్కారానికి కృషి చేశామన్నారు. కాలనీలో మంచినీటి సమస్యను, విద్యుత్ సమస్యను, డ్రైయినేజీ వంటి సమస్యలను పరిష్కరించామన్నారు. భవిష్యత్తులో కాలనీ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటానన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును ఆదివారం దర్శి నియోజకవర్గ టిడిపి అభ్యర్ధి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెతో పాటు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు. మార్కాపురం పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడును కలిసిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. కడియాల కుటుంబంపై ఉన్న నమ్మకంతో తమకు దర్శి నియోజకవర్గ టిక్కెట్‌ను కేటాయించడం పట్ల డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీతో పాటు జనసేన, బిజెపి నాయకులతో కలిసి ప్రచారంలో ముందుకు వెళ్తామన్నారు. అదే విధంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని తీసుకొని రావాల్సిన బాధ్యత కడియాల కుటుంబంపై ఉందన్నారు. వారికి పార్టీ పట్ల ఉన్న అంకితభావం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. మంచి మెజార్టీని సాధించే విధంగా అన్ని వర్గాలను కలుపుకొని వెళ్ళాలని చంద్రబాబునాయుడు సూచించారు.


## అనాథ ఆశ్రమంలో సేవా కార్యక్రమం

నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త : అనాథ ఆశ్రమంలో సేవా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైకాపా నాయకులు కనకా పుల్లారెడ్డి, కంచిపర్తి రవికిరణ్‌లు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాసా రామశ్రీను పుట్టిన రోజును



పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించామని తెలియజేశారు. అనాథ పిల్లలకు బట్టల పంపిణీ కార్యక్రమం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమంతో పాటు వృద్ధులకు అవసరమైన దుప్పట్ల పంపిణీ చేశామన్నారు. సత్తెనపల్లి రోడ్డులోని ఎమేజింగ్ చిల్డ్రన్ హోమ్‌లోనూ, వినాయకుని గుడి వద్ద ఉన్న థెరిస్సా ట్రస్ట్ వృద్ధాశ్రమంలోనూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## 6వ తరగతి ప్రవేశ పరీక్షల్లో గణపవరం విద్యార్థి ప్రతిభ



రాజుపాలెం, మార్చి 31 ప్రభాతవార్త : జవహర్ నవోదయ విద్యాలయ సమితి నందు జరిగిన ప్రవేశ పరీక్షలలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి పెద్దారపు వెంకట శ్రీనాథ్ మంచి ప్రతిభను చూపారు. 2024 - 2025 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశ పరీక్షలో శ్రీనాథ్ మంచి మార్కులతో పై తరగతుల ప్రవేశానికి అర్హత సాధించారు. హెచ్ఎం జి.ఇన్నాసమ్మ శ్రీనాథ్‌ను అభినందించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ధనరాజు, ఉపాధ్యాయులు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి 'కన్నా' విస్తృత పర్యటన

రాజుపాలెం, మార్చి 31 ప్రభాతవార్త : మండలంలోని ఆర్అండ్ ఆర్ సెంటర్‌లో మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ అభ్యర్ధి కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామస్తులు భారీ గజమాలతో కన్నాకు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి మేనిఫెస్టో గురించి ప్రజలకు తెలియజేశారు. మహాశక్తి పేరుతో తల్లికి వందనం రూ.15 వేలు, ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.20 వేలు, 20 లక్షల ఉద్యోగ అవకాశాలు, పేదరకం రూపుమాపేందుకు చర్యలను టిడిపి తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణతో పాటు ఆయా గ్రామాలకు చెందిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గుక్కెడు నీళ్లకు రాత్రింబవళ్లు ఎదురు చూడాల్సిందే!

### అధికారులూ ఓసారి పట్టించుకోండి...

విజయపురిసౌత్, మార్చి 30 ప్రభాతవార్త: కూతవేటు దూరంలో కృష్ణా రిజర్వాయర్ ఉన్నా, తాగడానికి మాత్రం నీటికి కటకట. గుక్కెడు నీటి కోసం గొంతెండుతోంది. మా బాధలు పట్టవా మీకు, అనిఅంటున్నారు విజయపురిసౌత్ ప్రజలు. గత 15 రోజులుగా నీటి కోసం నిద్రను సైతం మానుకొని నీళ్ల ఎప్పుడొస్తాయా అని ఎదురుచూస్తున్న వైనం. అసలే ఎండాకాలం. ఇప్పుడే నీళ్ల పరిస్థితి ఇలా



ఉంటే రానున్న రోజుల్లో మా పరిస్థితి ఏంటో అని సందిగ్ధంలో ఉన్నారు గ్రామస్థులు. విజయపురిసౌత్‌లోని సాగర్ క్యాంపులో గత 15 రోజులుగా తాగునీరు నిలిచిపోవడంతో స్థానికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అందునా రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరీ సోదరీమణులకు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిపాటిగా వచ్చే నీటిని బేసిన్లలో పట్టి బిందెల్లో నింపుకోవడం నీటి తీవ్రతకు అద్దం పడుతోంది. దుర్వాసన,మురుగుతో నీరు కలుషితంగా ఉన్నా అదే నీటిని తాగుతున్నామని వాపోతున్నారు. నీటి సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## టిడిపి కార్యకర్తలతో శ్రీకృష్ణదేవరాయులు ఆత్మీయ సమావేశం

దుర్గి, మార్చి 31, ప్రభాతవార్త : తెలుగు దేశంపార్టీ కార్యకర్తలతో నర్సరావుపేట ఉమ్మడి ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయులు ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దుర్గి సత్య సాయి కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో మండలంలోని పలు గ్రామాల పార్టీ అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవ



రాయులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమరంలో టిడిపి,జనసేన,బిజెపి సమన్వయంతో నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. మీలో ఉన్న చిన్నచిన్న వర్గబేధాలను విడనాడి సమైఖ్యంగా నిలిచి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పార్టీ గెలుపుకోసం కృషి చేసిన వారిని గుర్తుంచుకుంటామన్నారు. గ్రామాలవారీగా కార్యకర్తలను, నాయకులను విడివిడిగా పిలిచి మాట్లాడి సమన్వయం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ చిరుమామిళ్ళ మధుబాబు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, జనసేన సమన్వయ కర్త భూసామి రామాంజనేయులు, జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి, జనసేన మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, టిడిపి నాయకులు దుగ్గెంపూడి జానకిరామయ్య, సింగు నాగేశ్వరరావు, పలు గ్రామాల టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు

చిలకలూరిపేట, మార్చి31, ప్రభాతవార్త: మండంలోని పలు గ్రామాలలో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక గ్రామాలైన యడవల్లి, పోతవరం, కమ్మవారిపాలెం, కట్టుబడివారిపాలెం గ్రామాలలో ఆదివారం కేంద్రబలగాలతో కవాతు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రూరల్ సిఐ శ్రీనివాసరెడ్డి, రూరల్ ఎస్ఐలు బాలకృష్ణ, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జీవి దంపతులు

వినుకొండ,మార్చి31,ప్రభాతవార్త: ఈస్టర్ పర్వదినం సందర్భంగా స్థానిక నర్సరావుపేట రోడ్డులోని ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధన ఆరాధన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆయన సతీమణి గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ప్రత్యేక ప్రార్ధనల్లో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, సమాధానాన్ని అందించిన ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు. నేడు రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని దీన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి ప్రభుత్వాన్ని గద్దెదించాలి: జీవి

వినుకొండ,మార్చి31,ప్రభాతవార్త: రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుందని పేదలపై పన్నులు వేసి అడ్డంగా దోపిడి చేస్తున్న జగన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పి గద్దెదించాలని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన




మల్లికార్జునరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత భవన నిర్మాణ కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు, సామాన్యులు బ్రతకలేని పరిస్థితులు సృష్టించారన్నారు. భూ దోపిడి, అక్రమ ఇసుక, మద్యం, అధిక పన్నులతో వైకాపా రాక్షస పాలన చేస్తుందని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాష్ట్రం అభివృద్ధి కోసం టీడీపీ పోరాడుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇసుక, మద్యం, రేషన్ బియ్యం మాఫియాతో వందల కోట్లు అక్రమంగా సంపాదించి అహంకారంతో విర్రవీగుతున్న బొల్లాకు బుద్ధి చెప్పాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించి అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జయహో బిసి కార్యక్రమం

సత్తెనపల్లి, మార్చి 31 ప్రభాతవార్త : జయహో బిసి కార్యక్రమంలో ఆదివారం మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రజా వేదికలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి




నివాళులర్పించారు. బిసిలు అంటే బ్యాక్ బోన్ క్లాస్ అని తెలిపారు. బిసిల జెండా తెలుగుదేశం ఎజెండా ఒక్కటేనన్నారు. బిసిలకు టిడిపిలోనే మేలు జరిగిందన్నారు. బిసిలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామన్నారు. బిసి రిజర్వేషన్‌ను వైకాపా తగ్గించిందన్నారు. టిడిపి హయాంలో బిసిలకు లక్షన్నర కోట్లు ఇస్తామన్నారు. ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామన్నారు. కార్పోరేషన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. వైకాపా రద్దు చేసిన ఆదరణ పనిముట్లను అందిస్తామన్నారు. చంద్రన్న భీమా రూ.లక్షకు పెంచుతామని తెలియజేశారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కన్నా

సత్తెనపల్లి, మార్చి 31 ప్రభాతవార్త : మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన నాగేంద్రస్వామి తిరునాళ్ళ మహోత్సవంలో టిడిపి నియోజకవర్గ అభ్యర్ధి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కన్నా వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ఈస్టర్ సందర్భంగా సెయింట్ పాల్స్ చర్చిలో లోకేష్ ప్రార్థనలు

మంగళగిరి, మార్చి 31,ప్రభాతవార్త : ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్‌ని యువనేత నారా లోకేష్ ఆదివారం సందర్శించారు.క్రైస్తవ సోదరులతో కలసి ప్రార్థనల్లో పాల్గొన్నారు.యువనేతను క్రైస్తవ మత పెద్దలు సాదరంగా ఆహ్వానించి ఆశీసు ్సలు



అందించారు.ఈస్టర్ సందర్భంగా క్రైస్తవ సోదరులకు లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.మానవాళి సుఖశాంతులతో జీవించడానికి క్రీస్తు బోధనలు దోహదపడతాయని,శత్రువులపైన కూడా ఏసుక్రీస్తు చూపిన దయ,క్షమాగుణాలు నేటి సమాజానికి మార్గదర ్శకంగా నిలుస్తాయని చెప్పారు.

## నీటి సమస్యపై ఆందోళన వద్దు: కమీషనర్ నిర్మల్ కుమార్

మంగళగిరి,మార్చి 31,ప్రభాతవార్త : మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో వేసవి దృష్ట్యా ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని నగరపాలక సంస్థ



కమీషనర్ వి.నిర్మల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.వేసవి ఎండల తీవ్రతకు ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా నగరపాలక సంస్థ చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు.నగరపాలక సంస్థ ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులకు అవసరమైతే మంచినీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించమన్నారు.నగర పరిధిలో ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారానికి టోల్‌ఫ్రీ నెంబర్ 70939 12653ఏర్పాటు చేశామన్నారు.నగర పరిధిలో మంచినీటి సమస్యతో ఇబ్బంది పడే ప్రజలు టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు.అధికారులు తక్షణమే స్పందించి మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు.

## 'వాస్తవాలను అబాద్ధాలుగా ప్రచారం చేస్తున్న ధూళిపాళ్ళ'

పొన్నూరు, మార్చి 31,ప్రభాతవార్త: వాస్తవాలు తెలిసినప్పటికీ వాటిని అబద్దాలుగా ప్రచారం చేయడంలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ ఘనాపాటి అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయ భూములను గతంలో ప్రభుత్వం తరపున కొనుగోలు చేసి తన కుటుంబ సభ్యుల పేర్లమీద కాలనీలుగా కట్టుకొన్న ఘనుడు నరేంద్రకుమార్ మాత్రమేనన్నారు. గత ప్రభుత్వంలోనే దేవాలయ భూములను అమ్మకానికి పెట్టారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి అధికారాన్ని చేపట్టాక దేవాలయ భూములు అమ్మకూడదని ప్రత్యేక జీవో తెచ్చారన్నారు. అందుకు కట్టుబడి ఒక్క సెంటు దేవాలయ భూములను కూడా తమ ప్రభుత్వం అమ్మలేదన్నారు. నిజం



చెప్పాలంటే ధైర్యం కావాలని, ఆ ధైర్యం నరేంద్రకుమార్‌కు లేదని, అందుకు వాస్తవాలను కూడా అబద్దాలుగా చెప్తున్నారన్నారు. బర ్నబాస్ హత్య కేసులో నిందితుల తరపున కోర్టుకు వెళ్ళింది ధూళిపాళ్ళ అవునో కాదో చెప్పాలన్నారు. సంగం డెయిరీని అడ్డంపెట్టకొని పాడి రైతులకు చెందాల్సి న బోనస్‌లను దోచుకుంటుంది ధూళిపాళ్ళ కాదా? అని ప్రశ్నించారు. సంగం డెయిరీ భూములను అక్రమంగా డివిసి ట్రస్ట్‌కు మార్చుకుంది ధూళిపాళ్ళ కాదా? అని ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసింది నరేంద్రేనన్నారు. అబద్దాలు చెప్పే ధూళిపాళ్ళను నియోజకవర్గ ప్రజలు ఎప్పుడో వదిలేశారని, రానున్న ఎన్నికల్లో అంబటి మురళీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారన్నారు. వాలంటీర్ సేవలను చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరోనా సమయంలో వాలంటీర్లు, ఆశావర్కర్లుసేవలను మరువలేనివన్నారు. ఓడిపోతామనే భయంతో నారా చంద్రబాబునాయుడు వాలంటీర్లపై విషం కక్కుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే వాలంటీర్లను దూరం పెట్టడానికి కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఇకనైనా నరేంద్రకుమార్ వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందన్నారు. తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషయం కక్కుతున్నారన్నారు. సమావేశంలో అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఉన్నారు.

## ఎన్నికల కమీషన్ నిర్ణయం పెన్షన్ తీసుకునే వృద్దులపాలిట శాపం : 'మోపిదేవి'

రేపల్లె, మార్చి 31, ప్రభాతవార్త : ఎన్నికల కమీషన్ వాలంటీర్ వ్యవస్థను పింఛన్ పంపిణీ చేయకుండా నిలుపుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయటం వృద్దులకు, వికలాంగులకు శాపంగా మారిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. ఆదివారం మోపిదేవి క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలంటూ ప్రతిపక్షాలు ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదులు చేయటం దుర్మార్గపు చర్య అన్నారు. వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ



పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటుందని ఇవాలా కొత్తగా ఏర్పాటు చేసిన వ్యవస్థ కాదన్నారు. మంచంలో ఉన్న వృద్దులకు, రోగులకు, నడవలేనివారికి ప్రతి నెల 1వ తేదీన ఉదయం 5 గంటలకే వాలంటీర్ వ్యవస్థ ద్వారా పింఛన్ అందచేయటంతో వారు మందులకు ఉపయోగించుకొని వారు జీవితాన్ని కొనసాగించేవారని, ప్రస్తుతం ఎన్నికల నిబంధనల ప్రకారం వృద్దులను, పెన్షన్‌దారులను సచివాలయం వద్దకు వచ్చి మండుటెండలో పెన్షన్ తీసుకోవాలని చెప్పటం వలన వృద్దులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఎన్నికల కమీషన్ దీనిపై పునరాలోచన చేయాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలు వృద్దుల పట్ల నిరంకుశంగా మాట్లాడటం సరికాదని ఆయన తెలియచేశారు. సర్పంచ్ తలశీల శ్రీనివాసరావు, ఎంపిటిసి, జెడ్పిటిసిలు, వైస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

మాచర్ల, మార్చి 31 ప్రభాతవార్తః పట్టణంలోని రోప్‌లైన్ కాలనీలో శనివారం సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. దేరంగుల తిరుపతమ్మ అనే మహిళ 15 బాటిళ్ల అక్రమ మద్యం కలిగి ఉండడాన్ని గుర్తించారు. సెబ్ అధికారులు మద్యంను స్వాధీనం చేసుకొని తిరుపతమ్మను అదుపులోకి తీసుకున్నారు.



## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వెంకట్రామిరెడ్డి

మాచర్ల, మార్చి 31 ప్రభాతవార్తః పట్టణంలోని వినాయకుని గుట్టలో శనివారం శ్రీపసన్నాంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో జీవిస్తూ వివాదాలకు దూరంగా ఉండాలన్నారు. అప్పుడే ప్రశాంతమైన జీవితం గడపవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి పట్టిన శని మే 13న వదిలిపోతుంది

5వ పేజీ తరువాయి

లేవన్నారు. ఎందుకంటే మీరు చెల్లించే ధరలో రూ.140 రూపాయలు నేరుగా జగన్ ఖాతాలోకి వెలుతున్నాయన్నారు. తాను అధికారంలో కి వస్తే మత్స్యకారులను ఇబ్బందులకు గురి చేసే 217 జివోను రద్దు చేస్తామన్నారు.జగన్ ఒక విచిత్రమై వ్యక్తి తాను ఎంతో మందిని చూసాను కాని జగన్ వంటి వ్యక్తిని తాను చూడలేదన్నారు. ఇతను తనకు ఆర్దం కావడం లేదన్నారు. నా బిసిలు అంటాడు బిసిలకు అన్యాయం చేసాడన్నారు. అమరనాద్ గౌడ్ తన అక్కను వేదిసున్నారని అడిగిన పాపానికి బిసి అయిన అమరనాద్‌ను రోడ్డుపైనే తగలబెట్టారాన్నరు.,నా ఎస్సీలు అంటాడు కాని వారికి అందించే 27 కార్యక్రమాలను రద్దు చేశాడన్నారు.మైనార్టీలకు అందించే 10 పదకాలను రద్దు చేశాడన్నారు.మైనార్టీ





నాయకులు అబ్దుల్ కలాం బార్య,పిల్లలతో ఆత్మహాత్య చేసుకునే పరిస్థితిని జగన్ కల్పించాడన్నారు.జగన్ చేసేదోకటి చెప్పేదోకటన్నారు.రాష్ట్రంలో చేత్త పన్ను విందించిన ముఖ్యమంత్రిని తాను ఎప్పుడూ చూడలేదన్నారు. అంబేద్కర్ పేరుతో విదేశీ విద్యను తెస్తే దానిని రద్దు చేసి జగన్ పేరు పెట్టుకున్నాడన్నారు.జగన్ అంబేద్కర్ కంటే గోప్పనాయకుడా అని ప్రశ్నించారు,.ఇది జగన్ ఆహాంకారానికి పరాకాష్ట అని అన్నారు.విద్యుత్ చార్జీలు రూ.200 ఉంటే దానిని ఒక్కసారిగా రూ.1000లు పెంచాడన్నారు రాష్ట్రంలో ఇసుక దందా చేస్తున్నవ్యక్తి జగన్ అనిఅన్నారు.గతంలో ఒక ట్రాక్టర్ ఇసుక 1000ఉంటే ప్రస్తుతం దానిని రూ.5వేలకు పెంచాడన్నారు. దాని వలన 40లక్షల మంది భవననిర్మాణ కార్మికులు ఇళ్లు గడవకుండా బాదపడుతున్నారన్నారు.జగన్ పాలనలో కుటుంబాలు నాశన మవుతున్నాయన్నారు.టిడిపి జనసేన,బిజేపి లపోత్తు కేవలం రాష్ట్ర అభివృద్ధి కోసమేనన్నారు.తెలుగుదేశం పాలనలో మైనార్టీల సంక్షేమం కోసం అనేక పదకాలు ప్రవేశపెట్టామన్నారు.35వేల మంది మైనార్టీలకు రూ.150కోట్లు సహాయం చేయడం జరిగిందన్నారు.జాబురావాలంటే బాబురావాలని,గంజాయి రావాలంటే జగన్ రావాలన్నారు.బాపట్లలో గంజాయి వ్యాపారంలో శాసన సభ్యులు కోనా రఘుపతికి కూడా వాటా ఉందన్నారు.గాడి తప్పిన రాష్ట్రాన్నిగాడిలో పెట్టడానికి మీ ముందుకు వచ్చానన్నారు. ఎంపి అభ్యర్ది తన్నెటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మంచి విజన్ ఉన్నా నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు.బాపట్ల సమ్యలను పార్లమెంట్‌లో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. గత పార్లమెంట్ సభ్యుల వలే కాకుండా తనకు ఓటువేసి గెలిపిస్తే బాపట్లలోనే మీ మద్య ఉండి అందరికి అందుబాటులో ఉంటానన్నారు.బాపట్ల బిజిపి.జనసేన,టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ది వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రజా సేవ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పసుపురంగు శుభానికి చిహ్నామని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల గడ్డపై పసుపు జెండా ఎగురుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా కులమత వర్గ బేధాలు లేకుండా అనేక సంవత్స రాల పాటు ప్రజల కష్టాలలో పాలు పంచుకున్నామన్నారు. నిబ్బద్దత క్రమశిక్షణ కల్గిన పార్టీ టిడిపి అని అన్నారు. చంద్రబాబు నాయుడు వలన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుతుందన్నారు.రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమోందించడమే టిడిపి.,జనసేన, బిజేపి పార్టీ లక్ష్మమన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు,తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు అనేక విదాలుగా ఇబ్బందులకు గురయ్యారన్నారు.

## క్రీస్తు మార్గం అనుసరణీయం

### -ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

పొన్నూరు, మార్చి 31,ప్రభాతవార్త: మానవాళి సంక్షేమం కోసం క్రీస్తు పునరుత్థానం పొందిన పవిత్రమైన రోజును ఈస్టర్ పండుగగా జరుపుకోవడం శుభపరిణామమని ఎమ్మెల్యే, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక పాత పొన్నూరు చర్చిలో ఈస్టర్ పండుగను పురస్కరించుకొని జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన అసెంబ్లీ అభ్యర్థి అంబటి



మురళీకృష్ణతో కలిసి పాల్గొన్నారు. సర్వమానవాళికి క్రీస్తు సూచించిన బోధనలు అనుసరణీయమన్నారు. శాంతి, సహనం, ఓర్పు వంటి మంచి గుణాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. సకల జీవులను, ప్రకృతిని ఆరాధించాలని చెప్పారు. అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ క్రీస్తు మార్గం సర్వ మానవాళికి మంచి సందేశాన్ని, సౌభ్రాతృత్వాని ్న కలిగిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనించాలన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీ మణులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబటి, కిలారిని ఘనంగా సత్కరించారు. ఫాస్టర్లు ఈస్టర్ పర్వదిన ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, కొల్లేరు శ్రీనివాసరావు, బొద్దులూరి రంగారావు, అంబటి వెంకటేశ్వరరావు, కాలింత రమేష్, గేరా కుమారి, తదితరులున్నారు.

## క్రీస్తు త్యాగాలను సర్వమానవాళి కొనసాగించాలి

### -అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, మార్చి 31,ప్రభాతవార్త: ఏసుక్రీస్తు ప్రేమను, ఆయన త్యాగాలను సమస్త మానవాళి కొనసాగించాలని వైకాపా అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని



చింతలపూడి, బ్రాహ్మణకోడూరు, తదితర గ్రామాల్లో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ క్రైస్తవులందరూ భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పర్వదినం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజానికి మంచి, చెడులను బోధిస్తూ పలు అద్భుత కార్యాలు చేసి ప్రపంచ మానవాళికి మంచి సందేశాన్నిచ్చారన్నారు. అద్భుతమైన కార్యాలు చేసి ఎంతో మంది రోగులను స్వస్థపరిచారన్నారు. గుడ్డివారికి చూపును రప్పించారన్నారు. కుంటివారికి నడకను రప్పించారన్నారు. ఐదు రొట్టెలు, రెండు చేపలతో ఐదువేల మందికి సమృద్ధిగా ఆహారాన్ని పెట్టారన్నారు. సముద్రంలో తుఫానులను నెమ్మదింప చేశారన్నారు. ఈ లోకంలో ప్రేమ, శాంతి, న్యాయం గల రాజ్యాన్ని స్థాపిస్తానని ప్రకటించాడన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్స న్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, జడ్పీటీసి కర్లపూడి రమేష్, మునిసిపల్ మాజీడిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు, మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ తదితరులున్నారు.

## సహజ వనరులను కాపాడుకోవాలంటూ విద్యార్థుల ర్యాలీ

కారంపూడి, మార్చి 31 ప్రభాతవార్త: మనకున్న సహజవనరులను కావాల్సి నంత మేరకు వినియోగించుకొని భవిష్యత్ తరాల వారికి వాటిని అందించాలనేది సేవ్ ఎనర్జీ ముఖ్యలక్ష్యమని కారంపూడి గిరిజన సంక్షేమ పాఠశాల (బాలురు) ప్రిన్సి పల్ పి.వేణుగోపాలరావు అన్నారు. నీరు, విద్యుత్, పెట్రోల్, డీజిల్, వృక్షాలు, అడవులు వీటిని కావలసినంత మేరకు వినియోగించుకొని పొదుపు చేయాలని కారంపూడి గిరిజన సంక్షేమ పాఠశాల (బాలురు) ప్రిన్సి పల్ పి.వేణుగోపాలరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, బోధనాసిబ్బంది శనివారం ర్యాలీ చేపట్టారు. పాఠశాల నుంచి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీ కార్యక్రమంలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు డి.వెంకటేశ్వర్లు, ఎం.నరేష్, షేక్ సుభాని, వి.శ్రీనివాసరావు, విద్యార్థులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తాం

### -టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, మార్చి 31,ప్రభాతవార్త: వైకాపా పాలనలో రాష్ట్రం వెనుకబాటు తనానికి గురైందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని ఆరెమండ గ్రామంలో జనసేన, టిడిపి, బిజెపి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్‌కు ప్రజలు సమస్యలను ఏకరవుపెట్టారు. సైడు కాలువలు నిర్మించాలి, తుంగభద్ర వంతెన నుండి కొండముడి వరకు ఎఎంసీ డొంకను నిర్మాణం చేయాలి, సంగమేశ్వరస్వామి దేవాలయం వరకు డొంకను ఆధునీకరించాలి. గ్రామంలో పశువుల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి. పొన్నూరు నుండి ఆరెమండ మీదుగా తెనాలి వరకు రాకపోకలు సాగించేందుకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి. తదితర సమస్యలను సూచించారు. అందుకు స్పందించిన నరేంద్రకుమార్ అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు వడ్రాణం మార్కండేయబాబు, బండ్లమూడి బాబూరావు,బొర్రు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## పాడిరైతుల సంక్షేమమే సంగం ఎజెండా

### -రూ.1,960కోట్లు టర్నోవర్ దిశగా అడుగులు

### -సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, మార్చి 31,ప్రభాతవార్త: సంగం డెయిరీ ఆవిర్భావం నుంచి పాడి రైతుల సంక్షేమం, అభివృద్ధి తప్ప మరో ఎజెండా లేకుండా సంస్థ పనిచేస్తోందని సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి సంగం డెయిరీలో జరిగిన పాలక వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సంగం డెయిరీపై మీడియాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. పాలక మండలి సమావేశంలో 2023-24ఆర్థిక గణాంకాలపై సమీక్షించారు. పాడి రైతులకు బోనస్ చెల్లింపు, తెలంగాణాలో డెయిరీ విస్తరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఏడాది



దాదాపు రూ.1,960కోట్లు టర్నోవర్ సాధించిందన్నారు. ఇందులో దాదాపు రూ.57కోట్లు వరకు లాభాలు వస్తాయని చెప్పారు. వచ్చిన లాభాల్లో నాలుగుశాతం రైతులకు బోనస్‌గా చెలి ంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. లాభాల్లో షేక్ క్యాపిటల్ నెట్ ప్రాఫిట్ పోను దాదాపు రూ.35కోట్ల వరకు రైతులకు చెల్లించబోతున్నట్లు ఆయన తెలిపారు. గత ఏడాది రైతులకు రూ.26కోట్లు బోనస్ రూపంలో చెల్లించామన్నారు. ఈసారి అది రూ.35కోట్ల వరకు చేరిందన్నారు. వచ్చే మూడు, నాలుగు నెలల్లో తెలంగాణ ప్రాంతంలో ప్రాసెసింగ్ యూనిట్‌తోపాటు పాలసేకరణ ప్రారంభింబోతున్నట్లు చెప్పారు. ఆ ప్రాంతంలోని రైతులకు ఫీడ్, పౌడర్ వంటి ఇన్‌పుట్ సర్వీసులు అందించాలని బోర్డు నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో సంగం డెయిరీ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

మాచర్ల, మార్చి 31 ప్రభాతవార్తః ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సి పల్ కమిషనర్ వెంకటదాసు అన్నారు. ఎన్నికల నేపథ్యంలో శనివారం పట్టణంలో ఓటర్ల చైతన్య రథం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ ప్రశాంత




వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వారం రోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంజుమ్మల్ బాయ్స్ ట్రైలర్ రిలీజ్

సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్ , శ్రీనాథ్ బాసి ప్రధాన పాత్రల్లో చిదరంబరం ఎస్ పొందువల్ దర్శకత్వం వహించిన మలయాల సర్వైవల్ థ్రిల్లర్ మంజుమ్మల్ బాయ్స్.. ఇండస్ట్రీ హిట్ అయ్యింది. మలయాళంలో 200 కోట్లకు పైగా గ్రాస్‌తో ఈ ఏడాది ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.. పరవ ఫిలింస్ పతాకంపై బాబు షాహిర్, సౌబిన్ సాహిల్, పాన్ అంటోనీ నిర్మించారు. ఈచిత్రం తమిళంలో కూడ మంచి విజయం సాధించింది.



పాన్‌ఇండియా ప్రొడక్షన్ హైస్, , మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకుల ముందు ఈ సర్వైవల్ థ్రిల్లర్‌ను తీసుకొస్తున్నారు. తెలుగు వెర్షన్‌ను నవీన్‌యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 6న ఈచిత్రం తెలుగు రాష్ట్రాల్లో విడుదలకానుంది. తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. హ్యాపీ గో లక్కీ యంగ్ ఫ్రెండ్స్ బ్యాచ్ తమిళనాడులోని కొడైకెనాల్‌కు డ్రీమ్ టూర్‌కు వెళ్లారు.. వారు హిల్‌స్టేషన్‌తోపాటు కమల్‌హాసన్ గుణ చిత్రీకరించబడిన డెవిల్స్ కిచెన్ అని పిలవబడే గుణ కేవ్స్‌ను ఎక్స్‌ప్లోర్ చేస్తారు. అయితే దురదృష్టశాత్తూ , స్నేహితుల్లో ఒకరు గుహలోకి లోతైన గుంతల్లో ఒకదానిలో పడిపోతాడు. మిగతావారు భయాందోళనలకు గురవుతారు. మిగతా అంతా ఆ వ్యక్తిని రక్షించే రిస్క్యూ మిషన్ గురించి ట్రైలర్ సూచించినట్టుగా చిత్రం కూడా హోప్. గ్రిల్ గురించి ఉంది.. ఇది నిజమైన కథ ఆధారంగా రూపొందించబడింది.. ఓపెనింగ్ పార్ట్స్ బ్యాచ్ స్నేహాన్ని చూపిస్తే, చివరి సగం భావోద్వేగాలు, థ్రిల్స్‌తో నిండి ఉంటుంది.. దర్శకుడు చిదంబరం అద్భుతంగా తీశారు.. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు వెర్షన్‌కు బ్యాకింగ్ ఇవ్వటంతో సినిమా సేఫ్ హ్యాండ్స్‌లో ఉంది.. డబ్బింగ్‌లోని సూపర్‌లేటివ్ క్వాలిటీ మనకు స్ట్రైయిల్ సినిమా చూస్తున్న అనుభూతిని కల్గిస్తుంది.

## రామ్ మిర్యాలచే 'పైలం పిలగా' ఫస్ట్‌లుక్ పోస్టర్

స్టార్ హీరోలందరికీ అభిమానులుంటారు. అదేవిధంగా సచిన్ టెండూల్కర్, దోనీకి ఉంటారు. కానీ అంబానీకి ఎవరైనా అభిమానులుంటారా? ఒక్కరున్నారు... ఆతనే శివ... 21 ఏళ్ల వయస్సున్న అతను అంబానీకి అరవీర అభిమాని.. ఉద్యోగం, వ్యవసాయం కాదు. వ్యాపారం చేసి వేలు కాదు. కోట్లు కాదు.. వేల కోట్లు సంపాదించాలని ఇతని ఆశ... అదృష్టానికో, దురదృష్టానికో ఉన్న ఊళ్లోనే ఇతనికి కోట్లు సంపాదించే అవకాశం వస్తుంది. కానీ చీమకు ఏనుగు ఆహారంగా దొరికిన పరిస్థితి. ఎత్తుకెళ్లి పుట్టలో పెట్టుకోలేదు.. తిని అరిగించుకోలేదు.. ఈ లోపు వేట కుక్కలు, హైనాలు, రాంబదుల్లాంటి మనుషులకు, వైకుంఠపాళి వ్యవస్థలోని అధికార పాములను తప్పించుకుటంటూ తట్టుకుని ఈ శివ అనే చిరు చీమ.. ఏ నిచ్చెనెక్కి.. ఎ చుక్కలనందుకున్నాడు



చెప్పే హాస్యభరిత వ్యంగం చిత్రం 'పైలం పిలగా'. విలువలేని వ్యవసాయం చేయలేక, వలసపోయి కార్పొరేట్ బానిస అవలేక ఉన్న ఊళ్లోనే.. ఎంట్రప్రెన్యూర్‌గా మారి పది మందికి పని కల్పించి.. అంబానీల లక్షలు, కోట్లు సంపాదించాలని అత్యుత్సాహంతో కలలు కన్న ..ఓ మధ్యతరగతి యువకుడు , పద్మవ్యూహపు మన బ్యూరోక్రసీ వ్యవస్థల సమస్త అవస్థలు పడుతూ, ఏ ప్రస్థం చేరుకున్నాడో చెప్పే హాస్యభరిత చిత్రం పైలం పిలగా.. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ నిర్మాణంలో రామకృష్ణ బొద్దుల, ఎస్‌కె శ్రీనివాస్ నిర్మాతలుగా ఆనంద్ గుర్రం దర్శకత్వం వహించిన చిత్రం పైలం పిలగా.. ఈచిత్రం పోస్టర్, ఫస్ట్‌లుక్‌ను ఇటీవల విజయవాడలోని కెఎల్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో రామ్ మిర్యాల మ్యూజిక్ కన్సర్ట్‌లో విద్యార్థులచేఆవిష్కరణ చేశారు.. ఇన్నోవేటివ్‌గా , ఫన్నీగా ఉన్న ఈ పస్ట్‌లుక్ విద్యార్థుల్లో అమితాసక్తిని కల్గించింది. పిల్ల పిలగాడు వెబ్‌సిరీస్ ఫేమ్ సాయి తేజ హీరోగా, పుష్ప ఫేమ్ పావని కారణం హీరోయిన్‌గా నటించారు. ఈచిత్రంలో డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చి కిరణ్ తదితరులు నటించారు.. చౌరస్తా యశ్వంత్ నాగ్ సంగీతం అందిస్తున్నారు.. ఆరు పాటలను రామ్ మిర్యాల, చిత్ర, శ్రావణ భార్గవి ఆలపించారు.. ఈచిత్రానికి సహనిర్మాతలుగా కృష్ణమనుసూరి, రవి వాషింగ్టన్, విజయ్ గోపు వ్యవహరించారు.

## 'గేమ్ ఛేంజర్' రొమాంటిక్ సాంగ్

స్టార్ డైరెక్టర్ శంకర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రాబోతున్న పాన్‌ఇండియా మూవీ గేమ్ ఛేంజర్.. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమాలో అన్ని రకాల కమర్షియల్ ఎలిమెంట్స్‌ను పెడుతున్నారు దర్శకుడు. వచ్చేనెల్లో మొదలుకానున్న షెడ్యూల్‌లో రామ్‌చరణ్, కియారా ఆద్వానీ మధ్య ఓ రొమాంటిక్ సాంగ్‌ను కూడ షూట్ చేయబోతున్నారు.. ఈ సాంగ్‌లో చరణ్ స్టెప్పులు కూడా చాలా ట్రెండీగా ఉంటాయని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈచిత్రంలో అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర వంటి ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈసినిమాలో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే బెస్ట్ లుక్‌లో కన్పించనున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని నాటు. నాటు.. పాటకు ఆస్కార్ వచ్చిన తర్వాత రామ్‌చరణ్ ఇమేజ్ గ్లోబల్ రేంజ్‌కు వెళ్లింది.. అందుకే దర్శకుడు శంకర్ కూడా చరణ్‌సినిమాను ఆ రేంజ్‌లోనే ప్లాన్ చేస్తున్నారు.. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో బరువైన ఎమోషన్స్‌తోపాటు గ్రాండ్ విజువల్స్ కూడా ఉంటాయని తెలిసింది.



న్యూ ఫొటో లుక్: రాశీఖన్నా

## డబ్బింగ్ కార్యక్రమాల్లో సుహాస్ మూవీ

గత ఏడాది బలగం వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ చిత్రాన్ని నిర్మించిన దిల్ రాజు ప్రొడక్షన్స్, ఇపుడు క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలను రూపొందిస్తున్న ఈనిర్మాణ సంస్థలో డిఫరెంట్ రోల్స్‌తో మెప్పిస్తూ... వెర్సటైల్ యాక్టర్‌గా పేరు తెచ్చుకున్న సుహాస్ హీరోగా ఈసినిమాను నిర్మిస్తున్నారు. . దిల్ రాజు ప్రొడక్షన్



బ్యానర్‌లో ప్రొడక్షన్ నెంబ 4గా తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని మే 24న విడుదల చేస్తున్నారు.. సుహాస్‌కు జోడీగా సంకీర్తన విపిన్ నటిస్తోంది.. నిర్మాత శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షితా రెడ్డి నిర్మిస్తున్నారు. సలార్ చిత్రానికి డైలాగ్ రైటర్‌గా పనిచేసిన సందీప్‌రెడ్డి బండ్ల ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తునాననరు.. ప్రస్తుతం ఈచిత్రం డబ్బింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఫొటోలను యూనిట్ విడుదల చేసింది.. ఈసినిమా ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న ఒక ఫన్నీ కోర్టు డ్రామగా రాబోతోంది.. ఈచిత్రం ట్రైలర్‌ను త్వరలో ప్రకటిస్తామని నిర్మాతలుతెలిపారు.. ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. విజయ్ బుల్గానిస్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



## 'ఫ్యామిలీ స్టార్' సక్సెస్‌పై నమ్మకంతో ఉన్నాం: దర్శకుడు పరశురామ్ పెట్ల

సకుటుంబ ప్రేక్షకుల్ని మెప్పించేలా సినిమాలు రూపొందించటం కొందరు దర్శకులకే సాధ్యమవుతుంది.. అలాంటి దర్శకుల్లో పరశురామ్ పెట్ల ఒకరు.. సోలో, శ్రీరస్తు శుభమస్తు.. గీత గోవిందం.. లాంటి కఉటుంబ కథా చిత్రాలతో సూపర్‌హిట్స్ అందుకున్నారాయన.. ఇపుడు విజయ్ దేవరకొండ హీరోగా ఆయన రూపొందిస్తున్న కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఫ్యామిలీ స్టార్'. ఈసినిమా ట్రైలర్ రీసెంట్‌గా రిలీజై సినిమాపై మరింత హైప్ పెంచుతోంది.. ట్రైలర్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. పరశురామ్ పెట్ల తనదైన హీరో క్యారెక్టరైజేషన్, మేకింగ్ స్టైల్‌ను ఫ్యామిలీ స్టార్‌లో మరోసారి చూపించ,ఆరు.. ఈసినిమా సక్సెస్‌పై సూపర్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారాయన. అందుకే ఆయన ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో ఐ ఫీస్ట్ లాంటి ఫ్యామిలీ స్టార్ సినిమాను, హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ప్రతి తెలుగు ప్రేక్షకుడు, ప్రతి తెలుగు కుటుంబం కొన్నేళ్ల పాటు గుర్తుంచుకుంటారు అని చెప్పారు.. సమ్మర్‌లో సకుటుంబంగా ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేసే మూవీ అన్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు.. ఫ్యామిలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు.



## విజయ్ దేవరకొండ మూవీ టికెట్ బుకింగ్స్ స్టార్ట్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటించిన ఫ్యామిలీ స్టార్ సినిమా రానున్న శుక్రవారం గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చేందుకు రెడీ అవుతోంది.. ఈ సినిమా టికెట్ బుకింగ్స్ కూడా స్టార్ట్ అయ్యాయి.. టీజర్, లిరికల్ సాంగ్, ట్రైలర్‌తో ఫ్యామిలీ స్టార్ సినిమా పై భారీ హైప్ క్రియేట్ అయ్యింది.. ఇది టికెట్స్ బుకింగ్స్ లోనూ క్లియర్‌గా కన్పిస్తోంది. థియేటర్స్, మల్టీప్లెక్స్ లో టికెట్స్ బుకింగ్ ఫాస్ట్‌గా జరుగుతున్నాయి. హోల్‌సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కాబట్టి ఫ్యామిలీతో కలిసి ఫ్యామిలీస్టార్ చూడాలనుకుంటున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వరి క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు.. ఈ



సినిమాను ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు పరశురామ్ పెట్ల రూపొం దించారు.. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ఫ్యామలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న గ్రాండ్‌గా ప్రేక్షకులకు ముందుకు విడుదల చేయనున్నారు మేకర్స్.

## 'భరతనాట్యం' కంటెంట్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది: ఆనంద్ దేవరకొండ

సూర్య తేజ ఏలే డెబ్యూ మూవీ భరతనాట్యం.. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి హీరోయిన్.. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈవేడుకలో



హీరోయిన్ శివాత్మిక, జీవిత రాజశేఖర్, నవదీప్, దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య, విరించి వర్మ, నిర్మాతలు అభిషేక్ అగర్వాల్, మధుర శ్రీధర్, లగడపాటి శ్రీధర్ అతిథులుగా పాల్గొన్నారు. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, భరతనాట్యం ప్రమోషనల్ కంటెంట్ చలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.. క్రైమ్ కామెడీ నా ఫేవరేట్ జోనర్ అని అన్నారు. చాలా ఆసక్తికరమైన కథ అన్నారు. చాలా మంది ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈసినిమాకు పనిచేస్తున్నారని చెప్పారు. వివేక్ సాగర్ చాలా అద్భుతమైన సంగీతం ఇచ్చారన్నారు. నిర్మాతలకు ఈచిత్రం మంచి విజయం అందించాలని కోరుకుంటున్నానని అన్నారు. దాదాపు అందరూకొత్తవాళ్లతో ఈసినిమాను చేశామన్నారు. ఈసినిమా మా అందరి కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిందని, ఈచిత్రం పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో హీరో సూర్యతేజ ఏలే, దర్శకుడు కెవిఆర్ మహేంద్ర, సీనియర్‌నటి జీవితా రాజశేఖర్, హీరోయిన్ శివాత్మిక, హీరోయిన్ మీనాక్షి గోస్వామి, నిర్మాత పాయల్ సరాఫ్, హీరో నవదీప్, దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య, దర్శకుడు విరించి వర్మ, నిర్మాత అభిషేక్ అగర్వాల్, నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి, ధని ఏలే తదితరులు మాట్లాడారు.

## బాబీ డియోల్ మూవీ కోసం భారీసెట్

నటసింహ నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో ఓసినిమా రాబోతోంది.. ప్రస్తుతం ఈసినిమాలోని ఓకీలక యాక్షన్ సీక్వెన్స్ కోసం భారీసెట్స్ వేస్తున్నట్టు తెలిసిందఇ.. ఈ సీక్వెన్స్ విలన్ బాబీ డియోల్ పాత్రతోనే స్టార్ట్ అవుతుందని టాక్.. ఈచిత్రంలో బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. ఏప్రిల్ రెండోవారం నుంచి బాలకృష్ణ, బాబీ డియోల్‌లపై యాక్షన్‌సీక్వెన్స్‌ను చిత్రీకరించనున్నారు.. ఈసినిమాలోని యాక్షన్ విజువల్స్ కూడా వండర్ ఫుల్‌గా ఉంటాయని, ఇప్పటికే దర్శకుడు బాబీ తెలిపారు. ముఖ్యంగా బాలయ్య గెటప్ అండ్ సెటప్ చాలాథ్రిల్లింగ్‌గా ఉంటుందని తెలిసింది. ఈచిత్రంలో ఊశ్వరి రౌతేలా, బాబీ డియోల్, చాందిని చౌదరి ముఖ్యపాత్రల్లో నటిస్తునాననరు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.



1-4pg5.qxd:1-4pg5.qxd 01/01/01 6:19 AM Page 1



# అన్ని వర్గాల్లోనూ మోడీకి పెరుగుతున్న ఆదరణ

## ఎకనమిస్ట్ ప్రత్యేక కథనం



**న్యూఢిల్లీ, మార్చి 31:** ప్రజాదరణలోప్రపంచదేశాల నేతలందరిలోనూ భారతప్రధాని నరేంద్రమోడీ విభిన్నమైన వ్యక్తి అని అంతర్జాతీయ పత్రిక ఎకనామిస్ట్ అభిప్రాయపడింది. సాధారణంగా సామాన్య జనబాహుళ్యంలో అత్యంత ప్రజాదరణ ఉన్న ఏ నేతకైనా ఆదేశంలోని విద్యా, సంపద పరంగా ఉన్నతస్థాయిలో ఉండే వర్గాల్లో వ్యతిరేకత ఉంటుందని కానీ మోడీకి వారిలో కూడా బహుళప్రజాదరణ లభిస్తోందని వెల్లడించింది. వై ఇండియాస్ ఎలైట్స్ బ్యాక్‌మోడీ అనే పేరుతో ఎకనామిస్ట్ సమగ్ర కథనం ప్రచురించింది. అమెరికాలో ఉన్నత విద్య పూర్తి అయిన వారిలో 26శాతం మంది మాత్రమే ట్రంప్‌కు మద్దతిస్తున్నారు. అదే సామాన్య జనంలో ఆయనకు 50శాతం మద్దతు ఉంది. కానీ మోడీకి అన్నివర్గాల్లోనూ ఒకేస్థాయిలో ఆదరణ ఉంది. 2017లతో ప్రాథమిక పాఠశాల దాటని వారిలో 66శాతం మంది మద్దతు మోడీకి వచ్చింది. అదేసమయంలో కొంత ఉన్నత విద్యను అభ్యసించినవారిలో 80శాతం మద్దతు లభించింది. 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌నీతి జరిపిన సర్వేలో డిగ్రీ చదివినవారిలో 42శాతంమంది మోడీకి మద్దతుగా నిలిచారు. అదేప్రాథమిక స్థాయి విద్యను అభ్యసించిన వారిలో మద్దతు 35శాతంగా ఉంది. ఉన్నతస్థాయి వర్గాలమద్దతు పొందే క్రమంలో ఆయనేమి సామాన్యుల మద్ద తును కోల్పోలేదని ఎకనామిస్ట్ విశ్లేషించింది. స్థిరమైన జిడిపివృద్ధిరేటును నమోదుచేయడంతో భారత్ లోని ఎగువ మధ్యతరగతివారి సంఖ్య ఆదాయాలు పెరగడం మోడీపై ఆదరణకు కారణాలు. 2000వ సంవత్సరంలో ఈ శ్రేణి ఎక్కువగా కాంగ్రెస్ వైపే ఉండేది. తర్వాత కుంభకోణాలతో 2010 వచ్చేసారికి కాంగ్రెస్‌కు వారినుంచి మద్దతు కరువయింది. మోడీ హయాంలో ఆర్థిక పరిస్థితి మెరుగవడంతోపాటు అంతర్జాతీయంగా రాజనీతి ప్రదర్శించడంలో ఫలితాలు కనిపించాయి. దీనితోపాటు ఆసియాలో టైగర్లుగా పరిగణిస్తున్న చైనా తూర్పుదేశాలకు గట్టిగా ఎదురు నిలిచి ఆర్థికవ్యవస్థను పరుగులు పెట్టించే మోడీ లాంటినేత కావాలని చాలామంది కోరుతున్నారు. ప్రస్తుతంమోడీ రూపంలో అటువంటి గట్టినేత వచ్చినట్లు ఆకేటగిరీ భావిస్తోంది. ఒకవేళ ఆయనకు వ్యతిరేకత వచ్చిందీ అంటే రాష్ట్రాలపట్ల నిరంతరాయంగా ఆయన అనుసరిస్తున్న తీరే. కేజ్రీవాల్ అరెస్టు వ్యవహారం ఆయనకు ఇబ్బందిని తెస్తుంది. చాలామంది ఉన్నతస్థాయి వర్గాలవారు ఇప్పటికీ తాము ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నామని చెపుతున్నారు. మోడీకి ప్రత్యామ్నాయ నేత వచ్చేవరకూ ఉన్నతవర్గాల్లో ఇదేపరిస్థితి కొనసాగుతుంది. కాంగ్రెస్, రాహుల్ పట్ల వారికి పెద్దగా ఆశల్లేవు. గట్టిప్రతిపక్షం వచ్చే వరకూ మోడీకి ఇబ్బంది లేనట్లేనని ఎకనామిస్ట్ విశ్లేసించింది. హుందాతనంతో కూడిన రాజకీయాలు, ఆర్థికం, ఉన్నతవర్గాల మెప్పు పొందడం వంటిమూడు అంశాలు మోడీకి ఈ వర్గాల్లో ఆదరణ పెరిగేందుకు దోహదం చేసాయి.

# కచ్చాతీవులను అప్పనంగా శ్రీలంకకు ఇచ్చేసిన కాంగ్రెస్

## ప్రధాని మోడీ ధ్వజం




**న్యూఢిల్లీ, మార్చి 31:** భౌగోళికంగా దేశరక్షణకు కీలకమైన కచ్చతీవు దీవులను కాంగ్రెస్‌ప్రభుత్వం శ్రీలంకకు అప్పనంగా ఇచ్చేసిందని ప్రధాని నరేంద్రమోడీ మండిపడ్డారు. ఈ దీవుల యాజమాన్య హక్కులకోసం జరుగుతున్న ఘర్షణకు పుల్‌స్టాప్ పెట్టేందుకు 1974లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఈనిర్ణయం ప్రకటించారని అన్నారు. అప్పటి తమిళనాడుసీఎం కరుణానిధికి ఈ విషయం చెప్పి కచ్చతీవు దీవులను శ్రీలంకకు కట్టబెట్టారని ఆరోపించారు. ఆర్టీఐ దరఖాస్తుతో ఈ కుట్ర బయటపడిందని, ప్రతి భారతీయుడు కాంగ్రెస్‌పార్టీపై ఇపుడు ఆగ్రహంతో ఉన్నారని మోడీ అన్నారు. అప్పటినుంచే కాంగ్రెస్ పార్టీ దేశసమగ్రత సమైక్యత ప్రయోజనాలను బలహీనపరుస్తూ వచ్చిందని సోషల్‌మీడియాలో వ్యాఖ్యలుచేసారు. 1974లో కాంగ్రెస్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు మొండివైఖరితో వదిలేసిన అంశానికి సంబంధించి మోడీ ధ్వజమెత్తారు. 1975వరకూ భారత్ దేశంలో భాగంగానే ఉండేదని బిజెపి అధికారప్రతినిధి సుధాంశు త్రివేది అన్నారు. అక్కడికి తమిళనాడు మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళుతుండేవారని భారత్ ఒప్పందం అయిపోయాక తమిళ మత్స్యకారులను శ్రీలంక అక్కడికి రానివ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కచ్చతీవు ద్వీపంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా ఇందుకు తమ కుటుంబమే బాధ్యత వహిస్తుందనిప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్‌చేసారు. తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై వేసిన ఆర్టీఐ పిటిషన్‌ద్వారా కచ్చతీవు ద్వీపానికి సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. 1974లో ఇందిరాగాంధీ ఈ ద్వీపాన్ని శ్రీలంకకు అప్పగించినట్లు అందులో పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల వేళ ఈ వ్యవహారం బిజెపి రాజకీయ ప్రధానాస్త్రంగా మలుచుకుంటున్నది.

# బిజెపికి చేతనైతే ముందు 200 సీట్లు సాధించాలి

## ఎన్డీయే పాలనపై ధ్వజమెత్తిన మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, మార్చి 31:** లోక్‌సభ ఎన్నికల్లో 400కిపైగా సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్న బిజెపి చేతనైతే ముందు 200 మార్కును దాటాలని ఆపార్టీకి తాను సవాల్ చేస్తున్నానని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సవాల్ విసిరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 200కిపైగా సీట్లు సాధిస్తామని బిజెపి భీరాలు పలికిందని, అయితే కేవలం 77సీట్లకే పరిమితం అయ్యారని విమర్శించారు. తల గాయం నుంచి కోలుకున్న మమతా బెనర్జీ అనంతరం తొలిసారి బహిరంగంగా మాట్లాడారు. టిఎంసి అభ్యర్థి మహువా మొయిత్రాకు మద్దతుగా కృష్ణనగర్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె ప్రసంగించారు. బిజెపికి వ్యతిరేకంగా గళం విప్పినందున ఆమెపై దుష్ప్రచారంచేసి లోక్‌సభ నుంచి బహిష్కరించారని అన్నారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని బెంగాల్‌లో అమలుచేయడాన్ని తాను అనుమతించబోనని మమతా బెనర్జీ స్పష్టంచేసారు. సీఎఎకు దరఖాస్తుచేయడం వల్ల విదేశీయులుగా మారతారని అన్నారు. అందుకే సీఎఎ కోసం దరఖాస్తు చేయవద్దని ఆమె ప్రజలను హెచ్చరించారు. చట్టబద్ధమైన పౌరులను విదేశీయులుగా మార్చడానికి సిఎఎ ఒక ఉచ్చు వంటిదన్నారు. బెంగాల్‌లో సిఎఎ, ఎన్నార్సీని అమలుచేయబోమని ఆమె స్పష్టంచేసారు. అలాగే బెంగాల్‌లోఇండియా కూటమి లేదని, బెంగాఇల్‌లో సిపిఎం కాంగ్రెస్ కలిసి బిజెపికోసం పనిచేస్తున్నాయని ఆరోపించారు. టిఎంసి కృష్ణనగర్ అభ్యర్థి మహువా మొయిత్రా మాట్లాడుతూ దేశప్రజలు కృష్ణనగర్ ప్రజలు మొత్తం గమనిస్తున్నారని, బిజెపి పాలకులు తనను వెంటాడిన ప్రతిసారీ తనకు లభించే ఓట్లు పెరుగుతున్నాయని అన్నారు. కాగా ఈడీ తనకు జారీచేసిన సమన్లను ఆమె సీరియస్‌గా తీసుకోలేదు. ప్రచారంలో బిజీగా ఉన్నందున తాను ఈడీ విచారణకు హాజరుకాలేనని మహువా తేల్చిచెప్పారు. ఈడీపని ఈడీదైతే తన పని తాను చేసుకుపోతానని ఆమె ప్రకటించారు. మహిళల సంక్షేమంపై పదేపదే మాట్లాడే మోడీ మణిపూర్ పరిణామాలపై మాత్రం నోరుమెదపరని ఎన్నికల ప్రచారంలో ఆమె విరుచుకుపడ్డారు. బెంగాల్‌లో మమతా దీదీ అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళలకోసం అమలు చేస్తున్నారని, ఎవరు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారనేది మహిళలకు తెలుసునని ఆమె అన్నారు.

# డోనాల్డ్ ట్రంప్‌ను అధ్యక్షుడిగా గెలవనీయొద్దు

## ప్రపంచ నేతలు నాతో చెప్పారు: బైడెన్



**న్యూయార్క్, మార్చి 31:** డోనాల్డ్ ట్రంప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవనీయొద్దని భారత్‌లో జరిగిన జి-20 శిఖరాగ్ర సదస్సుసహా ఇతర సమావేశాల్లో ప్రపంచ నేతలు తనతో చెప్పారని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. మళ్లీ ట్రంప్ గెలిస్తే తమ దేశాల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని వారు చెప్పారని తెలిపారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారానికి నిధి సేకరణకు సంబంధించి న్యూయార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'నవంబరులో ఈసారి తాను మళ్లీ ఓడిపోతే రక్తపాతం జరుగుతుంది అని ట్రంప్ మాట్లాడుతున్నారు. ఎలాంటి ఆలోచన కలిగిన వ్యక్తి ఆయన. ఆ వ్యాఖ్యలు నన్ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి' అని బైడెన్ అన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, బిల్‌క్లింటన్ మాట్లాడుతూ ట్రంప్‌ను తప్పనిసరిగా ఓడించాలని పిలుపునిచ్చారు.

# ఒక పార్టీ, ఒకే వ్యక్తి ప్రభుత్వం దేశానికి ప్రమాదం

## శివసేన చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 31:** బిజెపి నేతలను 'దోపిడీదారులు'గా మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే అభివర్ణించారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. ఒక పార్టీ ఒకే వ్యక్తి ప్రభుత్వం దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు. 'ఇండియా' కూటమి నేతలతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆదివారం జరిగిన ర్యాలీలో ఉద్ధవ్ ఠాకరే మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం కోసం తామిక్కడ సభ ఏర్పాటు చేయలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఇక్కడ సమావేశమయ్యామని చెప్పారు. ఎవరినైతే బిజెపి ఒకప్పుడు అవినీతిపరులని చెప్పిందో వారినే ఇప్పుడు ఆ పార్టీ అక్కున చేర్చుకుంటోందని తప్పుపట్టారు.

'అవినీతిపరులుగా బిజెపి గతంలో ఆరోపించిన వారినే ఇప్పుడు వాషింగ్ మిషన్‌లో శుభ్రం చేసి క్లీన్ చిట్ ఇస్తోంది. బిజెపిలో చేరమంటూ వారిని ఆహ్వానిస్తోంది. అవినీతిపరులతో నిండిపోయిన ఒక పార్టీ ప్రభుత్వాన్ని ఎలా నడుపుతుంది?' అని ఠాకరే ప్రశ్నించారు. ఇప్పుడు వాళ్లు (బిజెపి) 400సీట్లకు పైగా గెలుస్తామంటూ కలలు కంటున్నారని, ఒక పార్టీ, ఒకే వ్యక్తి ప్రభుత్వాన్ని సాగనం పడానికి ఇదే తగిన తరుణమని ఆయన అన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్టు, ఇతర అంశాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు ఈ మహాసభలో సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్‌ఠాకరే, శరద్‌పవార్, హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ తదితరులు ఈ మహాసభలో పాల్గొన్నారు.




# ఇండియా కూటమి అధికారంలోకి వస్తే

## ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా: సునీత కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మార్చి 31:** దేశరాజధానిప్రజలకు 75 ఏళ్లుగా అన్యాయం జరుగుతోందని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశరాజధానికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కల్పిస్తామని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నట్లు ఆయన సతీమణి సునీత వెల్లడించారు. విపక్ష కూటమి ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో చేపట్టిన బహిరంగసభలో ప్రసంగించిన ఆమె ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్ పంపించిన సందేశం చదివి వినిపించారు. విద్య, వైద్యంతోపాటు ఆరు గ్యారంటీలు అమలుచేస్తామని, విపక్ష కూటమికి అవకాశం కల్పిస్తే గొప్ప దేశాన్ని నిర్మిస్తామని కేజ్రీవాల్ తన సందేశంలో పేర్కొన్నారు. భారతమాత ఇబ్బందుల్లో ఉందని ఈదౌర్జన్యం పనిచేయదని సునీత అన్నారు. తన భర్తకు దేశవ్యాప్తంగా ఎంతో మద్దతు లభిస్తోందన్నారు. సభలో బావోద్వేగంగా ప్రసంగించిన సునీత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశ ప్రజలు కేజ్రీవాల్‌తోనే ఉన్నారని ఆయన్ను ఎప్పటికీ జైల్లోనే ఉంచలేరన్నారు. కేజ్రీవాల్ పంపించిన సందేశంలోని ఆరుగ్యారంటీలు వివరిస్తూ దేశవ్యాప్తంగా కరెంటు కోతలుండవని, పేదలకు ఉచిత విద్యుత్ అమలుచేస్తామని, సమాజంలోని అన్నివర్గాలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతిగ్రామంలో మంచి పాఠశాల, ప్రతిగ్రామంలోను మొహల్లాక్లినిక్ ప్రతి జిల్లాకు మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి, స్వామినాథన్ నివేదిక ఆధారంగా రైతుల పంటలకు కనీస మద్దతుధర ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్రహోదా కల్పిస్తామని కేజ్రీవాల్ తన సందేశంలో పేర్కొన్నారు. ఐదేళ్లలో ఈ ఐదు హామీలు నెరవేరుస్తామని అన్నారు. తనభర్త అరవింద్‌కేజ్రీవాల్‌ను ప్రధాని మోడబీ జైలులోపెట్టారని, ప్రధానినిర్ణయం సరైనదేనా అని ప్రశ్నించారు. కేజ్రీవాల్ నిజమైన దేశభక్తుడని నిజాయితీపరుడని మీరు నమ్ముతున్నారా అని ప్రజలను కోరారు. జైలుపాలైన కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామాచేయాలని బిజెపి నేతలు డిమాండ్‌చేస్తున్నారని, ఆయన రాజీనామాచేయాలా అని ర్యాలీకి వచ్చిన ప్రజలను ఆమె ప్రశ్నించారు. మీ కేజ్రీవాల్ సింహం లాంటివాడని, ఆయనను ఎంతోకాలం కాషాయపాలకులు జైలులో బంధించలేరని సునీతా కేజ్రీవాల్ అన్నారు. ఎక్సైజ్‌పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలి సిందే. ఆయన అరెస్టుపై సతీమణి సునీత బహిరంగసభలో మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.





# ఫ్లైఓవర్ మధ్యలో రీల్స్..36వేల ఫైన్,అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 31:** సోషల్‌మీడియాలో రీల్స్ కోసం కొంతమంది చేస్తున్న హడావిడి శృతిమించుతోంది. ఒక్కోసారి అవి వారిప్రాణాల మీదకు తెస్తున్నాయి. మరికొన్ని సార్లు సామాన్య ప్రజానీకాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. తాజాగా ఢిల్లీలో ఇద్దరు ఆకతాయిలు చేసిన పనికి పోలీసులే బాధితులుగా మారాల్సిన దుస్థితి ఉంది. రద్దీగా ఉన్న వంతెనపై రీల్స్ కోసం కారు ఆపడమే కాకుండా తప్పుపట్టిన పోలీసులపైనే చేయిచేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం ప్రదీప్‌ఢాకా అనే వ్యక్తి ఆతడి స్నేహితుడితోకలిసి పశ్చిమ్ విహార్‌లోని ఓ ఫ్లైఓవర్‌పై కారులో వెళుతున్నారుజ.మధ్యలో ఒకచోట ఆపి రీల్‌చేయడం మొదలుపెట్టారు. దీనితో ట్రాఫిక్ స్తంభించిపోయింది అంతటితో ఆగకుండా కారుడోర్ తెరిచి ప్రయాణించారు. దీన్ని గమనించిన ట్రాఫిక్‌పోలీస్ వారిని ఆపి నిలదీసారు. నిబంధనల ప్రకారం రూ.36వేల జరిమానా విధించారు. దీనితో ఆగ్రహించిన ఆకతాయిలు పోలీసులపై చేయిచేసుకున్నారు. బ్యారికేడ్లను నిప్పంటించారు. పైగా తామేదో ఘనకార్యం చేసినట్లు దీన్నంతా షూట్‌చేసి ఇన్‌స్టాలో పోస్టుచేసారు. తీవ్రంగా పరిగణించిన పోలీసులు పలు ఐపిసిసి సెక్షన్లకింద కేసు నమోదుచేసి అరెస్టు చేసారు. కారులో ప్లాస్టిక్ తయారుచేసిన కొన్ని నకిలీ ఆయుధాలు కూడా లభ్యమయ్యాయి. కారు ప్రదీప్ తల్లి పేరుమీద రిజిస్టరు అయి ఉన్నట్లు గుర్తించారు. గతంలో కూడా అతడు దురుసుగా ప్రవర్తించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

# రూ.3567 కోట్ల పన్ను చెల్లించాలంటూ కాంగ్రెస్‌కు ఐటి నోటీసులు

**న్యూఢిల్లీ, మార్చి 31:** కాంగ్రెస్ పార్టీకి ఐటిశాఖ మరో డిమాండ్‌నోటీసు జారీచేసింది. పార్టీ పరంగా ఇపుడు మొత్తం చెల్లించాల్సిన పన్ను బకాయిలు 3567 కోట్లుగా ఆదాయపు పన్ను శాఖ తన నోటీసుల్లో వెల్లడించింది. 1994-95, 2017-18, 2020-21 ఆర్థికసంవత్సరాలకు సంబంధించి ఈపన్నులు చెల్లించాలని వెల్లడించింది. థర్డ్‌పార్టీ ఎంట్రీలకు సంబంధించి అవకతవకలు గుర్తించామని, దర్యాప్తుసంస్థలు స్వాధీనంచేసుకున్న డైరీలనుంచి ఈ మొత్తం బయటపడిందని ఐటి శాఖ వివరించింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్‌రమేష్ మాట్లాడుతూ మరో రెండునోటీసులు కూడా గత రాత్రి తమకు పంపించారని, పన్ను ఉగ్రవాదానికి తమపార్టీపై గురిపెడుతున్నారని ఆరోపించారు. 2014-15 సంవత్సరానికి 663 కోట్లు,



2015-16 సంవత్సరానికి 664 కోట్లు, 2016-17 సంవత్సరానికి 417 కోట్లు చెల్లించాలని ఐటిశాఖ నోటీసుల్లో వెల్లడించింది. రాజకీయ పార్టీలకు ఉన్న పనున్న మినహాయింపును ప్రస్తావించడంలేదని ఈసందర్భంగా జైరామ్‌రమేష్ పేరొనకన్నారు. కొందరు తమ పార్టీ నాయకులనుంచి స్వాధీనంచేసుకున్న డైరీలలో ఉన్న థర్డ్‌పార్టీ ఎంట్రీల ఆధారంగా పన్నులు వేయడం ఎక్కడా చూడలేదన్నారు. ముందు 1823 కోట్లకు పన్నునోటీసులు పంపించిన ఐటిశాఖ తర్వాత మరో నోటీసు పంపిస్తూ మొత్తం 3563 కోట్లు ,చెల్లించాలని వెల్లడించింది.

ఈనోటీసుల్లో జరిమానాతోపాటు వడ్డీని కూడా విధించారు. ఇందుకు సంబంధించి పార్టీపరంగా దాఖలయిన నాలుగు పిటిషన్లను ఢిల్లీహైకోర్టు కొట్టివేసింది. తమ పార్టీప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న సంస్థలపైనా, పార్టీ నాయకులపైనా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భవిష్యత్తులోమరోసారి మరెవ్వరూ చేయకుండా ఉండేవిధంగా కఠిన చర్యలు చేపడతామని అన్నారు.

# యుపిలో కేంద్రమంత్రి ఎన్నికల ప్రచారం

## రాళ్లు రువ్విన ఘటనలో వాహనాలు ధ్వంసం

**లక్నో, మార్చి 31:** బిజెపి ఎంపి, కేంద్రమంత్రి ఎన్నికల ప్రచారం సందర్భంగా గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు రువ్వారు. దీనితో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న వాహనాలు ధ్వంసమయ్యాయి. బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. బిజెపి ఎంపి, కేంద్రమంత్రి సంజీవ్ బల్యాన్,ముజఫర్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఆదివారం ఖతౌలీ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగా, కేంద్ర మంత్రి సంజీవ బల్యాన్ ప్రసంగిస్తుండగా కొందరు వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న వాహనాలపై రాళ్లు రువ్వారు. దీంతో పలు వాహనాలు ధ్వసంమయ్యాయి. బిజెపి జిల్లా శాఖ అధ్యక్షుడు సుధీర్‌సైనీ ఈసంఘటనను ఖండించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఆ ప్రాంతంలో అదనపు పోలీసులను మోహరించారు. రాళ్లు రువ్వి వాహనాలు ధ్వంసం చేసిన వారిని గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.






# అమెరికాలో వంతెనను ఢీకొన్న బార్జ్!

**వాషింగ్టన్, మార్చి 31:** అమెరికాలో బాల్టిమోర్ వంతెన ప్రమాదాన్ని ప్రజలు మర్చిపోకముందే మరో ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఓక్లహోమాలోని ఆర్కన్సాస్ నదిపై వంతెనను బార్జ్ (భారీ వాహనాలను తరలించే పంటు వంటిది) ఢీకొంది. దీంతో ఒక్కసారిగా అప్రమత్తమైన స్థానిక పెట్రోలింగ్ బృందాలు సాల్లిసా హైవే దక్షిణ భాగాన్ని మూసివేశాయి. వాహనాలను వేరే దారిలోకి మళ్లించారు. ఈ ఘటనలో బార్జ్ దెబ్బతిన్నది. వంతెన పరిస్థితిని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఇటీవల అమెరికాలోని బాల్టిమోర్‌లో వంతెనను సరకు రవాణా నౌక ఢీకొన్న ఘటనలో నీటిలో పడిపోయి పలువురు చనిపోయారు. ఈ ఘటనలో నౌకలోని సిబ్బంది మొత్తం భారతీయులే.

ఘటనకు ముందు నౌక విద్యుత్తు సరఫరా వ్యవస్థలో అంతారయాల కారణంగా నియంత్రణ కోల్పోయింది. ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి అధికారులను హెచ్చరించి పలువురి ప్రాణాలను కాపాడిన నౌక సిబ్బందిపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే.

# టిఎంసి ఇండియా కూటమి భాగస్వామి పార్టీయే!

**ఢిల్లీ ర్యాలీలో ఆ పార్టీ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ వెల్లడి**



**న్యూఢిల్లీ, మార్చి 31:** తృణమూల్‌కాంగ్రెస్ ఇప్పటికీ ఇండియా కూటమిలో భాగస్వామిగానే ఉందని ఆ పార్టీ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రకటించారు. లిక్కర్‌కేసులో అరెస్టు అయిన అరవింద్ కేజ్రీవాల్‌కు మద్దతుగా ఆదివారం ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన ర్యాలీలో ఒబ్రెయిన్ పాల్గొని మాట్లాడారు. ఎఐటిసి ఇండియా కూటమిలోభాగస్వామిగానే ఉందని, బిజెపికి వ్యతిరేకంగాను, ప్రజాస్వామ్యానికి మద్దతుగా జరుగుతున్న పోరాటం అని అన్నారు. మరోపక్క ర్యాలీలో ఒబ్రెయిన్ ప్రసంగించిన విడియోను కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టుచేసింది. కాగా కాంగ్రెస్‌తో పొత్తు చర్చలు కొలిక్కిరాకపోవడంతో పశ్చిమబెంగాల్‌లో సొంతంగాపోటీచేస్తున్నట్లు మమతా బెనర్జీ ఇప్పటికే ప్రకటించారు. రాష్ట్రంలతోని మొత్తం 42 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. కాంగ్రెస్ ముఖ్యనేత ఆపార్టీ లోక్‌సభ పక్షనేత అధిర్‌రంజన్ చౌదరిపై క్రికెటర్ యూసఫ్ పటాన్‌ను రంగంలోకి దించింది. ఏకపక్షంగా అభ్యర్థుల జాబితాప్రకటించడంపై ఆధిర్‌రంజన్ తీవ్ర విమర్శలుచేసారు. మమతా బెనర్జీని ఇకముందు ఏరాజకీయ పార్టీ ఏ రాజకీయ నాయకుడు కూడా నమ్మదని మండిపడ్డాడు. తమ ఎంపి అభనయర్థుల జాబితాను ప్రధాని కార్యాలయానికి కూడా టిఎంసి పంపించిందని, తాము ఇండియా కూటమిలోలేమని చెప్పేందుకే ప్రధానికి కూడా అభ్యర్థుల జాబవతా పంపారని తీవ్ర విమర్శలుచేసారు. అయితే తాజాగా కాంగ్రెస్ టిఎంసిలు ఒకపార్టీపై మరొటి సానుకూల వైఖరి చూపించుకోడం చర్చనీయాంశం అయింది.

# డికె శివకుమార్‌పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

**బెంగళూరు, మార్చి 31:** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్‌పై బిజెపి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేసింది. కర్ణాటక అసెంబ్లీ విధానసౌధలోని డికె శివకుమార్ ఆఫీసును పార్టీ కార్యక్రమాలకు వాడుతున్నారని ఫిర్యాదులోబిజెపి వెల్లడించింది. విధానసౌధలోని తన ఆఫీసును కాంగ్రెస్ ఆఫీసులా డికె శివకుమార్ భావిస్తున్నారని ఫిర్యాదు చేసింది. తన విధాన సౌధ ఆఫీసులో నజ్మానజీర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే కార్యక్రమం పెట్టుకున్నారని, ఇది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పూర్తిగా ఉల్లంఘించడమేనని బిజెపి ఎమ్మెల్యే సురేష్‌కుమార్ తెలిపారు. ఈ విషయంలో డికె శివకుమార్‌పై కఠిన చర్యలు తీసుకుని గట్టి సందేశం పంపాలని ఎన్నికల కమిషన్‌ను ఈసందర్భంగా సురేష్ కుమార్‌ను కోరారు.



# జగన్ ఇంటికెళ్లే రోజులు దగ్గర పడ్డాయి

### - సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమ దశ,దిశ మారుస్తాం - చివరి ఆయకట్టుకూ సాగునీరందించి వలసలు నివారిస్తాం - టిడిపి అధికారంలోకి వస్తే..రూ.4వేలు పింఛన్ - ఎమ్మిగనూరుకు టెక్స్‌టైల్ పార్కు తీసుకొస్తా : 'ప్రజాగళం' సభలో చంద్రబాబు

**ఎమ్మిగనూరు, మార్చి 31 ప్రభాతవార్త:** ప్రజల మద్దతు కోసమే ప్రజాగళం కార్యక్రమంతో ఎన్నికల వేడి వచ్చేసింది.వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లే రోజులు దగ్గరకు



సభలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

వచ్చిందని, ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. సామాజిక న్యాయం చేసేది టిడిపినేనని ఎమ్మిగనూరు ప్రజాగళం సభలో ఆయన వ్యాఖ్యానించారు. బివి.మోహన్ రెడ్డి మా కుటుంబానికి అత్యంత ఆప్తుడు. ఆయన ఎమ్మిగనూరుకి ఎన్నో సేవలు అందించారు. ఆ ఒరవడిని కొనసాగించేందుకు జయనాగేశ్వర రెడ్డి ఉన్నారని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ప్రజల అభిప్రాయం అర్థమైందన్నారు. ఎన్నికల ఫలితాలు కనిపిస్తున్నాయని..మే 13న లాంఛనమేనన్నారు. నా జీవితంలో ఇంత ఉత్సాహం, కసి ఎప్పుడూ చూడలేదని 1994లో ఇంత కసి చూశానన్నారు. ఫ్యాన్ ముక్కలై డస్ట్ బిన్‌లోకి పోవడం ఖాయమన్నారు. ఐదేళ్లలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి అయినా పెట్టాడా అంటూ ప్రశ్నించారు. కర్నూలు పార్లమెంట్ బాగా వెనుకబడిందన్నారు. రాయలసీమకు 12వేల కోట్ల ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చు చేశానన్నారు. తాగడానికి నీళ్లు లేవు, అభివృద్ధి లేదని..రాయలసీమలో 102 ప్రాజెక్టులు రద్దు చేశారని, ఎత్తిపోతలు అన్ని పాడయ్యాయన్నారు. గురురాఘవేంద్ర లిఫ్ట్ పనిచేయడం లేదన్నారు. ఈ ప్రాంతం నుంచి బెంగళూరు, హైదరాబాద్, గోదావరి జిల్లాలకు ప్రజలు వలస వెళ్తున్నారన్నారు. రాయ లసీమ ద్రోహి జగన్ అంటూ చంద్రబాబు విమర్శించారు. యువ తను ఆదుకునే భాధ్యత తనదని..టిడిపి పేదవాళ్ల పార్టీ అని..మీతోనే ఉంటామన్నారు. బీసి నినాదం టిడిపి డిఎన్ఏలోనే ఉందన్నారు. బుట్టా రేణుక పేద మహిళ అంటూ జగన్ రెడ్డి ప్రకటించారు. 2014లోనే ఆమె ఆస్తీ కోట్లలో ఉందని..బీవై రామయ్య పేదవాడంట అంటా.? చంద్రబాబు ఎద్దేవా చేశారు. మంత్రాలయంలో రెడ్లు పేదవాడంటా..మరి ఇసుక, దేవుణ్ణి ఏవరు మింగేశారని విమర్శించారు. ఆదోనిలో వలసపక్షి ఉన్నారు. మంత్రాయం, ఆదోని, గుంతకల్లులోను వీళ్లు షాడోలుగా ఉంటారు. సాయి ప్రతాప్ రెడ్డి ఎక్కడ నుంచి వచ్చారు. 1983లో వాళ్ల నాన్న కూడా టిడిపిలోనే ఉండేవారు. యుద్దాల్లో సామంత రాజును చంపేసి రాజ్యాన్ని పంచుకున్నట్లుగా వీళ్లు ఇక్కడ నాయకులను అణగదొక్కి దోచుకుంటున్నారని తెలిపారు. భూస్వాములు, పెత్తందార్లు, రౌడిల పార్టీ వైసిపి అని ఆయన అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇంటి వద్దనే రూ.4వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లు కాకుండా వేరే వాళ్లతో ఇంటి వద్దనే పింఛన్ పంపిణి చేయించాలన్నారు. బీసీలకు అన్యాయం జరిగింది..కురువలను ఎస్సీలుగా, బోయలను ఎస్టీలుగా చేర్చాలన్న కోరిక నెరవేరుస్తామన్నారు. చేనేతలు ఎమ్మిగనూరులో ఎక్కువగా ఉన్నారని..చేనేతలకు 200, 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామన్నారు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. కృష్ణ, గోదావరి అనుసంధానం చేస్తామని..గోదావరి జలాలు రాయలసీమకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదని చంద్రబాబు హామీలు గుప్పించారు. జగన్ ఐదేళ్లు సీఎంగా ఉన్నా డిఎస్సీ ఎందుకు ఇవ్వలేదన్నారు. ఈ ముఖ్యమంత్రి ఫేక్ ఫెలో, ఎందుకు పనిరాని దద్దమ్మ, హూ కిల్డ్ బాబాయ్.?అని అడుగుతున్నాను. గొడ్డలి వేటు ఎవ రిదో అర్థమయ్యిందా.? చంపిన వాళ్లకు ఎంపీ సీటు, చనిపోయిన బాధితులపై కేసులా..? స్వ యానా చెల్లినే ఇబ్బందులకు గురి చేసిన ఇలాంటి నాయకులు ముఖ్యమంత్రులు అవుతారని ఎవ్వ రూ ఊహించలేదన్నారు. బీజేపి తాత్కలిక ఒప్పం దం అంటూ నాపై ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. టెక్నాలజీని తప్పుడు వార్తలకు చేరవేస్తున్నారు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా మోసం చేసే మోసగాళ్లు వచ్చారన్నారు. ఒక సామాన్యమైన వ్యక్తి, ఒక ఎంపిటీసిగా గెలిచిన వ్యక్తి, కురబల కోసం పోరాటం చేసిన వ్యక్తి పంచ లింగాల నాగరాజును ఎంపీగా ప్రకటించామన్నారు.



ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షుడు దారు నాయక్‌లను సత్కరిస్తున్న గిరిజన సంఘ నాయకులు

# గిరిజనుల ప్రయోజనాలను దోచుకున్న ద్రోహి జగన్మోహన్‌రెడ్డి

### - టిడిపి నేతలు నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్, దారు నాయక్

**జగ్గయ్యపేట, మార్చి 31, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల సంక్షేమాలకు కేటాయించే నిధులను కూడా దారి మళ్ళించి వారి ప్రయోజనాలను కొల్లగొట్టిన వైఎస్ జగన్మోహనరెడ్డి గిరిజన ద్రోహిగా చెరగని ముద్ర వేసుకున్నారని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, పార్టీ అసెంబ్లీ అభ్యర్ధి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షుడు దారు నాయక్ ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు సమావేశ మందిరంలో ఆదివారం ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ సమావేశంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నేతలు పాల్గొని ప్రసంగించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చదువుకున్న నిరుద్యోగ గిరిజన యువతకు ఎస్‌టి కార్పొరేషన్ ద్వారా ఉపాధికోసం సబ్సిడీపై రుణాలు మంజూరుచేసి వారిని ఆర్థికంగా బలోపేతం చెయ్యటం జరిగిందన్నారు. అలాగే సబ్సిడీపై కార్లు, ట్రాక్టర్లు, జెసిబిలను 50 శాతం రాయితీతో అందించటం జరిగిందన్నారు. విదేశీ విద్యా విధానం ప్రవేశపెట్టి వారికి విద్యతోపాటు ఉపాధి కల్పించి ఇతర దేశాల్లో సగౌరవంగా జీవించే అవకాశాలను చంద్రబాబు కల్పించారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు ఉపాధులు కల్పించే ఎస్‌టి కార్పొరేషన్స్‌ను తీసివేసి ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించి గిరిజనులు అభివృద్ధి చెందకుండా వారి జీవితాలను నాశనం చేసిన జగన్ తిరిగి మాయమాటలు చెపుతూ ముందుకు వస్తున్నాడని, ఇలాంటి ద్రోహిని చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని నేతలు కోరారు. కాగా ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, పలు హోదాల్లోగల టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీ నాయకులు, గిరిజన సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ ఎంపీలు కేంద్రాన్ని ప్రశ్నించకుండా టైమ్ పాస్ చేశారు

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు



**విజయనగరం, మార్చి 31 ప్రభాతవార్త ప్రతినిధి** వైసీపీ పాలనలో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎలాంటి మేలు జరగలేదని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు వ్యాఖ్యానించారు. కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చని కారణంగానే తాము గతంలో కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేశామని ఆయనన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ఏపీకి పద్ధెనిమిది హామీలు ఇచ్చిందన్నారు. కానీ వాటిని పూర్తిగా నెరవేర్చలేదన్నారు. అయితే, గత ఐదేళ్ళుగా ఈ హామీల గురించి వైసీపీ ఎంపీలు కేంద్రాన్ని ప్రశ్నించకుండా టైమ్ పాస్ చేశారని విమర్శించారు. వలంటీర్లను సీఎం జగన్ ఏ ప్రాతిపదికన తీసుకున్నారో ఇప్పటికీ తనకు అర్థం కావడం లేదని అశోక్ గజపతి వ్యాఖ్యానించారు. వలంటీర్లను ఎన్నికల కోసం వాడుకుంటున్నామని జగనే అన్నారని, అలాంటి వలంటీర్లను ఎన్నికల సంఘం తీసేస్తే టీడీపీకి, ఎన్డీయే కూటమికి ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్యం సహకరించకపోవడం వల్లనే ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడిని ఎంపిక చేయడం పట్ల అశోక్ గజపతి హర్షం వ్యక్తం చేశారు. కలిశెట్టి ఎంపీగా ఎన్నికైతే జిల్లా అభివృద్ధికి కృషి చేస్తారన్న నమ్మకం తనకుందని అన్నారు. ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పార్టీ తనను ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసిందన్నారు. తన మీద పార్టీ హై కమాండ్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అశోక్ గజపతి రాజుని ఆదర్శంగా తీసుకుని ప్రజల్లోకి వెళతానని ఎంపీగా గెలిస్తే జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి లోకం మాధవి మాట్లాడుతూ జగన్‌ని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలూ సర్వ నాశనమయ్యాయన్నారు. వైసీపీ అరాచకాలు ఆగాలంటే కూటమి అధికారంలోకి రావడం అనివార్యమన్నారు.

నియోజకవర్గం నుంచి గెలిచి పవన్ కళ్యాణ్‌కి బహుమతిగా ఇస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ నాయకులు కొండపల్లి కొండలరావు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



# పేదలకు మేలు చేసే వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కక్ష పెంచుకున్నారు

### - సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలకు మేలు చేసే వాలంటీర్ వ్యవస్థపై చంద్ర బాబు కక్ష పెంచుకున్నారని,అందుకు తాము నేరుగా జోక్యం చేసుకోకుండా తన అనుకూల సిటిజన్స్ ఫర్ డెమెక్రసీ సంస్థ ద్వారా పోరాటం చేయిస్తున్నారని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరో పించారు. వాలం టీర్ల అంశంపై టీడీపీ అధినేత చంద్రబాబు పూటకోమాట మార్చుతున్నారని ఆరోపించారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్లును పెన్షన్లు పంపిణీ చేయవద్దని ఈసీ ఆదేశించించడం దురదృష్ణకరమన్నారు., సిటిజన్స్ ఫర్ డెమోక్రసీలో ఉండే నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఎవరో రాష్ట్రంలో అందరికి తెలుసనని, స్థానిక సంస్థల ఎన్నికల సమ యంలో ఆయన విశ్వరూపం ప్రదర్శిం చార న్నారు. ఆయన టీడీపీ కార్యాలయం నుంచే ఆజ్ఞలు జారీ చేస్తున్నారా అనేంతగా మమైకమైన పరిస్థితి కల్పించారని ఆరోపించారు.పూర్తి స్థాయి టీడీపీ కార్యకర్తలా వ్యవహరించే నిమ్మగడ్డ,మరో ఇద్దరు ముగ్గురు కలిసి సిటిజన్ ఫర్ డెమోక్రసీ స్థాపించారని సజ్జల వివరించారు.వీళ్ళు వాలం టీర్ వ్యవస్థపై సుప్రీంకోర్టును ఆశ్రయిం చారని, కానీ కోట్లలో ఫీజులు వసూలు చేసే కపిల్ సిబాల్ వంటి న్యాయవాదిని,రిటైరైన ఐఏఎస్ అధికారులు.,రిటైరైన జడ్జిలు ఈ కేసులో నియమించుకోవడం చూస్తుంటే దీని వెనుక ఎవరున్నారో తెలుస్తుందన్నారు.

# రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు

### పోటెత్తిన భక్త జనం : సామాన్య భక్తుల తిప్పలు

**శ్రీకాళహస్తి,మార్చి31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. చలి తగ్గుతుంది. వేడి పెరుగుతుంది. ఎండలు దడపుట్టిస్తున్నాయి.



అయితే భక్తులు మాత్రం కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. అయితే దర్శనాలకు వచ్చిన సామాన్య జనం తిప్పలు వర్ణనాతీతంగా మారింది. శనివారం రాత్రి నుంచి వరదలా జనం తరలి వచ్చారు. పట్టణంలోని నాలుగుమాడావీధుల్లోని అతిధి గృహాలు నిండాయి. బస అవకాశం లేక ఇబ్బందులు పడ్డారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొని బాధల నుంచి విముక్తి పొందటానికి ప్రయత్నిస్తున్నారు. ఆదివారం ఈ పూజలు జరిపించుకున్న భక్తులు దర్శనాలకు తిప్పలు పడ్డారు.

**రోజుకో విధానం . . .** ఆలయంలో అధికారులు రోజు కోక విధానం అమలు చేస్తున్నారు. కంచుగడప నుంచి ఎటు చూసినా క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో గందరగోళంగా మారింది. ఈ గేట్ల మాయాజాలంతో ఎవరు ఎటు వెళ్ళాలో దర్శనాలకు అవకాశం మెంతో తెలియని స్థితి చోటు చేసుకుంది. ఇక ఆలయంలోపలకు వెళ్ళటానికి ఏర్పాటు చేసిన గేట్లునుంచి ఎవరు ఎటు వెళుతున్నారు. అంతుచిక్కని ప్రశ్న. ఎవరు విఐపిలో ఎవరు సామాన్య భక్తులో తెలియలేదు. దాంతో దళారుల దందా విచ్చల విడిగా సాగింది. గేట్ల నుంచి దళారులు తాము ఒప్పందం చేసుకున్న వారిని తీసుకెళుతుంటే సామాన్య భక్తులు పెదవి విరిచారు. ఇదే అదునుగా క్యూలైన్లలో సామాన్యభక్తుల రాకను ఆపి విఐపిలంటూ తీసుకెళ్ళటం ఆశ్చర్యపరచింది, ఈ దుస్థితితో నిత్యం భక్తుల్లో అసహనం పెరిగి క్యూలైన్లను పర్యవేక్షిస్తున్న సిబ్బందిపై తిరగబడుతున్నారు. అయితే విఐపిల ముసుగులో తమ దందాను సాగించుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలు ప్రవేశ పెడుతున్నారు. కానీ పర్యవేక్షించే దిక్కు కరువయ్యారు. దాంతో సంస్కరణలు కేవలం ఫైళ్లకే పరిమితమౌతున్నాయి. ఇక్కడ ప్రోటోకాల్ దర్శనాల పేరిట సాగుతున్న దర్శనాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

**ఇఓ వచ్చినపుడు పారదర్శకత:** ఆలయంలో పని చేస్తున్న సిబ్బందికి లాడ్జిల్లో పని చేసే వారికి అవగాహన కుదుర్చుకొని ప్యాకేజిలు అమలు చేస్తున్నారు. శనివారం రాత్రి వచ్చే భక్తులకు గదులు ఇప్పించినపుడే ఒప్పందం కుదుర్చుకుంటారు. లాడ్జి రేటుతో పాటు ఆలయంలో ప్రత్యేక, సత్వర దర్శనాలకు ప్యాకేజిలు ఖరారు చేసుకుంటారు. ఉదయం దళారి నుంచి ఫోన్ దర్శనాలకు రాచబాటగా మారింది. అయితే తమ ఒప్పందాలు బయట పడకుండా పరిశీలనకు అధికారులు వచ్చే సమయంలో మాత్రం ఎక్కడ లేని నిబంధనలంటూ అమలు చేస్తున్నారు. ఎంత కట్టుబాటు అంటే ఇఓ ఆలయంలో పర్యవేక్షించే సమయంలో మాత్రం తన సిబ్బంది ఇంత పారదర్శకతతో పని చేస్తున్నారా? అని ఆశ్చర్యపోయేలా నటిస్తున్నారు. ప్రకటనల్లో మాత్రం సామాన్యభక్తుల దర్శనాలకు పెద్ద పీట. ఆచరణలో అంతా పలుకుబడి మయం చేస్తున్నారు.

**30వేల మంది దర్శనం** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి సుమారు 30వేల మందిభక్తులు దర్శించుకున్నట్లు సాయంత్రం విడుదల చేసిన సమాచారంలో ఆలయాధికారులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలను 5190 మంది పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు. ఉదయం నుంచి 30వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపిలో టికెట్ల చిచ్చు..

### - పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్ బాషా - ఇండి పెండెంట్లుగా బరిలో దిగాలనే ఆలోచనలో ప్రభాకర్ చౌదరి, వరదాపురం సూరి - అదే కోవలో గుంతకల్లు జితేంద్ర గౌడ్..

**అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీలో ఎన్నికల టికెట్ల చిచ్చు కొనసాగుతోంది. టికెట్టు దక్కని అభ్యర్థులు అలకపాన్పు వీడటం లేదు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తే.. ఇతరులకు టికెట్లు ఇవ్వడం ఏంటి, డబ్బులకు అమ్మడమేంటంటూ తెలుగు తమ్ముళ్ల ఆక్రోశానికి గురవుతున్నారు. అందులో భాగంగా ఆయా నియోజవర్గాల్లో నిరసనలకు దిగుతున్న విషయం తెలిసిందే. అనంతపురం అర్బన్, గుంతకల్లు, కదిరి, ధర్మవరం, మడకశిర, కళ్యాణదుర్గం తదితర నియోజకవర్గాల్లో అసంతృప్తులు, ఆగ్రహ జ్వాలలు కొనసాగుతున్నాయి. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న ప్రభాకర్ చౌదరికి టికెట్ దక్కక పోవడంతో ఆయన మద్దతు దారులు టిడిపి కార్యాలయంపైనే దాడి చేసి విధ్వంసాన్ని సృష్టించి పార్టీ జెండాలను, ఫ్లెక్సీలకు నిప్పు పెట్టారు. ఆదివారం తన మద్దతు దారులు, టిడిపి కార్యకర్తలు, నాయకులతో ప్రభాకర్ చౌదరి ఆత్మీయ సమావేశం నిర్వహించి పార్టీ అధిష్టాన వర్గం టిడిపి టికెట్ విషయంలో పునరాలోచించకపోతే కార్యకర్తల కోరిక మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు కూడా సిద్ధమని ప్రభాకర్ చౌదరి ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గుంతకల్లు నియోకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఉన్న మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ కూడా తనకు టికెట్ దక్కక్క పోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా బరిలో దిగాలన్న ఆలోచనలో ఉన్నట్లు ఆమేరకు కార్యకర్తల నుంచి ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. ధర్మవరం స్థానపు టికెట్ కోసం బిజెపి తరుపున మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తీవ్రంగా ప్రయత్నించారు. తనకే టికెట్ దక్కుతుందని చివరి వరకు ఆశించాడు. ధర్మవరం స్థానం టికెట్ దక్కకపోవడంతో రాబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గట్టి పట్టుదలతో ఉన్నట్లు ఆ మేరకు కార్యకర్తలు,మద్దతు దారుల నుంచి ఒత్తిడి ఉన్నట్లు తెలుస్తోంది. ధర్మవరం శాసనసభ టికెట్ స్థానం కోసం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఎవరికివారు తీవ్రంగా ప్రయత్నించారు. ప్రస్తుతం ఆ ఇద్దరు నాయకులు ఒకరిపై ఒకరు సెటైర్లు వేసుకుంటుండటంతో రాజకీయం రసవత్తరంగా మారింది. కదిరి శాసనసభ స్థానం టికెట్ మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా వివిధ రూపాల్లో ప్రయత్నించారు. తనకు కదిరి టికెట్ ఇవ్వలేదన్న కారణంతో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ఒక లేఖద్వారా టిడిపి నాయకుడు చంద్రబాబునాయుడుకు పంపారు. సోమవారం రోజు మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్ బాషా సీఎం జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. మడకశిర టిడిపి నేత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కూడా తన మద్దతు దారునికి మడకశిర టిడిపి టికెట్ ఇవ్వలేదని తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మడకశిర టిడిపి టికెట్‌ను మార్పుదల చేసి టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజుకు ఇవ్వాలని ఇప్పటికీ పార్టీ అధిష్టాన వర్గంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలియవచ్చింది. మార్పులు, చేర్పుల జాబితాలో ఎంఎస్.రాజు పేరు వెలువడుతుందని గుండుమల తిప్పేస్వామి మద్దతు దారులు ఎదురు చూస్తున్నట్లు సమాచారం. కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్‌గా ఉన్న ఉమా మ హేశ్వర్‌నాయుడు తనకు టికెట్ దక్కక పోవడంతో ఇప్పటి వరకు అజ్ఞాతంలో ఉంటూ వచ్చారు. శనివారం రోజు అకస్మాత్తుగా ఉమామహేశ్వర్‌నాయుడుని వైసీపీలోకి రావాలని ఆ పార్టీ నేతలు కలవడం, శనివారం రోజు కర్నూలు జిల్లా పర్యటనలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఉమామహేశ్వర్ నాయుడు, ఆయన మద్దతు దారులు వైసీపీ తీర్థం పుచ్చుకోవడం గమనించ దగ్గ విషయం. అనంతపురం పార్లమెంట్ టిడిపి టికెట్ కోసం జెసి పవన్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి తనయుడైన జెసి పవన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభకు టిడిపి తరుపున పోటీ చేసి ఓడిపోయారు. మళ్లీ ఈ ఎన్నికల్లో పోటీ చేసి తన సత్తా చాటాలని జెసి పవన్‌రెడ్డి ప్రయతి ్నంచినా ఫలితం దక్కలేదు. దీంతో జెసి పవన్‌రెడ్డి మద్దతు దారులు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు ఈ విధంగా పలు నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్ల అసంతృప్తిలో ఉండటం విశేషం.

# వేదోక్తంగా సూర్యోపాసన పూజలు



దాతలకు శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 31, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో అర్చకులు వేదోక్తంగా సూర్యోపాసన పూజలు నిర్వహించారు. అరుణపారాయణ, ఆదిత్యహృదయం పఠిస్తూ సూర్యనమస్కారా లాచరించారు. అనంతరం శ్రీ స్వామి వారికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించి పాల్గొన్న భక్తులు తీర్థప్రసాద వితరణ చేశారు. ఇక ఆదివారం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తులకు సులభరీతిలో దర్శనమయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. నిత్యార్జిత సేవలైన కుంకుమపూజ, చండీహోమం, శాంతికళ్యాణం, సుప్రభాతసేవ, శ్రీస్వామివారికి అభిషేకాధి పూజలు, లక్షకుంకుమార్చన, ఖడ్గమాలార్చన, శ్రీచక్రనవణార్చనల్లో భక్తులు పాల్గొన్నారు. వేసవి సందర్భంగా భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సిబ్బంది కొనసాగించారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కి చెందిన శ్రీ వేదపవర్ కంట్రోల్ సంస్థ ప్రతినితులు రు.1,01,116ల విరాళాన్ని ఆదివారం అందించారు. అలాగే కాకినాడకు చెందిన ఎన్ సత్యనారాయణ రు.1లక్ష విరాళాన్ని అధికారులకు అందించారు. దాతలకు అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**- అలరించిన నృత్యనీరాజనం** దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా ఆదివారం నాడు ఎం గాయత్రి శిష్యబృందంచే ఆంధ్రనాట్య ప్రదర్శన భక్తులను అలరించింది. అలరింపు, వినాయక కౌటం, మూషికవాహన, శివకైవారం, థిల్లాన, సంధ్యాసమయం, దశావతారములు తదితర అంశాల్లో గుణసింధు, తిలోత్తమ, లీలలాస్య, నివ్య, దీపిక, తనుశ్రీ, యశస్వి, ప్రవల్లిక, ఋత్విక, కార్తీక, హేమ, మోక్షిత, హేమశ్రీ, వివేక్, కళ్యాణిలు తమ నృత్యకౌశలంతో దుర్గమ్మకు నీరాజనాలందించారు.

**- భక్తులకు మెరుగైన సేవలందించాలి:** దుర్గమ్మను దర్శించుకునే భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన ధ్యేయంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఇఓ ఆదేశించారు. ఆదివారం ఆయన పలు విభాగాల అధికారులుతో సమావేశంఅయ్యి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్కింగ్, ప్రసాదముల కౌంటర్లు, డిజిటలైజేషన్, శానిటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

దుర్గమ్మ అలంకరణ నిమిత్తం 25 గ్రాముల బరువైన బంగారుపూసలు, పగడాల దండను హైదరాబాద్‌కు చెందిన చెరువు ఆంజనేయశాస్త్రి ఆయన కుటుంబసభ్యులతో కలిసి శనివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- అలరించిన నృత్యనీరాజనం:** ధర్మపథంలో భాగంగా శనివారం పలువురు కళాకారిణిలు నృత్యనీరాజనాన్ని దుర్గమ్మకు సమర్పించారు.

# టిడిపికి రాజీనామా.. - జగన్ సమక్షంలో పార్టీలో చేరనున్న అత్తారు

**కదిరి, మార్చి 31 ప్రభాతవార్త** కదిరి తెలుగుదేశం పార్టీకి మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మ ఈడియా సమావేశంలో తెలిపారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే అత్తారు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీకి రాజీనామా లేఖను జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబుకు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల కాలం తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా, విప్‌గా కొనసాగానని, పార్టీ అధికారంలో లేకపోయినా కార్యకర్తలకు, నాయకులతో పార్టీ కార్యక్రమాలు



రాజీనామా లేఖను చూపుతున్న మాజీ ఎమ్మెల్యే అత్తారు

నిర్వహజస్తు వచ్చానన్నారు. తనకు మైనార్టీలకు చేసిన ద్రోహంపై ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో తాను అభివృద్ధి చెందుతున్న కొంత మంది ఓర్వలేక సమావేశంలో అవమానం చేశారన్నారు. ఇవి బరించలేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి నేడు 1న సోమవారం కదిరి పర్యటనకు బస్సు యాత్రలో భాగంగా వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసీపీలో చేరుతున్నట్లు కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తారు తెలిపారు. ముస్లిం మైనార్టీలంతా తమకు సహకరించాలని ఆయన కోరారు.

# సెయింట్ పాల్స్ చర్చిలో లోకేష్ ప్రార్థనలు

**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని మంగళగిరి సెయింట్‌పాల్స్ లూథరన్ చర్చిలో టిడిపిజాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ ఆదివారం సంద ర్శించారు. క్రైస్తవ సోద రులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. లోకేష్‌ను క్రైస్తవ మతపెద్దలు సాదరంగా ఆహ్వా నించి ఆశీస్సు లు అందిం చారు. మానవాళి సుఖశాంతులతో జీవిం చటానికి క్రీస్తుబోధనలు దోహదపడతాయని, శత్రువులపైన కూడాక్రీస్తు చూపిన దయ, క్షమా గుణాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు.



1-4pg7exHMNWJQE.qxd:1-4pg7exHMNWJQE.qxd 01/01/01 7:46 AM Page 1



# కార్యకర్తల నిర్ణయం మేరకే నడుచుకుంటా

**- ఆత్మీయ సమావేశంలో అనంతపురం మాజీ శాసనసభ్యుడు వైకుంఠం ప్రభాకర్ చౌదరి**



**అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో** పార్టీ టికెట్ ఇవ్వకపోవడంపై కార్యకర్తల అభిప్రాయం మేరకే నడుచుకుంటానని, వారు కష్టాలలో వెంట ఉన్నారని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని కమ్మభవన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి వేలాదిగా జనం తలివచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. అనేక దశాబ్దాలుగా రాజకీయంగా ప్రయాణం చేశామని, ప్రయాణంలో భాగంగా ఆత్మీయుల కలయికలు ఏర్పాటు చేద్దామని పిలుపు ఇవ్వడంతో, స్వచ్ఛందంగా తరలి వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. పార్టీ మారాలంటే ఎప్పుడో మారవచ్చు ఏ తప్పు ఎక్కడ చేయలేదు, ఆస్తులు అమ్ముకొని రాజకీయం చేశాం ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. కార్యకర్తల అభిప్రాయం ప్రకారం నడుచుకుంటామని, వారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయమంటే చేస్తామన్నారు. కష్టాలలో నష్టాలలో ఉన్నటువంటి వారే బంధువలని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నిన్నటి వరకు రాజ్యసభకు పంపిస్తామని అనేక ఆఫర్లు వచ్చాయని,
అధినాయకుని మీద నమ్మకం ఉందని, కార్యకర్తలు సంయమనం పాటించాలని పేర్కొన్నారు. ప్రజలకు జవాబుదారీగా పని చేశానని రాయలసీమలో ముఠా తగాదాలు ఆపాలని సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తిగా ఫ్యాక్షనిజం రూపుమాపడానికి కృషి చేశామన్నారు. పార్టీలో ఉన్నా లేకపోయినా ఈ ఊరు బాగుపడాలని కృషి చేశానని, నాకు ఎవరితో శత్రుత్వం లేదని అన్ని పార్టీల నాయకులు ఫోన్ చేసి మీకు అన్యాయం జరిగిందని, పేర్కొన్నారని తప్పును.. తప్పు అని చెప్పే వ్యక్తిత్వం నాదని, గన్ మెన్ లేకుండా రాష్ట్రమంతా పర్యటించగల ధైర్యం ఉందన్నారు. నాలాంటి వాడు శాసనసభ్యుడు అయితే పార్టీకి అవసరమని చంద్రబాబుకు గుర్తు చేశారు.



## ఆంధ్రాకు రవాణాచేస్తున్న తెలంగాణా మద్యం సీజ్

**జగ్గయ్యపేట, మార్చి 31, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఆదివారం వాహనాలను తనిఖీచేస్తున్న ఎస్ఇబి అధికారులు ఒక ఆటోలో అక్రమంగా రవాణా చేస్తున్న మద్యాన్ని కనుగొని ఆటో డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. తెలంగాణాలోని కోదాడ పట్టణం నుండి ఆంధ్రాలోని జి కొండూరు గ్రామానికి ఆటోలో రూ.1,62,325ల విలువైన మద్యం సీసాలను స్వాధీనపర్చుకున్నట్లు ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ మణికంఠరెడ్డి తెలిపారు. విటిపిఎస్ ఉద్యోగుల ఆర్డర్ మేరకు వారు కోరిన విధంగా డోర్ డెలివరీ చేస్తున్న మరో ముగ్గురు గురించి నిందితుడు ఇచ్చిన వాగ్మూలంతో కేసు నమోదుచేసి వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# నా నిర్ణయం పార్టీ అధిష్టానానికి తెలిపా

**అనుకూల ఫలితం వస్తుందని ఆశిస్తున్నా, రాకపోతే నా నిర్ణయాన్ని అమలు చేస్తా - గోనుగుంట్ల సూర్యనారాయణ**



మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త** నా నిర్ణయాన్ని ఇప్పటికే బిజెపి అధిష్టానికి తెలిపానని, దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని కూడా తనకు తిరుగు సమాచారం వచ్చిందని గోనుగుంట్ల సూర్యనారాయణ తెలిపారు. తనకు అనుకూలంగా ఫలితం వస్తుందని ఆశిస్తున్నానని, ఒకవేళ రాకపోతే కార్యకర్తలతో సంప్రదించి తన నిర్ణయాన్ని అమలు చేస్తానని ఆయన భావోద్వేగంతో అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో కార్యకర్తలు, అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో కార్యకర్తలు ఇచ్చిన సలహాలు, సూచనలను ఆయన ఆలకించారు. అనంతరం గోనుగుంట్ల మాట్లాడుతూ ప్రాణాలు ఉన్నంతవరకూ అధికారంలో ఉన్నా, లేకున్నా ధర్మవరం ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. తాను ధర్మవరం వాసినని, 1975 నుండి 1984 వరకూ ధర్మవరంలోనే విద్యాభ్యాసం చేశానని తెలిపారు. 1984లో ప్రభుత్వ జూనియర్ కళాశాల చైర్మన్‌గా కూడా పనిచేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పాటుపడినట్లు తెలిపారు. 1994 ఎన్నికల్లో ధర్మవరం, పెనుకొండ నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థుల గెలుపుకోసం శాయశక్తులా పనిచేయడంతో పాటు చెరొక లక్ష రూపాయల ప్రకారం విరాళం కూడా ఇచ్చినట్లు తెలిపారు. 1999 ఎన్నికల్లో కూడా ఎంతో ఖర్చుచేసి ధర్మవరం టిడిపి అ భ్యర్థిని గెలిపించగా ఆ డిక్లకేషన్ ఫారాన్ని కేతిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డికి అమ్ముకున్నది పడమటివారు(పరిటాల) కాదా అంటూ ఆరోపించారు. ఆనాడే ధర్మవరంను నాశనం చేయాలని, తాము తప్ప ఎవ్వరూ అభివృద్ధిలోకి రాకూడదన్న దురాలోచనకు పునాధి పడిందని వాపోయారు. 2008లో యువగర్జనతో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని తెలిపారు. 2009 ఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు తనకు ఫోన్‌చేసి బిఫారం ఇస్తాను రమ్మనారని, తాను తక్షణం హైదరాబాదు వెళ్ళి చంద్రబాబును కలవగా ధర్మవరంను సిపిఐకు కేటాయించినట్లు చెప్పారని వాపోయారు. ఒక నాయకురాలు అడ్డుపడడంవల్లనే తనకు బిఫారం రాలేదని తరువాత తెలిసిందని పరిటాల సునీతను పరోక్షంగా ప్రస్తావించారు. సిపిఐ అభ్యర్థి జగదీష్‌ను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని చంద్రబాబుకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గెలిపించారని మండిపడ్డారు. స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీచేసిన తనకు రెండవ స్థానం దక్కిందన్నారు. తన ఓటమికి 2009లో పరిటాల కుటుంబం బీజం వేసిందని వాపోయారు. తరువాత చంద్రబాబు తనకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారన్నారు. ఆ ఐదేళ్ళలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు హత్యలకు గురయ్యారని, వాటికి వ్యతిరేకంగా పోరాడినట్లు తెలిపారు. 1914 ఎన్నికల్లో అందరి కృషితో ఎంఎల్ఎగా గెలుపొందానన్నారు. తాను గెలవగానే భయపడి వైసిపి నాయకులు పెద్దసంఖ్యలో ఊర్లువిడచి వెళ్ళారని, అయితే తిరిగి వారిని పిలిపించి రౌడీయిజానికి, ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండాలని వైసిపి వారితో పాటు తమ కార్యకర్తలకు సూచించినట్లు తెలిపారు.

# ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పింఛన్లు అందచేసేలా చూడండి

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి చంద్రబాబు లేఖ - పింఛన్లు పంపిణీకి చర్యలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వండి: ఎన్నికల కమిషన్‌కు వినతి**

**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి ఆదివారం లేఖ రాశారు. లేఖలో అంశాలిలా ఉన్నాయి. ఎన్నికల కోడ్ కారణంగా వలంటీర్లతోపెన్షన్ల పంపిణీని నిలిపివేస్తూ తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసిన విషయం విదితమే అనిపేర్కొన్నారు. వలంటీర్ల ద్వారా పెన్షన్ల పంపిణీపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఉన్న కారణంగా లబ్దిదారులకు నగదు అందించేందుకు ఏర్పాట్లు చేయలని కోరారు. వృద్ధులు, వితంతువులు, ఇతర లబ్దిదారులకు నగదు రూపంలో పెన్షన్ మొత్తం చెల్లించాలని కోరారు.


**పెన్షన్ మొత్తాన్ని బ్యాంకుల నుంచి తీసుకెళ్లటానికి సచివాలయ సిబ్బందిని అనుమతించాలి** గ్రామ సచివాలయం ఉద్యోగులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా సకాలంలో ఎటువంటి జాప్యం లేకుండా పెన్షన్ పంపిణీ జరిపేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. దీని కోసం సచివాలయ సిబ్బంది పెన్షన్ మొత్తాన్ని బ్యాంకుల నుంచి తీసుకుని వెళ్లటానికి అనుమతించాలని కోరారు. దీనికి అవసరమైన అనుమతులు ఇవ్వాలన్నారు. పెన్షన్ల పంపిణీకి అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేయలేదనే సమాచారం అందుతోందని అన్నారు. ఈ కారణంగా పెన్షన్ల పంపిణీకి అవసరమైన నిధులను వెంటనే అందుబాటులో ఉంచాలని కోరారు. గతంలో ఇచ్చిన విధంగా 1 నుంచి 5వ తేదీ మధ్య పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయటానికి అవసరమైన యంత్రాంగాన్ని, నిధులను సిద్ధం చేయాలని కోరారు. కాగా ప్రభుత్వ ప్రధానకార్యదర్శితోపాటు, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి కూడా చంద్రబాబు లేఖ పంపారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీకి తగు చర్యలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని సిఇవోను చంద్రబాబు కోరారు.

**ప్రభుత్వ ఖనాజాలో నిధులు లేని కారణంగా ఆగకూడదు: ఇంటింటికీ వెళ్లి పెన్షన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలి:** రాష్ట్రంలో సోమవారం పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చేయాలని,
లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 'డోర్ టు డోర్' విధానంలో పెన్షన్లు అందజేలా చూడాలన్నారు.
ప్రభుత్వ ఖజానాలో నిధులు లేనికారణంగా పెన్షన్ల పంపిణీ ఆగకూడదని, వెంటనే అవసరమైన నిధులు కేటాయించి పెన్షన్ల పంపిణీ పూర్తిచేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్యం, లౌకికవాద రక్షణే మా విధానం

**రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బిజెపి**

**సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు**




**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 31, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, నీతినిజాయితీని రక్షించుకోవడమే మా ప్రధాన పోరాటమని సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆదివారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లోని ఎంబిభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో రాఘవులు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో రాజ్యాంగ మౌలిక విలువల పునా దులను ధ్వంసం చేస్తున్నదని, దాన్ని కాపాడుకోకపోతే ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించలేమని, ఫలితంగా దేశభవిష్యత్తు అంధ కారంలోకి పడి పోతుందన్నారు. దేశాన్ని రక్షించు కోవడం కోసమే ప్రతిపక్షాలు ఇండియా కూటమిలో ఉన్నాయన్నారు. బిజెపి మతోన్మాద విధానాలను ప్రశ్నిస్తూ విస్తారంగా దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు వివరిం చారు. బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలను కకావికలం చేస్తోందని, రాజ్యాంగ వ్యవస్థలను ప్రయోగించి భయభ్రాంతులకు గురిచేస్తోందని అన్నారు. ప్రతిపక్ష నాయకుల ఫిరాయింపులను ప్రోత్సహించి వారికి బిజెపి టికెట్లు ఇస్తోందన్నారు.

దేశంలో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలని, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఆపరేషన్ ఆకర్ష పేరుతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి అదే పంథాతో బిఆర్ఎస్ ఎమ్మె ల్యేలను చేర్చుకుంటున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అప్రజాస్వామికమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు ఎస్.వీరయ్య అన్నారు. మేడిగడ్డ కుంగిపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మరమ్మత్తుతు చేపట్టాలంటే బిఆర్ఎస్ పార్టీ అంటుంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు పగుళ్లు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులంటున్నారని వివరించారు. రాష్ట్రంలో వేసవితోపాటు కరువు ప్రారంభమైందని, కరువు పీడిత ప్రాంతాల్లో ఒక్క మంత్రి పర్యటించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతా రాములు, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, టి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చాక మైనింగ్ దోపిడీపై తొలి విచారణ

**- అయిదేళ్లలో అన్ని పాలనా వ్యవస్థలను ధ్వంసం చేసిన జగన్ - వలంటీర్ వ్యవస్థ సేవలను సమర్ధవంతంగా వినియోగిస్తాం - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

**అమరావతి, మార్చి31, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక గత అయిదేళ్లుగా జెగ్యాంగ్ యధేచ్ఛగా సాగించిన మైనింగ్ దోపిడీపైనే మొట్టమొదటిగా విచారణ జరుపుతామని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి రూరల్ కుంచనపల్లి అన్నపూర్ణ రెసిడెన్సీ వాసులతో ఆదివారం ఉదయం లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు.. రాష్ట్రంలో అయిదేళ్ల జగన్‌పాలనలో జ్యూడీషియరీ తప్ప అన్ని పాలనా వ్యవస్థలను ధ్వంసం చేశారన్నారు. ముఖ్యమంగా మైనింగ్ శాఖలో లేనవి ఉన్నట్టుగా చూపి భారీఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. ఎన్‌జిటి ఆదేశాలను సైతం బేఖాతరు చేసి సహజవనరులను విచ్చలవిడిగా దోచుకున్నారని తెలిపారు.. వీటన్నింటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సరళతరమైన ఇసుక విధానాన్ని తీసుకొచ్చి, నిర్మాణరగానికి గత వైభవం తెస్తామన్నారు. విశాఖలో రుషికొండ, ఉండవల్లిలో సహజసిద్ధమైన కొండలను పిండిచేసి సొమ్ముచేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. మూడు రాజధానుల పేరుతో నాటకమాడిన జగన్ అయిదేళ్లుగా ఏ ఒక్క ప్రాంతంలో ఒక్క ఇటుక వేసిన పాపాన పోలేదన్నారు. ఆయన మాత్రం రూ.500 కోట్లతో విశాఖలో ప్యాలెస్ కట్టుకున్నారన్నారు. జగన్ సర్కారు అరాచకాన్నిప్రశ్నిస్తున్నందుకు మాపై తపుపడుకేసులు బనాయించారని అన్నారు. ఇటీవల విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, 2024 ఎన్నికల తర్వాత చంద్రబాబుపై మరో 11 కేసులుపెడాతామని అంటున్నారని, బాంబులకే భయపడని కుటుంబం మాది అని అన్నారు. మీ తప్పుడు కేసులకు భయపడతామా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు రాష్ట్ర అభివృద్ధిపై తప్ప డబ్బు సంపాదనపై ధ్యాస లేదన్నారు. అలా ఉండి ఉంటే హైటెక్ సిటీ నిర్మాణానికి ముందు వెయ్యిఎకరాలు, అమరావతి రాజధానిగా ప్రకటించే ముందు 500 ఎకరాలు కొనేసి ఉండేవారన్నారు. అభివృద్ధి, సంక్షేమాలను జోడెడ్ల బండిలా నడిపించాలన్నది టిడిపి సిద్ధాంతం అని అన్నారు. ఒక్క కియా పరిశ్రమతో అనంతపురం జిల్లా ప్రజల తలసరిఆదాయం రూ.30వేలకుపెరిగిందని తెలిపారు.. కియా వల్ల 50 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించాయని తెలిపారు. రాబోయే రోజుల్లో అలాంటివి వంద తెచ్చి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు తీయిస్తామని అన్నారు. చంద్రబాబు ముందుచూపుతోరెండున్నర దశాబ్దాల క్రితం సైబర్ టవర్‌నస నిర్మాణంతో ఐటిని అభివృద్ధి చేయటం వల్ల ఈరోజు హైదరాబాద్‌లో 10 లక్షల మంది బిడ్డలకు ఉద్యోగావకాశాలు లభించాయని తెలిపారు. అదేవిధంగా విశాఖలో ఐటిని అభివృద్ధి చేయాలని లక్ష కోట్ల విలువైన ఆదానీ డాటా సెంటర్‌ను రప్పించి, గత ప్రభుత్వంలో భూమిని కూడా కేటాయించామని తెలిపారు. ఈరోజు ఆ సంస్థ ఎటువెళ్లిందో తెలియదన్నారు. మా మొట్టమొదటి ఎజెండా యువతకు ఉద్యోగాల కల్పన అని చెప్పారు. ఇపుడున్న పరిస్థితుల్లోకష్టతరమైనా ఆ లక్ష్యాన్ని సాధిస్తామని లోకేష్ వ్యాఖ్యానించారు.



ఆదివారం కుంచనపల్లిలో స్థానిక ప్రజలతో మాట్లాడుతున్న నారా లోకేష్

**వంటీర్ వ్యవస్థను మెరుగ్గా తీర్చిదిద్దుతాం:** రాబోయే రోజుల్లో వలంటీర్‌వ్యవస్థను పటిష్టం చేసి, మెరుగైన సంక్షేమాన్నిప్రజలకు అందజేస్తామని లోకేష్ అన్నారు. ఈవ్యవస్థను స్థానిక సంస్థలతో అనుసంధానిస్తే ఇంకా మంచి ఫలితాలు వచ్చే అవకాశంఉందని తెలిపారు. జగన్ ప్రభుత్వం వలంటీర్లను తమ స్వార్ధ రాజకీయాల కోసం వాడుకుంటోందని,
రాజకీయాలకు అతీతంగా వలంటీర్ వ్యవస్థ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంక్షేమ వారధిగా ఉండేలా తీర్చిదిద్దుతామని అన్నారు. దశాబ్దాల కాలం పోలవరాన్ని72 శాతం పూర్తిచేసింది గత టిడిపి ప్రభుత్వమే అని చెప్పారు. అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్టును మేమే పూర్తిచేస్తామన్నారు. జోన్లవారీగా అధునాత పంటలను ప్రోత్సహిస్తామని, పెట్టుబడులను తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని లోకేష్ తెలిపారు..

జగన్ గొప్పనటుడు అని, ఆయన సినిమాల్లోకి వెళ్లుంటే భాస్కర్ అవార్డు వచ్చి ఉండేదన్నారు. బాబాయిని లేపేసి నాటకాలాడుతునాన్నరి లోకేష్ దుయ్యబట్టారు.

# వలంటీర్లు పింఛన్ ఇచ్చే విధానంలో పొరపాటుందని ఎన్నికల కమిషన్ గమనించింది

**పింఛన్లు సజావుగా అందేలా చూడాల్సిన బాధ్యత సిఎస్‌దే**

**- మీడియా సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**



**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** పెన్షన్ పంపిణీలో వలంటీర్ల ప్రమేయం ఉండకూడదని ఈసి ఉత్తర్వులివ్వలగానే జగన్ రెడ్డికి పిచ్చినట్టు వ్యవహరిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు.. వలంటీర్లు పెన్షన్ ఇచ్చేవిధానంలో పొరపాటుటుందని చీఫ్ ఎన్నికల కమిషన్ గమనించిందన్నారు.. పెన్షన్ల పంపిణీ సజావుగా సాగాలని, ఏ ఒక్క పెన్షన్‌దారుడు కూడా ఇబ్బంది పడకుండా చూడాలని చంద్రబాబు సిఎస్‌కు, సిఇఒకు లేఖలు రాశారని తెలిపారు.. 1వ తేదీ నుంచి5 తేదీ వరకు ప్రత్యామ్నాయ మార్గంలో పెన్షన్ సజావుగా అందేట్టు చూడాల్సిన బాధ్యత సిఎస్ జవహర్‌రెడ్డిదే అని అన్నారు. తెలుగుదేశం పార్టీ వలంటీర్ల వ్యవస్థకు వ్యతిరేకం కాదని, జగన్‌రెడ్డికి వలంటీర్ల బానిసత్వానికి వ్యతిరేకమని రామయ్య పేర్కొన్నారు.

**పెన్షన్ అందకుండా జగన్‌రెడ్డి కుట్రలు:** పెన్షన్‌దారులెవ్వరూ భయపడాల్సిన పనిలేదని, వలంటీర్ల ద్వారా పంపిణీ ఇవద్దంటే ప్రత్యామ్నాయ మార్గాలు చేస్తారన్నారు. ఒక్కరి పెన్షన్ కూడా పంపిణీ ఆగదు అని తెలిపారు. ఒకవేళ జగన్ రెడ్డి ఆపాలని చూసినా ఆగదు అని అన్నారు. ఒక్క అవ్వా, తాక కూడా ఇబ్బంది పడకూడదని, సక్రమంగా పెన్షన్‌దారులకు పెన్షన్ డబ్బులు చేరాలని ఎన్నికల కమిషన్‌కు మా అధినేత చంద్రబాబు లేఖరాశారన్నారు. ఈ లేఖ చూసైనా జగన్‌రెడ్డి నోటిమీద వేలు వేసుకోవాలన్నారు. కానీ తప్పుడు కూతలతో వైసిపివిద్రవీగుతోందని అన్నారు. 1వ తేదీ నుంచి 5 తేదఈ వరకు ప్రత్యామన్నాయ ఏర్పాట్లు చేసి పెన్షన్ సజావుగా అందేటట్టుగా చూడాల్సిన బాధ్యత సిఎస్ జవహర్‌రెడ్డిదే అని హెచ్చరించారు. జగన్‌రెడ్డి ఆట ముగిసిందని, వైసిపి నాయకుల భవిష్యత్ ఇక అంధకారమే అని అన్నారు. వైసిపిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగాఉన్నారని అన్నారు. ఎన్డీమే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని వర్ల రామయ్య పేర్కొన్నారు.



ఆదివారం చంద్రబాబును బాపట్లలోకలిసిన జంగా కృష్ణమూర్తి తదితరులు

## చంద్రబాబును కలిసిన వైసిపి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

**- గురజాలలో జరిగే 'శంఖారావం' సభలో టిడిపిలో చేరిక**

**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లాకు చెందిన బిసి నేత, వైసిపి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తియాదవ్ ఆదివారం బాపట్లలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడును కలిశారు..
త్వరలో గురజాలలోజరిగే
'శంఖారావం' సభ వేదికగా అనుచరులతో కలిసి జంగా కృష్ణమూర్తి పార్టీలో చేరనున్నారు.
ఈ కార్యక్రమంలో
నరసరావుపేట ఉమ్మడి కూటమి టిడిపి
అభ్యర్థి లావు
శ్రీకృష్ణదేవరాయలు, గురజాల ఉమ్మడి కూటమి టిడిపి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తదితరులున్నారు.

# వందరోజుల పాలన అట్టర్‌ఫ్లాప్!



**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వంద రోజుల పాలన అట్టర్‌ఫ్లాప్ అయిందని బిఆర్ఎస్ తాజా మాజీ ఎంపీ ప్రస్తుత ఆ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ జిల్లా బిఆర్ఎస్ అద్యక్షులు తాతా మధుసూదన్‌రావు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య తదితరులు ఆయనకు స్వాగతం పలికి నామతో కలిసి పాలేరు రిజర్వాయర్‌ను సందర్శించారు. అదే విధంగా ఎండిపోయిన వరి పంటను వారు పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయని ఆరోపించారు. రైతులకు ఎటువంటి మేలు జరగడం లేదని రైతు భరోసాతో సహా రైతులకు అందాల్సిన సహాయం ప్రభుత్వం నుంచి అందడం లేదని వారు పేర్కొన్నారు. పాలేరు డివిజన్‌లో ఎండిపోతున్న పంటలను రక్షించడానికి కనీసం ఒక తడి నీరు ఇవ్వాల్సి ఉందని కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నోటికాడికి వచ్చే పంట పూర్తిగా ఎండిపోయిందని వారు అన్నారు. పాలేరు జలాశయాన్ని ఇప్పటికే సాగర్‌జలాల ద్వారా నింపి ఉంటే కనీసం పాలేరు పాత కాలువ పరిధిలో పోలాల్లోని పంట రైతులకు దక్కేది అని వారు అభిప్రాయపడ్డారు. రిజర్వాయర్ డెడ్ స్టోరేజికి వచ్చినప్పటికి సాగర్ నీటితో నింపే ప్రయత్నం జరగడం లేదని దీనివల్ల తాగునీటి సమస్య కూడా తలెత్తిందని వారు పేర్కొన్నారు. వెంటనే సాగర్ జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాగర్ జలాలతో పాలేరు జలాశయం నింపాలంటూ ఆ పార్టీ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించారు. ఇబ్బందుల్లో ఉన్న రైతుల్ని ఓదార్చేందుకే తాము వచ్చినట్లు వారు రైతులకు తెలిపారు. ఖమ్మంజిల్లా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఆదివారం ఆయన ఖమ్మం జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దాదాపు ఆదివారం నామ పర్యటనతో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థి ప్రారంభించి నట్లయింది. రైతుల సమస్యలపై మాట్లాడిన నామ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓట్లు వేసి గెలిపించాలని అప్పుడే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ శాసనసభ్యురాలు చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి తలపెట్టిన టివివిపి ఆసుపత్రుల కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మె విరమణ

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది సోమవారం నుంచి నిర్వహించ తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ తెలిపారు. మూడు నెలలుగా సిబ్బందికి వేతనాలు లేకపోవడంతో ఏప్రిల్ 1 నుంచి సమ్మెకు దిగనున్నట్లు టీవీవీపీ కమిషన్ డా.అజయ్ కుమార్‌కు నోటీసు అందజేశారు. అయితే, ఆజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని ఉద్యోగులకు పెండింగ్ వేతనాల విషయంపై హెల్త్, మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు ఫైనాన్స్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుతో చర్చించి పెండింగ్ బిల్లులు క్లియర్ అయ్యేలా చూశారని తెలిపారు. దీంతో టీవీవీపీ ఆసుపత్రులకు బడ్జెట్ రిలీజ్ చేయడం జరిగిందనీ, ఒకటి రెండు రోజుల్లో కార్మికులందరికీ పెండింగ్ జీతాలు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని డా.అజయ్ తెలిపారు.

కాగా, టీవీవీపీ సిబ్బందికి పెండింగ్ వేతనాలను విడుదల చేసినందుకు మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు ఫైనాన్స్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు,
టీవీవీపీ కమిషనర్ డా.అజయ్ కుమార్‌కు యూనియన్ నాయకుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా నరసింహ తెలిపారు.

# సన్‌రైజర్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం

## అనూహ్యంగా తడబడిన హైదరాబాద్ జట్టు




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా జరిగిన 12వ మ్యాచ్‌లో మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 6 పరుగులు, 7 వికెట్ల తేడాతో 168 పరుగులు చేసి గుజరాత్ టైటాన్స్ జట్టు విజయం సాధించింది. దీంతో గుజరాత్ టైటాన్స్ రెండో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సొంత మైదానంలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు దంచుకున్నారు. లక్ష్య ఛేదనకు దగిన గుజరాత్ ప్రారంభం నుండి పక్కా ప్రణాళికతో ఆడింది. ఓ వైపు రెండు కీలక వికెట్లు పడినా బౌండరీలతో విరుచుకుపడ్డారు. ఇంపాక్ట్ ప్లేయర్ సాయి సుదర్శన్ 36 బంతుల్లో 45 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్, డేవిడ్ మిల్లర్ 27 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో ధాటిగా ఆడి అద్భుత ఇన్నింగ్ ఇచ్చారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 162 పరుగుల ఛేదనలో ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ 28 బంతుల్లో 36 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, వృద్ధి మన్ సాహాలు 13 బంతుల్లో 25 పరుగులు, ఒక ఫోరు, 2 సిక్స్‌లతో ధనాధన్ ఆడారు. అచ్చొచ్చిన మైదానంలో గిల్ మరింత ప్రమాదరకంగా కనిపించాడు. ఇద్దరూ తొలి వికెట్‌కు 36 పరుగులు జోడించారు.

ఆ తర్వాత కాసేపటికే గిల్‌ను మయాంక్ బుట్టలో వేసుకున్నాడు. తదుపరి విజయశంకర్ 11 బంతుల్లో 14 పరుగులు, 2 పోర్లు చేసి 168 పరుగులతో సన్‌రైజర్స్ హైదరాబాద్ లక్ష్యాన్ని ఛేదించారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలోనే రికార్డు స్కోరు కొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు గుజరాత్‌తో పోరులో మాత్రం అనూహ్యంగా తడబడింది. బ్యాటింగ్‌కు స్వర్గధామమైన అహ్మదాబాద్ పిచ్‌పై పరుగులు చేయడానికి అవస్థలు పడింది. ఏ ఒక్క బ్యాటరూ 30 పరుగులు దాట లేక వెల్లకిల్లపడ్డారు. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ ప్రారంభించింది. తొలి నుండి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తడబడుతూనే బ్యాటింగ్ చేసి యువ బ్యాటర్లు చివరి వరకూ పోరాడటంతో అతి కష్టం మీద 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. గుజరాత్ టైటాన్స్ బౌలింగ్‌ధాటిని ఎదుర్కోలేక టాపార్డర్ చేతులెత్తేశారు. 34పరుగులకే మయాంక్ 16 పరుగులతో ఔట్ అయినా, అభిషేక్ జతగా హెడ్ 19 పరుగులు మాత్రమే చేశాడు.

దాంతో పవర్ ప్లేలోనే కమిన్స్ సేన వికెట్ నష్టానికి 56 పరుగులు చేసింది. ఆ తర్వాత నూర్ అహ్మద్ సూపర్ డెలివరీతో హెడ్‌ను బౌల్డ్ చేశాడు. అక్కడతో వికెట్ల పతనం మొదలైంది. కమిన్స్ సేకు షాక్ తగిలింది. విధ్వంసక ఆటగాళ్లు అభిషేక్ శర్మ 29 పరుగులతోను, క్లాసెన్ 24 పరుగులు, మర్క్‌రమ్ 17 పరుగులతో సరిపెట్టడంతో భారీ స్కోరు చేయలేకపోయారు. చివర్లో కుర్రాళ్లు అబ్దుల్ సమద్ 29 పరుగులతో నాటౌట్‌గాను, షహ్‌బాజ్ అహ్మద్ 22 పరుగులు చేసి పోరాడారు.



### మియామి ఓపెన్ టెన్నిస్‌లో

# బోపన్న ఆల్ టైమ్ రికార్డు

## 44 ఏళ్ల వయసులో 1000వ టైటిల్ సాధించిన ఘనత

**న్యూఢిల్లీ:** భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న అద్భుతాలు చేస్తూ విజయాల బాటలో పరుగులు పెడుతున్నాడు. తాజాగా డబుల్స్ విభాగంలో మియామి ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుని బోపన్న ఆల్ టైమ్ రికార్డును సృష్టించాడు. సహచరుడు మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి మియామి ఓపెన్ ఫైనల్‌లో క్రొయేషియా ప్లేయర్ ఇవాన్ డొడిక్-అమెరికన్ ప్లేయర్ ఆస్టిన్ క్రాజిసెక్‌పై 6-7, 6-3, 10-16 తేడాతో విజయం సాధించాడు. దీంతో 44 ఏళ్ల వయస్సులో 1,000 టైటిల్ సాధించిన ఆటగాడిగా రోహన్ రికార్డు నమోదు చేశాడు. కొద్ది నెలల క్రితమే మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ మెన్స్ డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న ఇప్పుడు ఈ విజయంతో మరోసారి రికార్డులకు ఎక్కాడు. అంతేకాకుండా లియాండర్ పేస్ తర్వాత తొమ్మిది ఏటీపీ మాస్టర్స్ 1,000 ఈవెంట్ల ఫైనల్స్‌కు చేరిన రెండో భరత్ టెన్నిస్ ఆటగాడిగాను బోపన్న నిలిచాడు. కాగా మియామి ఫైనల్‌లో రోహన్ జోడీకి గట్టి పోటీనే ఎదురైంది. డొడిక్-ఆస్టిన్ మొదటి రౌండ్‌ను గెలిచారు. అయినా సరే ఎలాంటి వత్తిడికి గురి కాకుండా రెండో రౌండ్‌లో రోహన్-ఎబ్డెన్ దూకుడుగా ఆడి 10-6 తేడాతో మూడో రౌండ్‌లో విజయం సాధించి టైటిల్‌ను పట్టుకున్నాడు. ఈ మధ్యే ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ మెన్స్ డబుల్స్ టైటిల్‌ను భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న కైవసం చేసుకున్నాడు. ఫైనల్లో ఆస్ట్రేలియన్ ప్లేయర్ ఎబ్డెన్‌తో కలిసి ఆడిన బోపన్న, ఇటలీ జోడి సిమోన్-వాహసోరి జోడిపై జయభేరి మోగించారు. తద్వారా తొలిసారి పురుషుల డబుల్స్ గ్రాండస్లామ్ టైటిల్ నెగ్గిన ఆటగాడిగా భారత్ వెటరన్ ఆటగాడు బోపన్న నిలిచాడు. అతి పెద్ద వయస్సులో ఆస్ట్రేలియా గ్రాండ్ స్లామ్ నెగ్గిన ఆటగాడిగానూ 43 ఏళ్ల బోపన్న రికార్డులు తిరగరాశాడు. 60 ప్రయత్నాల్లో విఫలమైన బోపన్న ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తూ 61వ ప్రయత్నంలో మెన్స్ డబుల్స్ టైటిల్‌ను సాధించాడు.

## ఏప్రిల్‌లో టి-20 వరల్డ్ కప్‌కు భారత్ జట్టు ఎంపిక




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జూన్ నెలలో జరిగనున్న ప్రతిష్టాత్మక టీ 20 ప్రపంచ కప్ టోర్నీ కోసం సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ వరల్డ్ కప్ టోర్నీ కోసం ఏప్రిల్ ఆఖరి వారంలో భారత్ జట్టును ఎంపిక చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. జట్టు ప్రకటనకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ మే నెల 1వ తేదీని చివరి తేదీగా ప్రకటించింది. ఒక వేళ టీమ్‌లో ఏమైనా మార్పులు, చేర్పులూ చేయాలనుకుంటే మే 25వ తేదీ వరకూ అవకాశం కల్పిస్తూ నిర్ణయించింది. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో సెంట్రల్ కాంట్రాక్టు ప్లేయర్లతో పాటు, పలువురు యువ క్రికెటర్లు బిజీగా ఉన్నారు. ఏప్రిల్ నెలాఖరుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తొలి దశ మ్యాచ్‌లు పూర్తవుతాయి. అప్పటి లోగా క్రికెటర్ల ప్రదర్శన, ఫిట్‌నెస్, ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటూ జట్టు ఎంపిక ఉంటుందని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వర్గాలు వెల్లడించాయి.

# పాక్ క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా బాబర్ ఆజం

## బాధ్యతలు చేపట్టిన స్టార్ బ్యాటర్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ క్రికెట్ జట్టులో మరోసారి కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. పాక్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ బాబర్ ఆజామ్ తిరిగి జట్టు కెప్టెన్‌గా నియమిస్తూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బాబర్ తిరిగి జట్టు కెప్టెగా బాధ్యతలు స్వీకరించినట్లు పాక్ క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. సెలక్షన్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసిన మీదట బాబర్ ఆజామ్ తిరిగి జట్టు సారధిగా నియమించినట్లు తెలియచేసింది. దీంతో జూన్‌లో ప్రారంభమయ్యే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో పాకిస్థాన్ జట్టును ముందుకు నడిపించడంలో బాబర్ కీలకంగా వ్యవహరించనున్నాడు. టీ 20 ఫార్మాట్‌తో పాటు, వన్డే ఫార్మాట్‌కు సైతం తానే నాయకత్వం వహించనున్నట్లు వెల్లడించింది. కాగా ఇటీవల జరిగిన వన్డే వరల్డ్ కప్ టోర్నీలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన చేసింది. దానికి బాధ్యత వహిస్తూ బాబర్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీని వదులుకోవాల్సి వచ్చింది. మెగా టోర్నీ వైఫల్యంతో బాబర్ స్థానంలో టీ 20లకు కెప్టెన్‌గా ప్రధాన పేసర్ షాహిన్ అఫ్రిది కెప్టెన్సీలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన పాకిస్థాన్ అక్కడ టీ 20 సిరీస్‌లో 4-1తో దారుణంగా ఓడిపోయింది. మరోపక్క షాహిన్ అఫ్రిది కెప్టెన్సీలో పాకిస్థాన్ సూపర్ లీగ్‌లోనూ పూర్తిగా విఫలమయ్యాడు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న కెప్టెన్సీ మార్పు నిర్ణయాలపై అప్పట్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే పాకిస్థాన్ క్రికెట్ బోర్డును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తదుపరి పరిణామాల నేపథ్యంలో ఇటీవల పాకిస్థాన్



క్రికెట్ బోర్డుకు కొత్త చీఫ్‌గా మొహ్సిన్ నక్వీకి పగ్గాలు అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న టీ 20 వర్ల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని బాబర్ ఆజామ్‌కు తిరిగి కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దు కోవాలని సూచిస్తూ జట్టు కూర్పు, కెప్టెన్సీపై కొత్త నిర్ణయాలను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. సెలక్షన్ కమిటీ సిఫారసు మేరు బాబర్ ఆజామ్‌ను వన్డే, టీ 20 లకు పాకిస్థాన్ క్రికెట్ జట్టు తరపున నాయకత్వ బాధ్యతలు అప్పగించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది.




## స్పెయిన్ వేదికగా మెరిసిన భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రణీత్

**న్యూఢిల్లీ:** స్పెయిన్ వేదికగా జరిగిన ఫెజర్నెస్ స్లో బ్లిట్జ్ చెస్ టోర్నీలో భారత్ యువ గ్రాండ్ మాస్టర్ ఉప్పాల ప్రణీత్ టైటిల్ విజేతగా నిలిచాడు. ఈ టోర్నీలో ప్రణీత్ 6/7 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచాడు. చాంపియన్ షిప్‌లో ఓటమి ఎరుగని ప్రణీత్ అద్భుత ప్రదర్శన కనపరచాడు. ఐఎంలు గున్నార్, అక్సెల్ 5.5/7 స్కోర్లతో ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. మరోవైపు టీమ్ చాంపియన్ షిప్‌లో జీఎం ప్రణీత్, సిద్దాంత్ మహాపాత్ర, దుష్యంత్, మోక్ష్ అమిత్‌తో కూడిన భారత బృందం రెండో స్థానంలో నిలిచింది.

# నేటి నుంచి మారనున్న క్రెడిట్ కార్డు రూల్స్

**ముంబై, మార్చి 31:** నేటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. మార్చి 31తో 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసిపోయింది. ఈ క్రమంలో బ్యాంకింగ్ రంగంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. కొన్ని నియమాలు, నిబంధనల్లో మార్పులుంటాయి. ఈ క్రమంలోనే భారతదేశంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి ప్రధాన క్రెడిట్‌కార్డు జారీదారులు మార్చింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే త్రైమాసికంలో రూ.35వేల థ్రెషోల్డ్ ఖర్చు చేసిన తర్వాత మాత్రమే వినియోగదారుడు ఆ తర్వాతి త్రైమాసికంలో కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్‌కు అర్హులు అవుతారు. కొత్త నియమాలు కోరల్ క్రెడిట్ కార్డు, మేక్ మై ట్రిప్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్‌కార్డుతో సహా వివిధ ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్‌కార్డులకు వర్తిస్తాయి. ఎస్ బ్యాంకు కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి దేశీయ లాంజ్ యాక్సెస్ బీమా, బంగారం, ఇంధన వర్గాలపై ఖర్చు చేయడానికి రివార్డు పాయింట్లు ఇకపై అందుబాటులో ఉండవు. ఇది మాత్రమే కాదు, దేశీయ విమానాశ్రయాల లాంజ్ యాక్సెస్ ప్రోగ్రామ్‌లో కూడా బ్యాంకు మార్పులు చేస్తుంది. దీని కింద గత మూడు నెలల్లో కస్టమర్లు కనీసం రూ.50వేల ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 20 నుంచి అమల్లోకి వస్తాయి. దేశీయ, అంతర్జాతీయ లాంజ్‌ల కోసం కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్య కూడా కేలండర్ సంవత్సరానికి 8 నుంచి 4కి తగ్గించింది.




తమ విధానాలకు, ముఖ్యంగా రివార్డ్ పాయింట్లు, లాంజ్ యాక్సెస్ ప్రయోజనాలకు సంబంధించి గణనీయమైన మార్పులను తీసుకువస్తున్నట్లు ప్రకటించాయి. ఇతర ప్రైవేట్ బ్యాంకులు కూడా మార్పులు చేసే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, ఎస్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుకు సంబంధించిన కొత్త మార్గదర్శకాలు ప్రకటించాయి. భారతదేశపు అతిపెద్ద బ్యాంకు ఎస్‌బిఐ తన క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్ విధానాన్ని మార్చింది.బ్యాంకు అందించే క్రెడిట్ కార్డుల శ్రేణి కోసం ఛార్జీల చెల్లింపులపై రివార్డ్ పాయింట్‌లు కొత్త ఆర్థిక సంవత్సరం అంటే ఏప్రిల్ 1 నుంచి నిలిచిపోనున్నాయి. ఇలా ఛార్జీల చెల్లింపులపై రివార్డులందించే కార్డుల జాబితాలో ఆరమ్, ఎస్‌బిఐ ఎలైట్, సింప్లీ క్లిక్ ఎస్‌బిఐ వంటి కార్డులున్నాయి. కాంప్లిమెంటరీ ఎయిర్ పోర్ట్‌లాంజ్ యాక్సెస్ కోసం ఐసిఐసిఐ బ్యాంకు నిబంధనలను ప్రయోజనాలను అందించే విధానాన్ని కూడా మార్చింది. రాబోయే త్రైమాసికంలో లాంజ్ యాక్సెస్ పొందడానికి క్రెడిట్ కార్డు కస్టమర్లందరూ ప్రస్తుత త్రైమాసికంలో కనీసం రూ.10వేల ఖర్చు చేయాల్సి ఉంటుంది. యాక్సిస్ బ్యాంకు తన మాగ్నస్ క్రెడిట్ కార్డు రివార్డ్ ఆదాయాలు, లాంజ్ యాక్సెస్‌కి సంబంధించిన నియమాలను మార్చింది. మాగ్నస్ కార్డ్ వార్షిక రుసుములో మినహాయింపు ఇప్పుడు రద్దు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం

# పెరుగుతున్న నిరుద్యోగిత రేటు: ఐఎల్‌ఒ


**ముంబై, మార్చి 31:** ప్రపంచవ్యాప్తంగా ఆయా కంపెనీలు తమ సిబ్బందికి లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకోవాలని భావించడమే కాకుండా ఉద్యోగుల్లో నైపుణ్య లేమిని కారణంగా చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాబ్ మార్కెట్లో ఆఫర్లు లేక వేతన జీవులు సతమతమవుతున్నారు. కాగా ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ తాజాగా రిలీజ్ చేసిన రిపోర్ట్ దేశంలో పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతోంది. భారత్‌లో ఉన్నత విద్యావంతులు ఎక్కువ శాతం నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉందని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ( ఐఎల్‌ఒ) హెచ్చరించింది. ఎటువంటి పాఠశాల విద్యలేని వారి కంటే బాగా చదువుకున్న యువకులే కొలువు విషయంలో తీవ్ర నిరుత్సాహపడాల్సి వస్తుందంటూ కీలక నివేదిక విడుదల చేసింది. దేశంలో గ్రాడ్యుయేట్ల నిరుద్యోగిత రేటు 29.1 శాతంగా ఉన్నట్లు ఐఎల్‌ఒ పేర్కొంది. సెకండరీ విద్య కలిగిన యువకుల్లో ఇది 18.4 శాతం ఉన్నట్లు తెలిపింది. అయితే చదవడం లేదా రాయడం రాని వారిలో నిరుద్యోగిత రేటు కేవలం 3.4శాతం మాత్రమే ఉన్నట్లు లెక్కగట్టింది. అంటే ఉన్నత విద్యావంతులు దాదాపు 9రెట్లు ఎక్కువగా ప్రమాదాన్ని ఎదుర్కోనున్నట్లు స్పష్టం చేసింది. 'ఇండియా యువతలో ప్రధానంగా నిరుద్యోగం ఒక సమస్యగా ఉంది. ప్రత్యేకించి సెకండరీ స్థాయి లేదా అంతకంటే ఎక్కువ విద్యను కలిగి ఉన్న కాలక్రమేణా తీవ్రమైంది' అని ఐఎల్‌ఒ ఆందోళన వ్యక్తం చేసింది. శ్రామికశక్తి నైపుణ్యాలు, మార్కెట్లోని ఉద్యోగాల మధ్య చాలా అసమతుల్యత ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. పాఠశాల విద్యావ్యవస్థలో డొల్లతనం కాలక్రమేణా ఆర్థిక అవకాశాలకు ఆటంకం కలిగిస్తుందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రాఘురామ్ రాజన్ చేసిన హెచ్చరికలను ఐఎల్‌ఒ రిపోర్టు సమర్థించింది. 'దేశీయ యువతలో నిరుద్యోగం రేటు ఇప్పుడు ప్రపంచస్థాయిలో కంటే ఎక్కువగా ఉంది. కొత్తగా విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఉద్యోగం కోసం సిద్ధమైన యువతకు వ్యవసాయేతర రంగాలలో తగిన వేతనంతో కూడిన ఉద్యోగాలను భారత ఆర్థిక వ్యవస్థ సృష్టించలేకపోయింది. పెరుగుతున్న నిరుద్యోగ రేటుకు ఇది ప్రముఖ కారణంగా తయారైంది' అని ఐఎల్‌ఒ పేర్కొంది.



## వాణిజ్యం

# ఇపిఎఫ్ విత్‌డ్రా చేసి హోమ్ లోన్ చెల్లింపు..

**ముంబై, మార్చి 31:** గృహ రుణం అనేది లాంగ్ టర్మ్ లోన్. సాధారణ రుణాలతో పోలిస్తే ఇది ఎక్కువ కాలం కొనసాగుతుంది. దీంతో సహజంగానే రుణదాలకు తిరిగి కట్టాల్సిన వడ్డీ భారీ మొత్తంలో ఉంటుంది. సాధ్యమైనంత త్వరగా లోన్ తిరిగి చెల్లించి విముక్తి పొందాలని అందరూ భావిస్తారు. సాధ్యమైనంత త్వరగా లోన్ తిరిగి చెల్లించి విముక్తి పొందాలని అందరూ భావిస్తారు. ప్రావిడెంట్ ఫండ్‌ను ఉద్యోగుల డీఫాల్ట్ సేవింగ్స్‌గా భావించవచ్చు. ఎందుకంటే సిబ్బంది వేతనంలో 12శాతాన్ని ప్రతి యజమాని నేరుగా ఇపిఎఫ్‌ఒకి జమచేయాల్సి ఉంటుంది. దీనిపై ఉద్యోగులకు వడ్డీ లభిస్తుంది. దీని ఉద్దేశం రిటైర్‌మెంట్ అయినప్పటికీ గృహ రుణం చెల్లింపు వంటి ప్రత్యేక పరిస్థితుల్లో కొంతమొత్తాన్ని ఉపసంహరించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. సాధారణంగా గృహ రుణాల ముందస్తు చెల్లింపుల కోసం చాలా మంది ఈ ప్రావిడెంట్ ఫండ్‌ను వినియోగిస్తుంటారు. అయితే 10యేళ్ల పాటు చందా చెల్లిస్తేనే ఇలా చేసేందుకు అర్హత లభిస్తుంది. ఐదేళ్ల తర్వాత విత్‌డ్రాచేసే మొత్తంపై పన్ను కూడా విధించబడదు. అయినప్పటికీ పిఎఫ్ కార్పస్‌ను ఉపయోగించే ముందు అన్ని అంశాలనూ పరిగణ లోకి తీసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. పిఎఫ్ వినియోగంపై నిర్ణయం విషయంలో ఉద్యోగి వయసు కీలక పాత్ర పోషిస్తుందని గమనించాలి. 30 యేళ్ల వ్యక్తి ఆ మొత్తాన్ని ఉపయోగించుకున్నా తిరిగి తన రిటైర్‌మెంట్ లోపు మరలా కూడబెట్టే ఆప్షన్ ఉంది. కానీ వయసు పెరిగే కొద్దీ ఈ అవకాశం సన్నగిల్లుతూ ఉంటుంది. అయితే ఇపిఎఫ్‌పై వడ్డీ రేటు హోమ్ లోన్ వడ్డీకి సమానంగా లేదా ఎక్కువ ఉంటే కార్పస్‌ను కదిలించకపోవడం మంచిది. హోమ్‌లోన్ విషయంలో ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ఫిక్స్ డిపాజిట్లు వంటి ఇతర మార్గాలను




ఉపయోగించడం మంచిది. పిఎఫ్ అనేది జీవిత చరమాంకంలో ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ఉద్దేశించినది కావడంతో దాన్ని చివరిప్రయత్నంగా మాత్రమే చూడాలి. గృహ రుణాల వడ్డీరేట్లు నిరంతరం పెరుగుతున్న క్రమంలో మాత్రం ఇదొకచక్కటి ఎంపికగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. అయితే ఏవైనా ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకునే ముందు మీ ఫైనాన్షియల్ అడ్వైజరీ సలహా తీసుకోవడం మంచిది.

# ఎలక్ట్రానిక్ పద్ధతిలో బీమా పాలసీలు

**ముంబై, మార్చి 31:** భారతీయ బీమా నియంత్రణ సంస్థ (ఐఆర్‌డిఎఐ) నుంచి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఏప్రిల్ 1 నుంచి అన్ని బీమా పాలసీలు ఎలక్ట్రానిక్ పద్ధతిలో జారీ చేయబడతాయని ప్రకటన వెలువడింది. ఇ-ఇన్సూరెన్స్ ఖాతాగా పిలువబడే సురక్షితమైన ఆన్‌లైన్ అకౌంట్‌లో ఎలక్ట్రానిక్‌గా మీ బీమా ప్లాన్‌లను నిర్వహించనుంది. రాత పని లేకుండా కావాల్సిన సమయంలో డౌన్‌లోడ్ చేసుకునేలా దీన్ని రూపొందించారు. ఈ విధానంలో డాక్యుమెంట్స్ పోగొట్టుకోవడం, కాగితాలు చిరిగిపోవడం వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇఐఎలో ఒకసారి వివరాలను అప్‌డేట్ చేస్తే పాలసీ వివరాలు, పునరుద్ధరణ తేదీలను సులభంగా ట్రాక్ చేయొచ్చు. 'దరఖాస్తు పద్ధతితో సంబంధం లేకుండా అన్ని పాలసీలు ఎలక్ట్రానిక్ రూపంలో జారీ చేయబడడం ఇప్పుడు తప్పనిసరి. ఈ సౌలభ్యంతో పాలసీదారుల పోర్ట్‌ఫోలియోల భద్రత, నిర్వహణ అవసరం గణనీయంగా పెరుగుతుంది' అని నిపుణులు పేర్కొన్నారు. మెజారిటీ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు ఇఐఎ మెకానిజంను ఆమోదించినట్లు తెలిపారు.




# ఐపిఒకు కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్!

**ముంబై, మార్చి 31:** కెనరా బ్యాంకు మ్యూచువల్ ఫండ్ సబ్సిడరీ పబ్లిక్‌ను తీసుకోవడం ద్వారా కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (సిఆర్‌ఎఎంసి)లో 13శాతం ఈక్విటీ షేర్లను విక్రయించాలని యోచిస్తోంది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా 13శాతం వాటాను తగ్గించే ప్రక్రియను ప్రారంభించేందుకు ఆమోదం తెలిపినట్లు ఎక్చేంజీలకు దాఖలు చేసిన ఫైల్‌లో ప్రభుత్వ రంగ రుణదాత తెలిపింది. ప్రతిపాదిత ఐపిఒ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం నుంచి ఆమోదానికి లోబడి ఉంటుంది. కెనరా బ్యాంకు గత డిసెంబర్‌లో తన మ్యూచువల్ ఫండ్ అనుబంధ సంస్థను ప్రారంభ వాటా విక్రయం ద్వారా జాబితా చేసే ప్రక్రియను ప్రారంభించడానికి సూత్రప్రాయంగా ఆమోదం




తెలిపింది. కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ బోర్సులలో లిస్ట్ అయితే ఐదవ లిస్టెడ్ మ్యూచువల్ ఫండ్ హౌస్ అవుతుంది. హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఎఎంసి, నిప్పాన్ లైఫ్ ఇండియా అసెట్ మేనేజ్‌మెంట్ ఇప్పటి వరకు లిస్టెడ్ కంపెనీలుగా ఉన్నాయి. కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్ భారతదేశంలో రెండవ పురాతన మ్యూచువల్ ఫండ్‌గా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14